RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:242 హైదరాబాద్, మంగళవారం, 1 ఏప్రిల్ 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఏప్రిల్ 3న కేబినెట్ విస్తరణ

## సామాజిక న్యాయం దిశగా అడుగులు

హైదరాబాద్, మార్చి 31

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైనట్టు కనిపిస్తోంది. ఏప్రిల్ 3న కేబినెట్ విస్తరణ ఉంటుందని తెలుస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తైనట్టు సమాచారం. ఉగాది పర్వదినం రోజున సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. కొత్తగా నలుగురు లేదా ఐదుగురిని



మంత్రివర్గంలోకి తీసుకునే అవకాశం ఉంది. మంత్రులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవుల భర్తీకి సైతం కసరత్తు చేస్తున్నారు. ప్రాతినిధ్యం లేని జిల్లాల నుంచి నేతలకు కేబినెట్‌లో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఇక గతంలో హామీ ఇచ్చిన మరో ఇద్దరికి సైతం బెర్త్ దక్కే అవకాశం ఉంది. ఇద్దరు రెడ్లు, ఇద్దరు బీసీ, ఒక ఎస్సీ నేతను ఎంపిక చేసినట్లు సమాచారం. బీసీ ముదిరాజ్ కోటాలో వాకాటి శ్రీహరి పేరు విన్పిస్తోంది. ఇక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ కోటాలో వివేక్, హామీలో భాగంగా రాజగోపాల్‌రెడ్డికి కేబినెట్‌లోకి తీసుకునే అవకాశం కన్పిస్తోంది.తెలంగాణ కాంగ్రెస్ లో క్యాబినేట్ విస్తరణ హడావిడి మొదలైంది. ఉగాది లేదా ఏప్రిల్ మూడవ తేదీన కేబినెట్ విస్తరణ ఉండొచ్చన్న ప్రచారం జరుగుతోంది కేబినేట్ విస్తరణలో బెర్త్ కోసం.. ఎందరో ఆశావహులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇందులోనూ సామాజిక వర్గాల వారీగా ఎవరికి వారు తమ తమ ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారట. ఈ విస్తరణలో ఆరు ఖాళీలు మాత్రమే ఉండటంతో.. డిమాండ్ భారీగా ఉందట.వివిధ సామాజిక వర్గాల వారి నుంచి సముచిత ప్రాతినిధ్యం కోసం ఒత్తిడి తీవ్రంగా పెరుగుతోందట. మరీ ముఖ్యగా మాదిగ, లంబాడ, మున్నూరు కాపు, యాదవ వంటి సామాజిక వర్గాల ఎమ్మెల్యేలు మంత్రి పదవుల కోసం గట్టిగానే పోరాడుతున్నారట. తెలంగాణ కేబినెట్ విస్తరణలో చోటు దక్కించుకోవడం కోసం ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు తమకు ప్రాతినిధ్యం కల్పించాలని తీవ్ర యత్నాలు సాగిస్తున్నారట. ఇప్పటికే అధిష్టానం పెద్దలకు రాష్ట్రంలోని ముఖ్య నాయకులు లేఖలు రాస్తున్నారట. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు ఇటీవల కాంగ్రెస్ హై కమాండ్ కి లేఖలు రాశాట. తమ వర్గానికి కేబేట్ లో చోటు కల్పించాలని కోరారట.2024 లోక్ సభ ఎన్నికల్లో నాగర్ కర్నూల్, పెద్దపల్లి, వరంగల్ వంటి ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో మాదిగ వర్గానికి ఒక్క ఎంపీ సీటు కూడా ఇవ్వలేదు కాబట్టి.. కేబినేట్ విస్తరణలో మరో ఛాన్స్ ఇవ్వమండీ అంటూ వీరు తీవ్ర యత్నం సాగిస్తున్నారట.ఈ కేబినేట్ విస్తరణలో వివేక్ పేరు ప్రముఖంగా వినిపించడంతో.. మాదిక సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. మాల సామాజికవర్గానికి చెందిన వివేక్ కు మంత్రి పదవినిస్తే తమకు అన్యాయం జరుగుతుందంటూ.. మాదిగ సామాజికవర్గ ఎమ్మెల్యేలు తీవ్ర ఆవేదన చెందుతున్నారట. మరో వైపు.. రాష్ట్ర జనాభాలో సుమారు 45 లక్షల పైచిలుకు మాదిగలున్నారు. అందుకే తమకు మరో ఛాన్స్ కల్పించాలని వీరు కోరుతున్నారట. ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం నుంచి దామోదర రాజనరసింహ ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఆ వర్గానికి చెందిన మరొకరికి అవకాశమిస్తే.. ఈవర్గానికి పార్టీ నుంచి సరైన సంకేతాలను పంపినట్టు అవుతుందని వీరు అంటున్నారట.ప్రస్తుతం కేబినేట్‌లో ఆరుగురికి మాత్రమే ఛాన్స్ ఉండటంతో.. లాంబాడా నుంచి మరొకరికి అవకాశమివ్వాలని కోరుతున్నారట.. ఈ లిస్టులో ఫస్ట్ ప్లేస్ లో దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందట. ఇక సెకండ్ ప్లేస్ లో డోర్నకల్ ఎమ్మెల్యే రాం చంద్రు నాయక్ పేరు వినిపిస్తోందట.ప్రస్తుతం రాంచంద్రు నాయక్ ప్రభుత్వ విప్ గా ఉన్నారు. అంతేగానీ కేబినేట్ లో లంబాడా సామాజిక వర్గం నుంచి ఎవరూ లేరు. దీంతో ఎస్టీల్లోని లంబాడా వర్గానికి చెందిన నేతకు తప్పక అవకాశమివ్వాలని కోరుతున్నారట ఈ వర్గం నేతలు. ఐతే బాలూ నాయక్ కి మాత్రం డిప్యూటీ స్పీకర్ పదవి కట్టబెట్టే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే లంబాడాలకు కేబినెట్ లో చోటు దక్కేనా? అన్న ప్రశ్న వినిపిస్తోంది.

ఏది ఏమైనా లాంబాడాలకు కేబినేట్ లో చోటు కల్పించాల్సిందే అంటూ.. ఈ వర్గం నేతలు.. రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టుకుని మరీ డిమాండ్ చేస్తున్నారు. ఇక్కడితో ఆగకుండా ఢిల్లీకి సైతం లేఖలు రాస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు చేస్తున్న ఈ తీవ్ర యత్నాలు ఫలించేనా? మాదిగ సామాజిక వర్గానికి మరో పదవి దక్కేనా? లంబాడాలకు డిప్యూటీ స్పీకర్ పదవితో సరిపెట్టేనా? ఏం జరగనుంది? అన్న ఉత్కంఠభరిత వాతావరణం నెలకొంది.

మొత్తంగా తెలంగాణ కేబినెట్ విస్తరణలో సామాజిక వర్గ న్యాయం పాటించేలా తెలుస్తోంది. ఎన్నికల హామీలను నెరవేర్చే దిశగా.. పార్టీ వ్యూహాత్మకంగా ముందుకు సాగేలా కనిపిస్తోందంటున్నారు. మరి ఈ పరిస్థితుల నడుమ ఈ సామాజిక వర్గాల యత్నాలు ఎంత వరకూ ఫలిస్తాయో తెలియాలి. ఏప్రిల్ మొదటి వారం వరకూ వేచి చూడాల్సిందేనంటున్నారు.

## పేదలకు సన్నబియ్యం పథకం నిరంతరంగా కొనసాగుతుంది

### ప్రభుత్వాలు మారినా సన్న బియ్యం పథకం ఎవ్వరూ ఆపలేరు : సిఎం రేవంత్‌రెడ్డి

హుజూర్ నగర్ మార్చి 31

: పేదలకు సన్నబియ్యం పథకం నిరంతరంగా కొనసాగుతుందని, ప్రభుత్వాలు మారినా సన్న బియ్యం పథకం ఎవ్వరూ ఆపలేరని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం ఉగాది పండుగ పర్వదినాన హుజూర్‌నగర్‌లో రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ పథకాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అండగా నిలబడితే మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. శ్రీమంతులు తినే సన్నబియ్యం నేటి నుంచి దారిద్ర్యరేఖకు దిగువన ఉండే పేదలు కూడా తినే రోజు లు వచ్చాయన్నారు. ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ ప్రారంభమవుతుందని, ఉగాది రోజున సన్నబి య్యం పంపిణీని ప్రారంభించటం తనకెం తో సంతోషకరంగా ఉందని వెల్లడించారు. సాయుధ రైతాంగ పోరాటం, రోటీ కపడా ఔర్ మఖాన్, రెండు రూపాయల కిలో బియ్యం తర్వాత ఈ ప్రభుత్వం తెచ్చిన సన్నబియ్యం పథకం చరిత్రలో నిలబడుతుంది. సన్నబియ్యం ఆషామాషీ పథకం కాదు.ఏ ముఖ్యమంత్రి వచ్చినా సన్న బియ్యం



పథకాన్ని రద్దు చేయలేరు అని స్పష్టం చేశారు. పేదలకు 25 లక్షల ఎకరాలను అసైన్డ్ భూములుగా పంచిన చరిత్ర స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీ సొంతమని, దేవుడి ఫోటో పక్కన ఇందిరమ్మ ఫోటో పెట్టుకునే సంస్కృతి తండాల్లో ఉందేదన్నారు. రూ.1.90కే పేదలకు కిలో బియ్యం ఇవ్వాలని మొదట ఆనాటి సిఎం కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి భావించారని, ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారడంతో రూ.2లకు కిలో బియ్యం పథకాన్ని ఎన్.టి.రామారావు ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు.

## ఘనంగా ఈద్ పండుగ

న్యూఢిల్లీ, మార్చి 31

దేశవ్యాప్తంగా ఈద్ పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద మోదీ దేశ ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ లో "ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు" అని ప్రధాని మోదీ ఒక పోస్ట్ రాశారు. ఈ పండుగ మన సమాజంలో ఆశ, సామరస్యం, దయ స్ఫూర్తిని పెంపొందించుగాక అంటూ ప్రధాని మోదీ పేర్కొన్నారు."మీ అన్ని ప్రయత్నాలలో ఆనందం, విజయం పొందాలి, ఈద్ ముబారక్!" అంటూ ప్రధాని పేర్కొన్నారు. పవిత్ర రంజాన్ మాసం తర్వాత ఈద్-ఉల్-ఫితర్ జరుపుకుంటారు. ఇది ముస్లింలకు ప్రత్యేకమైన రోజు. ఆదివారం దేశంలో ఈద్ చంద్రుడు కనిపించాడు. ఆ తర్వాత సోమవారం ఈద్ పండుగను ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోషల్ మీడియా 'చీ' వేదికగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.'ఈద్-ఉల్-ఫితర్ శుభ సందర్భంగా దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదరులు, సోదరీమణులకు శుభాకాంక్షలు.' ఈ పండుగ సోదర భావాన్ని బలోపేతం చేస్తుంది. కరుణ, దాతృత్వ స్ఫూర్తిని స్వీకరించే సందేశాన్ని ఇస్తుంది. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, శ్రేయస్సు, ఆనందాన్ని తీసుకురావాలని, ప్రతి ఒక్కరి హృదయంలో మంచితనం మార్గంలో ముందుకు సాగాలనే స్ఫూర్తిని బలోపేతం చేయాలని కోరుకుంటున్నాను." అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.రంజాన్ పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, కరుణ, ఐకమత్యం సందేశాలతో సేవాతత్పరత, ఆధ్యాత్మికత వెల్లివిరిసే ఈద్ ఉల్ ఫితర్ పర్వదినం సందర్భంగా అల్లా కరుణా కటాక్షాలు అందరిపైన ఉండాలని ఆకాంక్షించారు.ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సోమవారం రాష్ట్ర ప్రజలకు ఈద్ శుభాకాంక్షలు



తెలిపారు. ఈ పండుగ సందర్భంగా, ప్రతి ఒక్కరూ సద్భావన, సామాజిక సామరస్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిజ్ఞ చేయాలని అన్నారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం సోషల్ మీడియా 'చీ'లో రాసింది.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చీ లో ఈద్ సందర్భంగా, రాష్ట్ర, దేశ ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు అని రాశారు. ఈ పవిత్రమైన రోజున దేవుడు మనందరికీ తన ఆశీస్సులను కురిపించి, రాష్ట్రానికి ఆనందం, శాంతి, శ్రేయస్సును ప్రసాదించుగాక. అంటూ రాసుకొచ్చారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

## మహిళా మావోయిస్టు మృతి



దంతేవాడ మార్చి 31

: ఛత్తీస్‌గఢ్‌లో గత కొన్ని రోజులుగా భద్రతా సిబ్బంది, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. తాజాగా మరోసారి ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో నక్సలైట్లు కాల్పులకు తెగబడ్డారు.ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు మృతి చెందింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

## బెట్టింగ్ యాప్ కేసులు సిట్ కు బదిలీ

హైదరాబాద్, మార్చి 31

బెట్టింగ్ యాప్స్ కేసు దర్యాప్తు చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. మొత్తం 5 గురు పోలీస్ అధికారులతో స్పెషల్ టీం ఏర్పాటు చేసింది. సిట్ చీఫ్ గా సీఐడి డీజీ ఎం రమేష్‌ను నియమించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సిట్ టీంలో సీనియర్ పోలీస్ అధికారి ఐజీ రమేష్ రెడ్డి, ఎస్పీలు సింధు శర్మ, వెంకట లక్ష్మి, అడిషనల్ ఎస్పీ చంద్రకాంత్, డీఎస్పీ శంకర్ సభ్యులుగా ఉంటారు. 90 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఆన్లైన్ బెట్టింగ్ కు సంబంధించి కేసులను సిట్ కు బదిలీ చేయనున్నారు. ఆన్లైన్ బెట్టింగును నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలను సైతం సిట్ ప్రభుత్వానికి సూచించనుంది. పేమెంట్ లకు సంబంధించిన వ్యవహారాలపై ఖీఃఎ కి సిట్ సూచనలను చేయనుంది. పంజాగుట్ట, సైబరాబాద్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో 25 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. ఇతర పోలీస్ స్టేషన్లలో బెట్టింగ్ యాప్ ప్రమోషన్లకు సంబంధించి కేసులు నమోదయ్యాయి. ఇదివరకే యాంకర్లు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లకు నోటీసులు జారీ చేశారు పోలీసులు. యాంకర్లు విష్ణుప్రియ, శ్యామల సహా పలువురు విచారణకు హాజరై బెట్టింగ్ యాప్ వ్యవహారంపై పోలీసుల ప్రశ్నలు ఎదుర్కొన్నారు. తమపై నమోదైన కేసులు కొట్టివేయాలని సెలబ్రిటీలు కోర్టులను ఆశ్రయించగా.. న్యాయస్థానాలు ఆ పిటిషన్లను వాటిని కొట్టివేస్తున్నాయి.సినీ నటులు దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీతోపాటు 25మంది సెలబ్రిటీలపై బెట్టింగ్ యాప్ ప్రమోషన్ కేసులు నమోదయ్యాయి. ఫణీంద్ర శర్మ అనే వ్యక్తి ఫిర్యాదుతో బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్న కొందరిపై కేసులు నమోదు చేసి పోలీసులు విచారణ చేపట్టారు. టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేసిన ట్వీట్లతో తెలంగాణ పోలీసులు, ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం స్పందించి పలువురు సెలబ్రిటీలపై కేసులు నమోదు చేశాయి. ఎవరి వల్ల మీరు మోసపోయారో, బెట్టింగ్ యాప్ లవైపు మిమ్మల్ని ఎవరు మళ్లించారు, వారి కారణంగా మీరు ఎంత మోసపోయారో పోలీసులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయాలని సజ్జనార్, పోలీసులు బాధితులకు సూచించారు. ఏపీ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి బెట్టింగ్ వ్యవహారంపై ప్రత్యేక చట్టం తీసుకురానుందని సీఎం చంద్రబాబు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఈజీ మనీ వ్యవహారాలను తేలికగా తీసుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి, నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. సులువుగా ఏదీ రాదని, కష్టపడి పనిచేయాలని సూచించారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేయడం ద్వారా అమాయకుల జీవితాలు నాశనం అవుతాయన్నారు. కనుక తెలంగాణ ప్రభుత్వం, పోలీసులు ఈ వ్యహారాన్ని అంత తేలికగా తీసుకోవడం లేదన్నారు.

## హెచ్‌సియు వద్ద 400 ఎకారల భూమి తమదే: క్లారిటీ ఇచ్చిన ప్రభుత్వం

హైదరాబాద్ మార్చి 31

నగరంలోని హెచ్‌సియు వద్ద 400 ఎకారల భూమి తమదేనని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. 400 ఎకారల భూమి వివాదంపై నిరసనలు తలెత్తిన వేళ టిజిఐఐసి కీలక ప్రకటన చేసింది. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములు లేవని స్పష్టం చేసింది. ఆ భూమి యజమాని తామేనని న్యాయస్థానంలో ప్రభుత్వం నిరూపించుకుంది. ఓ ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం ద్వారా దక్కించుకున్నట్లు వెల్లడించింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడి రాళ్లను దెబ్బ తీయవని తెలిపింది. అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా హెచ్‌సియుది కాదని పేర్కొంది. కొందరు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పుకొచ్చింది.

భారత శక్తి VOICE OF INDIAN

## హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం

ఆర్ఎస్ఎస్ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. ఇప్పుడు తెలంగాణలో విస్తరించడమే టార్గెట్ గా పెట్టుకుంది. ప్రతి గ్రామంలో శాఖ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. సంఘ్ ఏర్పడి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. ఇటీవలే బెంగళూరులో జరిగిన అఖిల భారతీయ ప్రతినిధి సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఏం చేయబోతున్నారు? ఎలా విస్తరణకు ప్లాన్ చేశారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. 1925 సెప్టెంబర్ 27న నాగ్ పూర్ లో ఏర్పాటైంది. ఈ సెప్టెంబర్ 27 వస్తే వందేళ్లు. అంటే శతాబ్ది ఉత్సవాలు ఓ రేంజ్ లో ఉండేలా ప్లాన్ ప్రిపేర్ చేసింది. అంతే కాదు.. విస్తరణ కూడా ఎవరూ ఊహించని వేగంతో చేయాలనుకుంటోంది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయబోతోంది. ఇప్పుడు రాబోయే విజయదశమి రోజున చరిత్ర తిరగరాయాలని ఆర్ఎస్ఎస్ అనుకుంటోంది. తమిళనాడు మొదలుకుని కశ్మీర్ దాకా పథసంచలన్, శోభాయాత్రలు, ఘోష్ ఇవన్నీ చేయబోతున్నారు. ఈ ఏడాది దసరా నుంచి 2026 దసరా మధ్యలో శతాబ్ది వేడుకల కోసం సంఘ్ వేసుకున్న ప్లాన్ ఓ రేంజ్‌లో ఉంది. 1925లో సంఘ్ ప్రారంభమైనప్పటి నుంచీ చాలా సమస్యలు, సవాళ్లను ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా మొత్తం 51,570 స్థలాల్లో ఖీూ రోజువారీ శాఖలు 83,129 నడిచేదాకా వెళ్లాయి. నాలుగైదేళ్లుగా శాఖలు, పాల్గొంటున్నవారి సంఖ్య దేశవ్యాప్తంగా పెరిగినట్లు సంఘ్ అంటోంది. గతేడాదితో పోల్చితే 10 వేలకు పైగా కొత్త శాఖలు ప్రారంభమయ్యాయన్నారు తెలంగాణ ప్రాంత కార్యదర్శి కాచం రమేశ్. వీటితో పాటు 32,147 వీక్లీ శాఖలు, 12,091 నెలవారీ శాఖలు నడుస్తున్నాయని, మొత్తంగా అన్నీ కలిపి 1,27,367 శాఖాపరమైన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గ్రామీణ లేదా పట్టణ ప్రాంతాలలో 10 వేల జనాభా ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. ఆ లెక్కన శాఖలకు ప్లాన్ చేస్తున్నారు. వీటితో పాటే స్లమ్స్‌లో సేవాబస్తీల పేరిట సంఘ్ విస్తరణ ప్రయత్నం చేసుకుంటున్నారు. అంటే హిందూ సొసైటీలో ఏ వర్గాన్ని కూడా పక్కన పెట్టకుండా అందరినీ కవర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గతేడాది తెలంగాణలో విజయదశమి వేడుకల సందర్భంగా 161 ప్రదేశాలలో జరిగిన రూట్ మార్చ్‌లలో 50 వేల మందికి పైగా స్వయంసేవకులు పాల్గొన్నారు. ఇందులో 28 వేల మందికి పైగా స్వయం సేవక్స్ సంఘ యూనిఫామ్‌లో పాల్గొన్నారని తెలంగాణ ఆర్ఎస్ఎస్ శాఖ అంటోంది. ఈ సెప్టెంబర్ వస్తే ఆర్ఎస్ఎస్ ఏర్పడి వందేళ్లు అవుతుంది. మరి ఈ వందేళ్లలో సంఘ్ ఏం చేసింది? నేడు దేశంలో 1 కోటి మందికి పైగా స్వయంసేవకులు ఉన్నారని చెబుతున్న సంఘ్ పెద్దలు ఎలాంటి ఫ్యూచర్ టార్గెట్స్ పెట్టుకున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న సామాజిక సమస్యలపై సంఘ్ ప్లాన్స్ ఎలా ఉన్నాయి? తమ అనుబంధ సంస్థలకు పొలిటికల్ ప్లాట్ ఫామ్ గా ఆరెస్సెస్ శాఖలు ఉపయోగపడుతున్నాయారాజకీయ పార్టీలతో పోలిస్తే ఆర్ఎస్ఎస్ ప్రణాళిక భిన్నంగా ఉంటుంది. హిందుత్వ భావజాల విస్తరణే ప్రధాన లక్ష్యం అయినా సామాజిక అంశాలపై స్పందించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లడం సంఘ్ స్పెషాలిటీ. ఈ విషయంలో మరింత పదును పెట్టడం ద్వారా తెలంగాణ పల్లెల్లో జెండా ఎగరేయాలనేది ఆర్ఎస్ఎస్ తాజా ఆలోచన. కేవలం సంఘ్ భావజాల వ్యాప్తే కాదు.. ఇంకొన్ని లక్ష్యాలు కూడా ఇప్పటికే వారు పెట్టుకున్నారు. సామాజిక అంశాలైన ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, మొక్కల పెంపకం, జల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టడం, కులాల మధ్య అంతరాల వల్ల హిందుత్వ భావజాలానికి ఇబ్బందిగా మారిందన్న ఉద్దేశంతో ఈ విషయంలో కూడా ఫోకస్ పెంచుతున్నారు. అంతే కాదు.. గ్రామ వికాస కార్యక్రమాల పేరుతో మద్యపానం తగ్గించడం, అక్షరాస్యత పెంపు, మహిళలను గౌరవించడం, వారికి ఆపద వస్తే రక్షణగా నిలబడడం, వలసల నివారణ, సేంద్రియ వ్యవసాయం, గోసంపద వృద్ధి, కుటుంబాల్లో మనస్పర్ధలు తగ్గించేలా, వృద్ధులను ఆదరించేలా, పాశ్చాత్య సంస్కృతిపై ఆకర్షణ తగ్గించేలా చేయడం, సోషల్ మీడియా అనర్థాలపైనా కార్యక్రమాల నిర్వహణ ప్రధాన లక్ష్యంగా ఉంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 5 అంశాలపై యూత్ కు ట్రైనింగ్ ఇవ్వాలనుకుంటున్నారు. అందులో సామాజిక సామరస్యం, కుటుంబం, పూర్వీకులు కుల దేవత గురించి స్మరించుకోవడం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో మాట్లాడటం, భారతీయ సాంప్రదాయ దుస్తులు వేసుకోవడం, సంస్కృతిని కాపాడడం, ప్రజల బాధ్యతల గురించి తెలిపేలా శిక్షణ ఉండబోతోంది. సంఘ్ వందేళ్ల ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఖీూ ఆలోచనలు, భావాలను సమాజం వద్దకు తీసుకెళ్లేలా వచ్చే నవంబర్–డిసెంబర్–జనవరి నెలల్లో దేశంలో ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లడానికి జన సంపర్క అభియాన్ కార్యక్రమం జరగబోతోంది. ఇందులో హిందూ సంస్థలకు భాగస్వామ్యం కల్పించి హిందుత్వాన్ని, ధర్మాన్ని సమాజంలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తామంటున్నారు సంఘ్ పెద్దలు. గతేడాది సర్ సంఘచాలక్ మోహన్ భగవత్.. సంఘ్ కార్యకలాపాల విస్తరణ, ఏకీకరణ కోసం 2 ఏళ్లు కేటాయించే కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ పిలుపుతో 2,453 మంది స్వయంసేవకులు తమ ఇళ్లు వదిలి పూర్తిస్థాయి సంఘ్ కార్యకలాపాల్లో పాల్గొన్నారు. అటు సంఘ్ కార్యకలాపాల్లో చేరే యువకుల సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఏడాది, లక్షలాది మంది యూత్, ముఖ్యంగా 14–25 ఏళ్ల మధ్య వయసున్న వారే సంఘ్ లో చేరుతున్నారంటున్నారు. ఆర్ఎస్ఎస్ అంటే సామాజిక సేవలో ముందుంటుందన్న అభిప్రాయం ఉంది. వరదలు వచ్చినా, భూకంపాలు వచ్చినా, కొండ చరియలు విరిగిపడ్డా.. సమస్య ఏదైనా విపత్తుల్లో సహాయాలు చేస్తూ స్వయం సేవకులు కనిపిస్తుంటారు.

# అమరావతిలో చంద్రబాబు సొంత ఇల్లు

## 9న శంకుస్థాపన

విజయవాడ, మార్చి 31,

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో భూమి కొనుగోలు చేశారు. వెలగపూడికి సమీపంలో ఇ–6 రోడ్ లో ఐదు ఎకరాల భూమిని ఆయన కొంతకాలం క్రితం కొన్నారు. ఏప్రిల్ 9న అక్కడ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయబోతున్నారు. ఏప్రిల్ 15 తర్వాత అమరావతి పనుల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆరేళ్లగా ఆగిపోయిన ఈ పనులకు ప్రధాని మోదీ మరోసారి శంకుస్థాపన చేయబోతున్నారు. దానికంటే ముందుగానే తన సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిపించాలని చంద్రబాబు భావిస్తున్నారు. రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి చంద్రబాబుపై విపక్షాలు ఎక్కుపెట్టిన ప్రధానమైన విమర్శ ఆయనకు అమరావతిలో సొంత ఇల్లు లేదని. ప్రస్తుతం ఆయన ఉంటున్న ఉండవల్లిలోని నివాసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్‌కు చెందినదని వారి ఆరోపణ. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు తాడేపల్లిలో తన సొంత ఇల్లు నిర్మాణం చేశారు. 2019కి ముందే గృహప్రవేశ కార్యక్రమం కూడా పూర్తి చేశారు. అప్పట్లో వైసిపి ఇదే అంశాన్ని హైలైట్ చేస్తూ అమరావతిలో చంద్రబాబుకు సొంతిల్లు లేదనీ హైదరాబాదులోనే నివాసం ఉంటూ ఇక్కడ రాజకీయాలు నడిపిస్తున్నారంటూ చంద్రబాబును విమర్శించేవారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం చంద్రబాబు నివాసం ఉంటున్న ఉండవల్లి ఇంటిని ముఖ్యమంత్రి నివాసంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా వెలగపూడి లోని సెక్రటేరియట్ వెనకాల ఐదు ఎకరాల 20 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. ఎమి కాలేజీకి దగ్గర్లో ఉన్న ఈ స్థలంలో చంద్రబాబు ఇంటికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 9న భూమి పూజ చేయడానికి ముహూర్తం నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే ఇంజనీర్లు ఆ స్థలంలోని మట్టిని పరీక్ష చేశారు. అక్కడ ఇంటి నిర్మాణానికి అనువుగా ఉంటుందా లేదా అనే టెస్టులు కూడా పూర్తయ్యాయి. వెలగపూడి సచివాలయానికి, ఎమి కాలేజీకి, హైకోర్టు మధ్యలో ఉన్న ఈ స్థలం అమరావతి కోర్ క్యాపిటల్‌కి సెంటర్‌గా ఉండబోతుంది. దానితో ఈ ఏరియా రూపు రేఖలే మారిపోతాయని స్థానికులు అంటున్నారు. ఏకంగా ఏపీ ముఖ్యమంత్రి తన సొంత ఇంటి కోసం తమ స్థలాల మధ్యలోనే కొంత ఏరియాను కొనడం అక్కడ ఆయన నివాసం రావడం వల్ల రియల్ ఎస్టేట్‌పరంగా కూడా తమ భూములకు మంచి రెట్లు వస్తాయని స్థానిక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# అజ్ఞాతంలో కాకాణి..

నెల్లూరు, మార్చి 31,

మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి రెండు రోజులుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. ఈరోజు పోలీసులు ఆయన ఇంటికి వచ్చిన అక్రమ క్వారీ నిర్వహణ కేసులో నోటీసులు ఇవ్వాలని ప్రయత్నించారు. ఆయన వస్తారని వేచి చూసినా రాలేదు, ఫోన్లో సంప్రదించాలని చూసినా ఫలితం లేదు. చివరకు ఆయన ఇంటి గేటుకి పోలీసులు నోటీసులు అంటించి వెళ్లారు. నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలో రుస్తుం మైన్స్ ఉంది. అందులోనుంచి క్వార్జ్ ఖనిజాన్ని అక్రమంగా తరలించారనేది కేసు. అంతే కాదు, ఇక్కడ అనధికారికంగా పేలుడు పదార్థాలను వినియోగించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ అభియోగాల కింద పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఇందులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఏ–4గా ఉన్నారు. కొంతమందిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయగా, కోర్టు వారికి రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో కాకాణి అరెస్ట్ కూడా తప్పదని అనుకున్నారంతా. ఈరోజు కాకాణి ఇంటికి పోలీసులు వెళ్లగా ఆయన అక్కడ లేరు. దీంతో ఇంటి గేటుకి పోలీసులు నోటీసులు అంటించారు. అరెస్ట్ భయంతో కాకాణి రెండు రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే ఆయన అరెస్ట్ లకు తాను భయపడేది లేదంటూ గతంలో గంభీరంగా మాట్లాడేవారు. పోలీసులు అరెస్ట్ చేసినా బెయిల్ వస్తుందనేది ఆయన ధీమా. అయితే పోలీసులు తెలివిగా వరుస సెలవల నేపథ్యంలో ఆయన్ను అరెస్ట్ చేస్తారనే అనుమానం వచ్చింది. అందుకే సెలవలకు ముందే ఆయన నెల్లూరు నుంచి జంప్ అయ్యారు. ఆయన ఎక్కడ ఉన్నారో కూడా పార్టీ నేతలకు తెలియదంటున్నారు. క్వారీ అక్రమ రవాణా కేసులో విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చేందుకు కాకాణి ఇంటికి వెళ్లారు పొదలకూరు ఎస్సై హనీఫ్. ఆయన లేకపోవడంతో రెండు గంటల సేపు అక్కడే ఉన్నారు. చివరకు గేటుకి నోటీసులు అంటించి వచ్చారు. ఈనెల 31, సోమవారం ఉదయం 11 గంటలకల్లా కాకాణిని నెల్లూరు రూరల్ డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. గతంలో కూడా కాకాణిపై పలు కేసులు ఉన్నాయి. మాజీ మంత్రి సోమిరెడ్డి ఆస్తుల గురించి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారనే కేసుంది. ఆ తర్వాత నెల్లూరు జిల్లా కోర్టులో సాక్ష్యాల దొంగతనంలో కూడా ఆయన హస్తం ఉందని ఆరోపణలు వినిపించాయి. తాజాగా అక్రమంగా క్వార్జ్ తరలించారనే కేసు నమోదైంది. ఈ కేసునుంచి



కాకాణి తప్పించునే అవకాశం కనిపించడంలేదు. దీంతో ఆయన పరారీలో ఉన్నారని తెలుస్తోంది. సర్వేపల్లిలో వరుస విజయాలు సాధించిన కాకాణి గత ఎన్నికల్లో మాజీ మంత్రి సోమిరెడ్డి చేతిలో ఓడిపోయారు. అప్పట్నుంచి ఆయన దూకుడు కాస్త తగ్గింది. అయితే నెల్లూరు జిల్లా నుంచి ఒక్క వైసీపీ నేత కూడా గెలవకపోవడంతో జగన్ కి ఆయనే దిక్కయ్యారు. దీంతో ఎన్నికల తర్వాత కాకాణికి మళ్లీ జిల్లా అధ్యక్ష పదవి కట్టబెట్టారు. జగన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఇటీవల కాకాణి నిరసన కార్యక్రమాలతో హడావిడి మొదలు పెట్టారు. ఈలోపు ఆయనపై కేసు నమోదు కావడం విశేషం.

# ప్రవీణ్ మృతిపై అనుమానాలు

కాకినాడ, మార్చి 31,

పాస్టర్ ప్రవీణ్ పగడాల ఎలా చనిపోయారనే ఉత్కంఠ నడుస్తోంది. ప్రమాదమా? చంపేశారా? అనుకోకుండా జరిగిందా? పక్కా ప్లాన్డ్‌గా లేపేశారా? ఇది వాళ్ల పనేనా? ఇలా రకరకాల చర్చలు. ప్రవీణ్ ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? దాడి చేసి కొట్టారా? కిందపడి గాయపడ్డాడా? బైక్ హెడ్‌లైట్ ఏమైంది? పక్కనుంచి వేగంగా వెళ్లిన ఆ రెడ్ కార్ ఎవరిది? ఇలా మీడియాలో గంటల తరబడి డిబేట్లు. వీ వాంట్ జస్టిస్ అంటూ క్రైస్తవ సంఘాల ఆందోళన. వేలాదిగా ఉన్న ప్రవీణ్ అనుచరుల్లో ఆగ్రహావేశాలు. సంయమనం పాటించాలని అన్నివర్గాల సూచనలు. ఇలాంటి ఉద్రిక్త వాతావరణంలో.. ప్రవీణ్ పగడాల మృతిపై ఏలూరు ఐజీ అశోక్ కుమార్ పెట్టిన ప్రెస్‌మీట్‌తో ఫుల్ క్లారిటీ వస్తుందని అంతా ఆతృతగా చూశారు. మీడియా సమావేశం అయితే పెట్టారు కానీ.. అందులో ఇచ్చిన స్పష్టత ఏమీ లేదు. ప్రవీణ్ ఎలా చనిపోయారో పోలీసులు చెప్పలేక పోయారు. పాస్టర్ మరణానికి కారణం ఏంటో పసిగట్టలేక పోయారు. పైగా విజయవాడలో ఆ 4 గంటలు ఏం చేశాడు? ఆయన ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? బుల్లెట్ బండి ఎలా పడింది? అంటూ మరిన్ని డౌట్స్ క్రియేట్ చేసేలా చేసింది. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఇప్పటికీ అలానే కంటిన్యూ అవుతోంది.

డౌట్ నెంబర్ 1 : విజయవాడలో ప్రవీణ్ ఏం చేశారు?

మార్చి 24, ఉదయం 11 గంటలు. హైదరాబాద్ నుంచి రాజమండ్రి బయలు దేరాడు ప్రవీణ్. మధ్యాహ్నం 1 గంటలకు చౌటుప్పల్ టోల్‌గేట్ దాటాడు. విజయవాడకు సాయంత్రం నాలుగున్నరకు చేరుకున్నాడు. సుమారు నైట్ తొమ్మిది వరకు ఆయన బెజవాడలోనే ఉన్నట్టు అనుమానం. మరి, ఆ 4 గంటలు ఆయన ఏం చేశారనేది పోలీసులకు సైతం అంతుచిక్కడం లేదు. విజయవాడలో ఎక్కడున్నారు? ఎవర్ని కలిశారు? ఏం చేశారు? అనేది సమాధానం లేని ప్రశ్న.

డౌట్ నెంబర్ 2 : ప్రవీణ్ బైక్ హెడ్‌లైట్ డ్యామేజ్‌కి రీజనేంటి?

ప్రవీణ్ బుల్లెట్ బండి లైట్ డ్యామేజ్‌పై మొదటినుంచీ అనుమానాలు ఉన్నాయి. 5 రోజుల విచారణ తర్వాత కూడా పోలీసుల సరైన కారణం చెప్పలేకపోయారు. సీసీకెమెరాల్లో ఆయన నడుపుతున్న బైక్‌కు హెడ్‌లైట్ వెలగలేదు. ఘటనకు ముందే లైట్ డ్యామేజ్ అయింది. స్పాట్‌లో పడి ఉన్న బండిని చూస్తే ఆ విషయం తెలిసిపోతోంది. మరి, ఆ లైట్ ఎక్కడ డ్యామేజ్ అయింది? ఎలా డ్యామేజ్ అయింది? స్పాట్‌కు ముందు మరో అవాంఛనీయ ఘటన ఏదైనా జరిగిందా? ఇలాంటి ప్రశ్నలకు పోలీసుల నుంచి జవాబు రాలేదు.

డౌట్ నెంబర్ 3 : ఆ రెడ్ కలర్ కారు సంగతేంటి?

సీసీకెమెరాలో కనిపించిన ఆ 4 వాహనదారులను విచారించామని.. వారికి ప్రవీణ్ ఘటనకు ఎలాంటి సంబంధంలేదని పోలీసులు తేల్చి చెప్పారు. అయితే, ప్రవీణ్ ఘటనతో సంబంధం లేకపోతే.. వాళ్లు అలా నిర్లక్ష్యంగా ఎందుకు వెళ్లిపోయారనే అనుమానం వ్యక్తం అవుతోంది. ప్రవీణ్ డెడ్‌బాడీపై బైక్ ఎలా పడిందని ప్రశ్నిస్తున్నారు. కారు ఢీ కొడితేనే బుల్లెట్ బండి కింద పడిందా? లేదా? అనేది ట్రాన్స్‌పోర్టు అధికారులు పరిశీలిస్తున్నారని ఐజీ చెప్పారు. ఈ విషయం చెప్పేందుకు 5 రోజుల సమయం సరిపోలేదా? అని ప్రవీణ్ అభిమానులు అడుగుతున్నారు.

డౌట్ నెంబర్ 4 : ప్రవీన్ ఒంటిపై గాయాలు.. పోస్ట్‌మార్టం రిపోర్ట్..


పాస్టర్ ప్రవీణ్ ముఖం, చేతులపై కొన్ని గాయాలు ఉన్నాయని పోలీసులు వెల్లడించారు. అయితే, ఆ గాయాలు ఎలా అయ్యాయి అనే విషయం మాత్రం చెప్పలేకపోతున్నారు. పోస్ట్‌మార్టం పూర్తి రిపోర్ట్ ఇంకా తమకు అందలేదని చెబుతున్నారు. ఇంతటి కీలకమైన కేసులో పూర్తి స్థాయి పోస్ట్‌మార్టం రిపోర్టు ఇచ్చేందుకు ఇంత సమయం ఎందుకు తీసుకుంటున్నారనే డౌట్ చాలామందిలో ఉంది.

# దువ్వాడపై చర్యలేవీ...

## కేడర్ లో అసంతృప్తి జ్వాలలు

శ్రీకాకుళం, మార్చి 31,

ఇటీవల కాలంలో వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యవహారం మరింత ముదిరిపోయింది. ఆమధ్య ఆయన ఏదో ఊరూపేరూ లేని యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. అది కూడా తన స్నేహితురాలు మాధురితో కలసి. ఆ తర్వాత ఉగాది పురస్కారాలు అంటూ దువ్వాడ–మాధురి స్టేజ్ మీదే దండలు మార్చుకున్నారు. తాజాగా విద్యుత్ శాఖ ఏఈపై దువ్వాడ బూతులతో విరుచుకుపడ్డారు. ఇవన్నీ చూస్తున్నా ఇంకా దువ్వాడ విషయంలో జగన్ నోరు మెదప లేదు, కనీసం పార్టీ క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోవడం లేదు. భార్యని వదిలిపెట్టి, ప్రియురాలితో పబ్లిక్ గా తిరుగుతున్న దువ్వాడ ఏపీ పెద్దల సభలో తమ పార్టీ సభ్యుడు అని చెప్పుకోడానికి కూడా వైసీపీకి పరువు తక్కువే. రాజకీయ నాయకులైనంత మాత్రాన కుటుంబ కలహాలు ఉండకూడదు అనుకోలేం. ఆ మాటకొస్తే వివాహాల విషయంలో కూడా ఎవరి వ్యక్తిగత నిర్ణయాన్ని ఇంకెవరూ తప్పుబట్టడానికి లేదు. అయితే దానికి కూడా ఓ పద్ధతుంటుంది. రెండో వివాహం చేసుకోవాలంటే మొదటి భార్యకు విడాకులు ఇవ్వాలనేది చట్టం. కానీ ఆచట్టాన్ని పక్కనపెట్టి, భార్యని వదిలిపెట్టి, ఎంచక్కా ప్రియురాలితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నారు వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్. ఈమధ్య వీరి జోరు బాగా ఎక్కువైంది. మీడియా వీరిద్దర్నీ హైలైట్ చేయడంతో దువ్వాడ ఏమాత్రం వెనక్కి తగ్గడంలేదు. మాధురి జంటగా ఆయన కెమెరాలముందు ఇస్తున్న ఫోజులు వైరల్ గా మారుతున్నాయి. కూతురు వయసున్న మహిళతో దువ్వాడ సాన్నిహిత్యం ఎంతవరకు కరెక్ట్..? ఆ విషయం తెలిసినా కూడా ఆయన్ను వైసీపీ వెనకేసుకు రావడం ఇంకెంత వరకు కరెక్ట్. గతంలో పవన్ కల్యాణ్ వివాహాల గురించి తీవ్ర విమర్శలు చేసిన జగన్, దువ్వాడ కథపై మాత్రం నోరు మెదపడం లేదు. కనీసం ఆయనపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకోకపోవడం విశేషం. దువ్వాడలో ప్రేమాయణం అనే యాంగిల్ మాత్రమే కాదు, బూతుల కోణం కూడా ఉంది. కరెంటు బిల్లు కట్టకుండా ఆపేసి, కనెక్షన్ తొలగించినందుకు ప్రభుత్వ అధికారిపై ఆయన దుర్భాషలాడిన ఆడియో ఇప్పుడు వైరల్ గా మారింది. ఈ ఆడియో బయటపడిన తర్వాత వైసీపీని జనం మరింతగా చీదరించుకుంటున్నారు. ఇలాంటి వారందర్నీ ఆ పార్టీలో జగన్ ఎందుకు ఇంకా ఎంటర్టైన్ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. మూడు నెలలు విద్యుత్ బిల్లులు చెల్లించని దువ్వాడ, కనెక్షన్ తీసేసినందుకు ఏఈపై బూతులతో విరుచుకుపడ్డారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి విద్యుత్ శాఖ ఏఈ మురళీమోహన్ కి ఫోన్ చేసి బూతులు తిట్టి బెదిరించారు. మురళీమోహన్ దళిత వర్గానికి



చెందిన అధికారి కావడంతో ఆ సామాజిక వర్గం భగ్గుమంది. దళితులంటే అంత చులకనా అని వారు మండిపడ్డారు. కనీసం ఈ విషయంలో అయినా జగన్ స్పందించాలని, దళిత అధికారిని బూతులు తిట్టిన దువ్వాడపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దువ్వాడ వ్యక్తిగత విషయాలను ఎవరూ పెద్దగా ప్రశ్నించకపోయినా, ఇప్పుడిలా అధికారులపై బూతుల దండకంతో విరుచుకుపడటం మాత్రం కచ్చితంగా ఖండించాల్సిన విషయమే. దువ్వాడ లాంటి నాయకుడు టీడీపీలో ఉంటే కచ్చితంగా వైసీపీ నుంచి కౌంటర్లు పడేవి, జగన్ కూడా ఏమాత్రం సందేహించకుండా విమర్శించేవారు. మరి అదే నాయకుడు వైసీపీలో ఉంటే మాత్రం ఆ పార్టీ నోరు మెదపడం లేదు.

# తిరుమలలో తగ్గని భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. సోమవారం అయినప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు వస్తున్నారు. వరస సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తిరుమలకు చేరుకుంటున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. ఉగాది, రంజాన్ తో పాటు వరస సెలవులతో భక్తులు శ్రీవారి దర్శనం కోసం తిరుమలలో బారులు తీరారు. తమ మొక్కులు తీర్చుకునేందుకు ఇతర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి ఏడుకొండల వాడిని దర్శించుకుంటున్నారని టీటీడీ అధికారులు తెలిపారు. వరస సెలవులతో పాటు ఈ నెలలో పెళ్లిళ్ల సీజన్ కూడా ఉండటం కూడా తిరుమలలో భక్తులు రద్దీ పెరగడానికి ఒక కారణమని చెబుతున్నారు. అందుకే ఎక్కడ చూసినా భక్తులతో తిరుమల వీధులన్నీ కిటకిటలాడిపోతున్నాయి. తలనీలాలను సమర్పించే కేంద్రాలు కూడా రద్దీగా ఉన్నాయి. ఇక లడ్డూ కేంద్రాల వద్ద కూడా అధిక శాతం మంది భక్తులు ఉండటంతో క్యూ కౌంటర్లను పెంచాల్సి వచ్చిందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. అలాగే అన్నదానం సత్రం వద్ద కూడా అదే రద్దీ కొనసాగుతుంది. తిరుమలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 31 కంపార్ట్ మెంట్లలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడున్నర గంటలకు టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పద్దెనిమిది గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనానికి ఆరు గంటల సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసిన భక్తులకు శ్రీవారి దర్శనం మూడు గంటలకు పైగానే పడుతుంది. నిన్న తిరుమల శ్రీవారిని 62,263 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 25,733 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 3.65 కోట్ల రూపాయలు వచ్చిందని అధికారులు తెలిపారు.

## భారీగా పడిపోయిన టమాటా ధరలు

తిరుపతి, మార్చి 31,

టమాటా ధరలు భారీగా పడిపోయాయి. కనీసం పెట్టిన పెట్టుబడైనా రావట్లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం రైతులకు కిలో టమాటాలకు రూ.2-రూ.6 మధ్య మాత్రమే ఇస్తున్నారు. దీంతో చాలా మంది రైతులు టమాటాలను కనీసం మార్కెట్లకు కూడా తీసుకుపోకుండా పొలాల వద్దే పారేస్తున్నారు.ఇక రైతులు మార్కెట్‌కు టమాటాలను తీసుకువెళ్తే 25 కిలోల టమాటా బాక్సుకు కేవలం రూ.50 ? రూ.150 మధ్యే దక్కుతున్నాయి.



మార్కెట్లో 25 కిలోల టమాటా బాక్సుకు కనీసం రూ.400 ఇస్తేనే ఎంతో కొంత లాభాలు వస్తాయి.చిల్లర వ్యాపారులు మార్కెట్లో కిలో టమాటాను రూ.10 ? రూ.20 మధ్య విక్రయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి చిత్తూరు జిల్లా పలమనేరు మార్కెట్‌లో నిన్న 15 కిలోల బాక్సుకు గరిష్ఠంగా కేవలం రూ.90 మాత్రమే ఇచ్చారు. ఇక కనిష్ఠంగా రూ.30 ఇవ్వడంతో రైతులు తమ గిట్టుబాటు కాదని వాపోయారు.ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రల్లో ప్రజల అవసరాలకు ఆయా రాష్ట్రాల టమాటాలు సరిపోతున్నాయి. ఆయా రాష్ట్రాల వ్యాపారులు ఏపీకి వచ్చి కొనడం లేదు. ఏపీలో స్థానిక వ్యాపారులకు మాత్రమే టమాటాలను రైతులు అమ్ముకోవాల్సి వస్తుంది. దీంతో ఏపీలో టమాటా ధరలు భారీగా పడిపోయాయి. ఏప్రిల్ నుంచి ధరలు మళ్లీ పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు.

## " ఇంద్రకీలాద్రి పై వైభవంగా పుష్పార్చన'

వసంత నవరాత్రులు పురస్కరించుకొని - శ్రీ కనకదుర్గమ్మ వారికి సోమవారం రోజున కనకాంబరాలు,గులాబీ పూల తో ప్రత్యేక పుష్పార్చన వైభవం గా జరిగింది.. నూతనంగా నిర్మించిన



పూజా మండపం ( నటరాజ స్వామి ఆలయ ప్రాంగణం)లో ఉదయం 9 గంటల నుండి పుష్పార్చన ప్రారంభం అయింది. ప్రధాన ఆలయం నుండి పుష్పాలతో అర్చకులు, అధికారులు పుష్ప అర్చన ప్రాంగణంకి బుట్టలతో పుష్పాలు తీసుకొని విచ్చేసిన అనంతరం ప్రత్యేక పూజ లు ప్రారంభం అయ్యాయి.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# తమ్ముళ్లలో కొత్త ఉత్సాహం

విజయవాడ, మార్చి 31,

ఆవిర్భావ దినోత్సవ వేళ.. పసుపు శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. కార్యకర్తల్లో ఒకడిని.. కార్యకర్తలకు ఒకడిని.. ఒక కార్యకర్తను అన్నట్లుగా.. చంద్రబాబు, లోకేశ్ ఇస్తున్న ధైర్యం.. ఆ ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. టీడీపీకి మూల బలం కార్యకర్తల అనడంలో ఎలాంటి అనుమానం లేదు. ఐతే అలాంటి కేడర్‌ను కాపాడుకుంటూ.. మరింత జోష్ నింపేలా టీడీపీ పెద్దలు తీసుకుంటున్న నిర్ణయాలు ఆసక్తికరంగా మారాయ్. టీడీపీది 43ఏళ్ల ప్రస్థానం.. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుని శక్తిమంతంగా మారిన ప్రాంతీయ పార్టీగా ఎదిగింది. 43ఏళ్ల ప్రస్థానంలో ఎన్నెన్నో ఆటుపోట్లు.. అయినా రాటుదేలి జాతీయ రాజకీయాల్లో కీలక శక్తిగా మారింది. జాతీయ రాజకీయాలను కూడా నడిపించే స్థాయికి ఎదిగింది. పార్టీ కోసం, నమ్మిన సిద్ధాంతం కోసం.. కష్టపడి పనిచేసే కరుడుకట్టిన కార్యకర్తలే ఈ బలానికికారణం అనడంలో ఎలాంటి అనుమానం లేదు.రాష్ట్ర విభజన తర్వాత ఏపీ పగ్గాలు అందుకున్న చంద్రబాబు.. అభివృద్ధి దిశగా మాత్రమే ఆలోచించడం మొదలుపెట్టారు. పార్టీని లైట్ తీసుకున్నారు. పార్టీ నేతలు చెప్పేది కూడా ఇదే ! దీనివల్లే గ్రౌండ్ లెవల్‌లో పార్టీ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఐతే ఇప్పుడు ఆ పరిస్థితి రావొద్దని.. వచ్చే పరిస్థితి కూడా తీసుకురావద్దని.. టీడీపీ పెద్దలు స్ట్రాంగ్‌గా ఫిక్స్ అయినట్లు కనిపిస్తున్నారు. మీకోసం, మీవెంటే అన్నట్లుగా కార్యకర్తల మీద చంద్రబాబు, లోకేశ్ చేసస్తున్న వ్యాఖ్యలు దీనికి అద్దం పడుతున్నాయితెలుగువారు ఉన్నంతవరకూ టీడీపీ శాశ్వతంగా ఉంటుందని.. పార్టీకి మనమంతా వారసులమే కానీ పెత్తందారులం కాదంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు.. కార్యకర్తల్లో కొత్త జోష్ నింపుతున్నాయ్. పార్టీనే ప్రాణంగా బతికే పసుపు సైన్యానికి.. చంద్రబాబు పాదాభివందనం తెలిపారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే.. టీడీపీకి తిరుగేలేదని.. కార్యకర్తల్లో హుషారు తగ్గినప్పుడే విపక్షం పుంజుకునే ప్రయత్నం చేస్తుందంటూ కీలక సూచనలు చేశారు. ప్రతీ కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు ఇస్తామని.. ఆవిర్భావ దినోత్సవం వేదికగా హామీ ఇచ్చారు. జనాల చుట్టూ తిరిగే కార్యకర్తలకు, కార్యకర్తల చుట్టూ తిరిగే నాయకులకు పార్టీ అండగా ఉంటుందని ప్రామిస్ చేశారు.చంద్రబాబు కార్యకర్తల కోసం మాట్లాడుతుంటే.. లోకేశ్ కార్యకర్తల తరఫున మాట్లాడుతున్నారనిపిస్తోంది. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండా దించకుండా నిల్చున్న పసుపు సైన్యానికి హ్యాట్సాఫ్ అన్న లోకేశ్.. నామినేషన్ పత్రాలు లాగేసుకుంటే తొడగొట్టి మీసం మెలేసిన అంజిరెడ్డి.. కత్తివేటు పడి రక్తం కారుతున్నా పోలింగ్ బూత్ వదలని మంజులారెడ్డి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు.కార్యకర్తల కోసం తాను బయట ఎంత పోరాడతానో.. పార్టీలోనూ అంతే పోరాడతానని లోకేష్ అన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే తన టార్గెట్ అంటూ కొత్త జోష్ ఇచ్చారు. త్వరలనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని చెప్పారు. ఇక రెడ్‌బుక్ గురించి ప్రస్తావించినప్పుడు కార్యకర్తల్లో కనిపించిన ఊపు అంతా ఇంతా కాదు. అధికారంలో ఉన్నామన్న గర్వం వద్దని.. అందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.అటు చంద్రబాబు అయినా.. ఇటు లోకేశ్ అయినా.. కార్యకర్తల్లో కొత్త జోష్ నింపే ప్రయత్నం చేశారు. నిజానికి 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు.. రాష్ట్ర అభివృద్ధి మీద మాత్రమే చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు కనిపించారు. కార్యకర్తల విషయంలో లైట్ తీసుకున్నట్లు అనిపించారు. దీంతో ఐదేళ్లు తిరిగేసరికి సీన్ రివర్స్ అయింది. ఐతే ఇప్పుడు మాత్రం అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.రాష్ట్రం బాధ్యత తాను చూసుకుంటూ.. పార్టీ బాధ్యతలు లోకేశ్‌కు అప్పగించారేమో అనిపిస్తోంది పరిస్థితి చూస్తుంటే! కార్యకర్తల కోసం పార్టీతోనూ పోరాడతానంటూ లోకేశ్ మాట్లాడిన మాటలు.. దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నాయ్. ఏమైనా గత అనుభవం నేర్పిన పాఠంతో.. ఇప్పుడు ఆచీతూచీ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నారు. ఇక అటు కార్యకర్తలకు ఉగాది గిఫ్ట్ కూడా టీడీపీ సిద్ధం చేసింది. ఇప్పటికే 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రకటించింది. సభ్యులతో కలిపి త్వలో 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేయబోతోంది. ఇలా కనిపెడుతున్నాం.. కాపాడుకుంటాం.. గుర్తిస్తాం.. గుండెల్లో పెట్టుకుంటాం అన్నట్లుగా కార్యకర్తలకు టీడీపీ పెద్దలు సందేశాలు పంపిస్తున్నట్లు అనిపిస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్.

# వ్యభిచార రాకెట్ పై ఈడీ గురి

లక్నో, మార్చి 31

ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన ఉజ్వల్ కిషోర్, అతని భార్య నీలు శ్రీవాస్తవ.. ఏకంగా వ్యభిచార రాకెట్ నడుపుతూ అడ్డంగా బుక్కయ్యారు. గత ఐదేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా.. తమ నివాసంలోనే ఈ దందాను నిర్వహిస్తున్న ఉజ్వల్ కిషోర్ జంట బాగోతాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) అధికారులు బహిర్గతం చేశారు. అసభ్యకర వీడియోలను ప్రసారం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్న దంపతులను నోయిడా పోలీసులు అరెస్ట్ చేశారు.దేశ రాజధాని ఢిల్లీ శివారు నోయిడాలో మార్కెటింగ్, అడ్వర్‌టైజింగ్ రీసెర్చ్ పేరుతో తప్పుడు వివరాలను సృష్టించి డబ్బులను విదేశీ కంపెనీలకు తరలిస్తున్నారన్న సమాచారంతో ఈడీ అధికారులు.. దంపతుల నివాసంలో దాడులు చేశారు. దాంతో.. సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సైప్రస్ దేశానికి చెందిన టెక్నియస్ లిమిటెడ్ అనే సంస్థతో ఈ జంటకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అడల్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్‌లను నిర్వహిస్తున్నట్లు తేల్చారు. ఈడీ దాడుల్లో 15.66 కోట్ల రూపాయల అక్రమ విదేశీ నిధులను స్వాధీనం చేసుకున్నారు.ఇక.. ఈ జంట ఇచాటో డాట్ కమ్) పేరుతో ఒక పేజీని సృష్టించి, ఆకర్షణీయమైన జీతాలు ఇస్తామనే ప్రకటనలతో యువతులను అట్రాక్ట్ చేసి మోసం చేస్తున్నట్లు గుర్తించారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతానికి చెందిన చాలామంది మహిళలు ఇలాంటి యాడ్స్‌తోనే ఆకర్షితులయ్యారని.. వారికి నెలకు లక్ష నుండి 2 లక్షల రూపాయల వరకు ఇస్తామని ఆశ చూపి వ్యభిచార కూపంలోకి దింపారని ఈడీ అధికారులు వెల్లడించారు. దాడి సమయంలో అక్కడే ఉన్న ముగ్గురు మహిళల నుంచి ఈడీ స్టేట్ మెంట్ రికార్డ్ చేసింది. ఈ దందా ద్వారా సంపాదించిన ఆదాయంలో 75 శాతం ఉంచుకుని.. 25 శాతం మాత్రమే మోడల్స్‌కు ఇస్తూ గుట్టుచప్పుడు కాకుండా దందా నడుపుతున్నారని ఈడీ అధికారులు తెలిపారు. ఈ రాకెట్ దందాలో వేలాదిమంది మహిళలు చిక్కుకుని ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈడీ అధికారులు పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టారు.

# పిఠాపురం వర్మ వైసీపీ టచ్ లోకి వెళ్లారా

కాకినాడ, మార్చి31,

పిఠాపురం వర్మ వైయస్సార్ కాంగ్రెస్ టచ్లోకి వెళ్లారా? డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నారా? గత కొద్దిరోజులుగా దీని పైనే పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. తాజాగా ముద్రగడ పద్మనాభం కుమార్తె ఇదే విషయాన్ని ప్రస్తావించారు. వర్మ వైయస్సార్ కాంగ్రెస్ టచ్ లోకి వెళ్లి పవన్ కళ్యాణ్ పై తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఏమైనా ఉంటే టిడిపి హై కమాండ్ తో తేల్చుకోవాలని వర్మకు సూచించారు ముద్రగడ పద్మనాభం కుమార్తె క్రాంతి. కొద్ది రోజుల కిందటే ఆమె జనసేనలో చేరిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె జనసేనలో చాలా యాక్టివ్ గా ఉన్నారు. పవన్ కళ్యాణ్ కోసం తండ్రిని ఆమె విభేదించారు.కొద్ది రోజులుగా పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయాలుశరవేగంగా మారిపోతున్నాయి. గడిచిన ఎన్నికల్లో పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ కోసం సీటు త్యాగం చేశారు వర్మ. చంద్రబాబు ఆదేశాల మేరకు పోటీ నుంచి తప్పుకోవడమే కాదు పవన్ కళ్యాణ్ గెలుపు కోసం కృషి చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన మరుక్షణం ఎమ్మెల్సీ పదవి ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చినట్లు ప్రచారం సాగింది. అయితే ఎన్నికల్లో పవన్ గెలుపు కోసం వర్మ కృషి చేశారు. వర్మ కృషిని పవన్ కళ్యాణ్ సైతం అభిమానించారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్సీ పదవుల భర్తీ జరిగింది కానీ.. వర్మకు మాత్రం పదవి దక్కలేదు. దీంతో ఆయనలో ఒక రకమైన అసంతృప్తి ఉంది.మరోవైపు ఎన్నికల ఫలితాల అనంతరం పిఠాపురంలో వర్మను దూరం పెడుతూ వచ్చింది జనసేన. ఈ క్రమంలో జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు సంచలన కామెంట్స్ చేశారు. పిఠాపురంలో పవన్ గెలుపు ఎవరి కృషి కాదని పరోక్షంగా వర్మకు గట్టి సంకేతాలు పంపారు నాగబాబు. అటు తర్వాత పూర్తిగా సీన్ మారింది. అప్పటినుంచి జనసేన వర్సెస్ వర్మ అన్నట్టు పరిస్థితి ఉంది. తనకు పదవి రాకుండా పవన్ కళ్యాణ్ అడ్డుకుంటున్నారని వర్మ అనుచరుల వద్ద బాధపడుతున్నారు. టిడిపి సోషల్ మీడియాలో సైతం ఇదే ప్రచారం నడుస్తోంది. ఇంకోవైపు పిఠాపురం నియోజకవర్గంలో వర్మ విస్తృత పర్యటనలు చేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నారు. అయితే అది పవన్ కళ్యాణ్ కు చెక్ చెప్పేందుకేనని టాక్ నడుస్తోంది.ఇటువంటి పరిస్థితుల్లో ముద్రగడ కుమార్తె, జనసేన నేత క్రాంతి సోషల్ మీడియా వేదికగా అనేక వ్యాఖ్యలు చేశారు. వర్మకు ఎమ్మెల్సీ పదవి రాకపోవడానికి డిప్యూటీ సీఎం కారణం కాదని తేల్చి చెప్పారు. అది టిడిపి సొంత వ్యవహారమని చెప్పుకొచ్చారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని వర్మపై ఆరోపించారు. మీ వ్యాఖ్యలతో కూటమి పార్టీలో విభేదాలు ఏర్పడుతున్నాయని వర్మకు గుర్తు చేశారు. ప్రస్తుతం ముద్రగడ పద్మనాభం కుమార్తె కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# సిక్కోలులో అన్యమత ప్రచారం కలకలం

శ్రీకాకుళం, మార్చి 31

శ్రీకాకుళం జిల్లాలో హిందూ దేవాలయాల గోడలపై అన్యమత ప్రచారం, అన్య మతాలకు చెందిన గుర్తులు కనిపించడం దుమారం రేపుతోంది. జలుమూరు మండలం కామేశ్వర పేట, కాముడు పేట, ఎలమంచిలి గ్రామాల్లో ఆలయాలతో పాటు ఇండ్ల గోడలపై శిలువ గుర్తులు, క్రైస్తవ సూక్తులు రాయడం కలకలం రేపుతోంది. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు ఈ పిచ్చి పనులకు పాల్పడ్డారని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.300 ఏళ్ల చరిత్ర ఉన్న ఎలమంచిలిలోని ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయంతో పాటు సమీప గ్రామాల్లోని హనుమాన్ ఆలయాలపై క్రైస్తవ మతానికి సంబంధించిన రాతలు, శిలువ గుర్తులు దర్శనమిచ్చాయి. ఎండల మల్లికార్జున స్వామి ఆలయానికి చేరుకున్న సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి, ఖీూా, ఎఉఖ ప్రతినిధులు ఈ దారుణంపై మండిపడుతున్నారు. కొందరు ఉద్దేశపూర్వకంగానే మతాల మధ్య చిచ్చు రేపుతున్నారని.. వారిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆలయ గోడలపై ఉన్న అన్యమతాలకు చెందిన గుర్తులు, రాతలు చెరిపివేసే ప్రయత్నం చేస్తున్నారు. కేసు దర్యాప్తు చేయకుండా ఆలయాలపై పిచ్చి రాతలు, గీతలను ఎలా చెరిపేస్తారు అంటూ అడ్డుకున్న గ్రామస్తులు, విహెచ్పి, ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు పోలీసులను అడ్డుకున్నారు. దాంతో ఎలమంచిలి గ్రామంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉగాది పండుగ రోజున ఈ ఘటన చోటుచేసుకోవడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పని చేసిన వారిని గుర్తించి తక్షణమే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రంగంలోకి దిగిన క్లూస్ టీం ఆధారాలను సేకరించింది

# ఒక్క శాతం మంది వద్ద 1 మిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ, మార్చి 31,

భారతదేశంలో సగం మంది ప్రజల వద్ద రూ.3.5 లక్షలు కూడా లేవు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకపోతే వారు ఉండలేరని చెన్నైకి చెందిన ఫైనాన్షియల్ ప్లానర్ డి ముత్తుకృష్ణన్ పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వైపు చూస్తున్న సమయంలో ప్రపంచంలో ఈ సమస్య తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముత్తుకృష్ణన్ వరుస పోస్ట్‌లలో కఠినమైన వాస్తవాలను బహిర్గతం చేశాడు. సంపద కొందరి వద్దే ఉండటం, సాంకేతిక, ఆర్థిక పలు ఇతర కారణాలతో భవిష్యత్తు మరింత దారుణంగా ఉండబోతోందని తన పోస్టులలో రాసుకొచ్చారు. ప్రపంచంలోని అత్యంత ధనిక దేశాలలో కూడా ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. ధనిక దేశాలు ఉన్నప్పటికీ చాలా తక్కువ మంది ధనవంతులు ఉన్నారు. ప్రపంచంలో వయోజనుల జనాభాలో కేవలం 1 శాతం మంది మాత్రమే వి1 మిలియన్ (8.6 కోట్లు రూపాయలు) కంటే ఎక్కువ నగదు కలిగి ఉన్నారని తెలిపారు. ప్రపంచ జనాభాలో కేవలం 10 శాతం మంది మాత్రమే జీతం అంతగా ఆధారపడి ఉండటం లేదు. మిగతా 90 శాతం మంది ఒక్క నెల జీతం రాకున్నా వాళ్లు ఆ నెల గడపలేరని పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. టెక్నాలజీతో భవిష్యత్తులో సమస్యలు తప్పవని, ఏఐ, ఆటోమేషన్, రోబోల వినియోగంతో ప్రపంచం ముందు మరిన్ని సవాళ్లు ఉత్పన్నం అవుతాయని ముత్తుకృష్ణన్ అభిప్రాయపడ్డారు.స్విట్జర్లాండ్ విషయానికొస్తే అక్కడ కేవలం ఒక శాతం మంది వద్దే దేశ సంపదలో 43 శాతం వాటా కలిగి ఉన్నారు. టాప్ 7 శాతం మంది వద్ద దేశ సంపదలో 70 శాతానికి మించి కలిగి ఉన్నారు. అసమానత అనేది ప్రతిచోటా ఉంటుంది. అయితే సగటు సంపద పరంగా చూస్తే ప్రపంచంలోనే అత్యంత ధనిక దేశంగా స్విట్జర్లాండ్ ఉంది. ఆ దేశంలో ప్రతి వయోజనుడు? పేరిట సగటున వి685,000 (సుమారు ?6 కోట్లు) ఆస్తి కలిగి ఉన్నారని ముత్తుకృష్ణన్ వెల్లడించారు.సగటు సంపద విషయానికొస్తే స్విట్జర్లాండ్ లో సగం మంది వద్ద వి167,000 (?1.4 కోట్లు) కంటే తక్కువ నగదు ఉంది. ప్రపంచంలో అందరు వ్యక్తుల సగటు సంపద వి8,654 డాలర్లు కాగా, ప్రపంచంలోని సగం మంది వద్ద 7.5 లక్షల కంటే తక్కువ నగదు కలిగి ఉన్నారు. భారత్‌లో సగటు సంపద దాదాపు వి4,000 డాలర్లు కాగా సగం మంది ప్రజలు వద్ద 3.5 లక్షల కంటే తక్కువ మొత్తాన్ని కలిగి ఉన్నారు.యూబీఎస్ గ్లోబల్ వెల్త్ రిపోర్ట్ 2024ను ప్రస్తావించిన ముత్తుకృష్ణన్ ప్రపంచ సంపద పంపిణీ అనేది చాలా మంది అంతకంటే తక్కువే ఉందని స్పష్టం చేశారు. అమెరికా, స్విట్జర్లాండ్ లాంటి దేశాలు అధిక సగటు సంపదను కలిగి ఉన్నా, సూక్ష్మంగా పరిశీలిస్తే చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. ఉదాహరణకు అమెరికాను తీసుకుంటే సగటు సంపన్న దేశాలలో నాల్గవ స్థానంలో ఉండగా.. వ్యక్తుల వద్ద సగటు సంపద సూచీలో 14వ స్థానానికి పడిపోయింది.

## ఏప్రిల్ 14న పబ్లిక్ హాలిడే

న్యూఢిల్లీ, మార్చి 3ఖ1డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం మార్చి 28 (శుక్రవారం) ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన చీ ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రదాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

# ముగిసిన జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

**ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా**

**హైదరాబాదులో ఆసియా కరాటే ఛాంపియన్ షిప్ నిర్వహిస్తాము**

**తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ఉపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**

హైదరాబాద్ మార్చి 31 హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు జరిగిన కరాటే పోటీలు ఈరోజు ముగిసాయి. ముగింపు వేడుకల్లో తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 2027 ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్ లోనే నిర్వహించబోతున్నామని తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులు అయ్యేటట్లు ఆరోగ్యవంతమైన సమాజం క్రీడా మైదానం నుండే ప్రారంభమవుతుందని ఆలోచనతో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు సీఎం రేవంత్ గారి ప్రోత్సాహంతో గత ఏడాది కాలం నుండి తెలంగాణ రాష్ట్రం అనేక జాతీయ అంతర్జాతీయ పోటీలకు ఆతిథ్యం ఇచ్చిందని, రానున్న రోజుల్లో మరిన్ని వేడుకలకు తెలంగాణ వేదిక కాబోతుందని అన్నారు.2027 ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ హైదరాబాదులో నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు.ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా నాలుగు రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో28 రాష్ట్రాలతో పాటు ఆర్మీ, పారా మిలటరీ విభాగాలకు చెందిన మొత్తం 36 జట్లు పాల్గొనగా ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా ఢిల్లీ మధ్యప్రదేశ్ హర్యానా జట్లు నిలిచాయి.విజేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కరాటే ఇండియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భరత్ శర్మ కార్యదర్శి సంజీవ్ జాంగ్ర లు బహుమతులు అందజేశారు

## నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టిన బురిడీ కొట్టిస్తున్న పొట్టి కళ్యాణ్

మేడ్చల్

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధి గీత నగర్ రాఘవేంద్ర థియేటర్ ఎదురుగా ఉన్న జైన్ జువెలరీ షాపు యజమా అరవింద్ దగ్గర పొట్టి కళ్యాణ్ నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి 18లక్షల రూపాయలు తీసుకున్నాడు. షాపు యజమాని ఆ బంగారాన్ని తీసుకొని ఫెడరల్ బ్యాంకు వెళ్లి ఆ బంగారాన్ని అక్కడ తాకట్టు పెట్టగా బ్యాంక్ సిబ్బంది బంగారాన్ని చూసి ఇది నకిలీ బంగారమని తేల్చేసారు. నేను మోసపోయానని షాపు యమజామని మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ వెళ్లి ఆ వ్యక్తిపై ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మదనపల్లెలో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

మదనపల్లె

పవిత్ర రంజాన్ పండుగను మదనపల్లెలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణ,రూరల్లోని ఈద్గాలవద్దకు సోమవారం ఉదయం7.30కే వెళ్లారు. నెల రోజులు ఉపవాస దీక్షలుచేపట్టిన ముస్లింలు, నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ పండుగను వాడవాడలా జరుపుకుంటున్నారు. పట్టణంలోని ముస్లింలు బెంగళూరుబస్టాండ్ నుంచి, వేలాదిమంది అల్లా హుఅక్బర్ అంటూ బెంగుళూరు రోడ్డులోని నక్కలదిన్నె ఈద్గాకు చేరుకుని ఆలింగనం చేసుకుని ప్రార్థనలు చేశారు..

## విశాఖలో ఐసిసి చైర్మన్ పర్యటన

విశాఖపట్నం

విశాఖ అంతర్జాతీయ క్రికెట్ స్టేడి యంలో ఐసీసీ చైర్మన్ జైషాతో కలిసి ఢిల్లీ-హైదరాబాద్ మ్యాచ్ మంత్రి లోకేశ్ వీక్షించారు. అంతకు ముందు క్రికెట్ స్టేడియానికి చేరు కున్న మంత్రి లోకేశ్, ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీలకు ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, ఇతర సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో మంత్రి లోకేశ్ను ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని శాలువాతో సత్కరించి మొమెంటో బహూకరిం చారు. అనంతరం రాష్ట్రంలో అంత ర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటుపై జైషాతో మంత్రి లోకేశ్ చర్చలు జరిపారు. స్టేడియం పునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని చిన్నితో కలిసి మంత్రి లోకశ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, ఎంపీ శ్రీ భరత్, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఏసీఏ సెక్రెటరీ సానా సతీష్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, ఇతర ఏసీఈ అపెక్స్ మెంబర్స్ పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట

పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా నెక్కొండ ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్ధన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముస్లిం సోదరులతో ప్రార్థనలు చేసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి,ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయమని,ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుందన్నారు. అన్ని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుందన్నారు. ముస్లిం సోదర కుటుంబాల్లో ఆనందం,శాంతి, ఆయురారోగ్యాలు నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి,మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా వంతు కృషి కొనసాగుతుందని,అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలోనర్సంపేట పిసిసి సభ్యులు



సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నెక్కొండ రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి,మైనార్టీ నాయకులు ఉస్మానియా మస్జిద్ కమిటీ కమిటీ అధ్యక్షులు షేక్ షబ్బీర్,ఎండి అన్వర్, తాజ్ హోటల్ సోదరులు షమీం,షఫీక్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్, తాళ్లూరి నరసింహస్వామి, పోలిశెట్టి భాను,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొత్తకొండ గణేష్, పేరాల ఉపేందర్, పట్టణ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, మూసిన శ్రీనివాస్,గుంటుపల్లి ప్రభాకర్ రావు,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, బత్తుల సుబ్బారెడ్డి,రామారపు రాము, యాకుబ్ పాష,ఎండీ ఇబ్రహీం, ఎండి అఫ్జల్,అమీర్, యాకుబ్ పాషా, సలీం,నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

==========================================

# జగన్ వైపే... అందరి చూపు

# కనీసం సపోర్ట్ చేయని కేడర్

విజయవాడ, మార్చి 31,

వైసీపీలో అంతర్గత ప్రజాస్వామ్యం మాత్రమే కాదు.. ఐక్యత కూడా కరువేనా అంటే ఔననే సమాధానమే వస్తోంది..కారణమేంటని చూస్తే అందరి చూపు జగన్ వేపే.. ఒక కాకికి దెబ్బ తగిలితే వంద కాకులు వచ్చి మూగుతాయ్. అవి మూగ జీవాలైనా ఐకమత్యంలో టాప్ ప్లేస్ లో నిలుస్తాయి. అలాంటి కాకి ఫార్ములా మన పార్టీ లో లేదు ఏం చేద్దాం.. ప్చ్.. అంటూ తెగ ఫీలవుతున్నారట.. ఫ్యాను పార్టీ లీడర్లు. చిన్నా చితకా.. సాదా సీదా.. చోటా మోటా లీడర్ల ఆవేదన అయితే పర్లేదనుకోవచ్చు. కానీ, పార్టీలో ఒక వెలుగు వెలిగి ప్రస్తుతం.. కేసులు, అరెస్టులు, జైళ్ల పాలై సతమతమవుతున్న వారు.. తీవ్ర నిరాశా నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారట. అధికారంలో ఉన్నపుడు కాదు లేనప్పుడు.. అందరం ఒక్కటే అన్న ఐక్యతారాగం ఆలపించాలి. కానీ ఇక్కడ జరుగుతున్నదేంటి? నాపేరు బికారీ నా దారి ఎడారీ అన్న ఆరున్నొక్క రాగాలు ఆలపించాల్సి వస్తోందని వీరు వాపోతున్నారట. అధికారంలో ఉన్నపుడు.. తెగ హగ్గులూ షేక్ హ్యాండ్లు ఇచ్చుకున్న ఈ లీడర్లు.. ఇప్పుడు ఎడమొహం పెడమొహం పెట్టుకోవడం మాత్రమే కాదు.. ఒకరికొకరు అసలు గుర్తు పట్టనట్టే వ్యవహరిస్తున్నారట. అప్పట్లో ఒళ్లంతా నోరు చేసుకుని.. ప్రతిదానికీ రియాక్టయిన కొడాలి వంటి వారు కూడా.. ఇప్పుడు పిన్ డ్రాప్ సైలెన్స్ మెయిన్ టైన్ చేస్తున్నారట. ఊద్యోగం ఊడింది. ఉన్నా లేనట్టే ఉందాం అన్న ధోరణిలోకి జారుకుంటున్నారటఎంత మాత్రం కంట్రోల్లో లేదట. ఇలా నోరున్నోళ్లు కూడా భయపడి.. మౌన ముద్రలోకి వెళ్తుంటే.. ఇక సాదాసీదా లీడర్ల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న వినిపిస్తోందట. అది నీతో అవినీతో. కష్టమో నష్టమో.. మన వాళ్లకంటూ ఒక దెబ్బ తగిలితే.. దాన్ని ఖచ్చితంగా ఖండించాలి. అలా జరిగి ఉండదన్న కామెంట్లు చేయాలి. కానీ గతంలో క్లోజ్ గా మూవ్ అయిన వారు కూడా ఇప్పుడు అంటీ ముట్టనట్టు వ్యవరిస్తున్నారట. ప్రస్తుతం అందరిలోకీ.. విడదల రజనీ వ్యవహారమైతే అత్యంత దారుణంగానే ఉందట. ఎంత మాత్రం ఆశాజనకంగా లేదట. అది ఆమె స్వయంకృతాపరాధమే కావచ్చు. కానీ ఒకే పార్టీలో ఉన్నాం. ఆ మాత్రం ఒకరికొకరం కోపరేట్ చేసుకోకుంటే ఎలా? ఇలాగేనా పార్టీలో బిహేవ్ చేసేదంటూ.. ఏకంగా ఆమె అనుచరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. కొందరైతే.. విజయసాయిరెడ్డి ఇందుకేగా పార్టీ పదవులు, సభ్యత్వం వదిలి వెళ్లిపోయిందంటూ.. ఆయన ఉదంతాన్ని ఉదహరిస్తున్నారట. ఏంటీ ఒంటరి పోరాటాలు.. మాకు మేము



పోరాడుకోడానికేనా పార్టీలో చేరిందంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. మరలాంటప్పుడు మేం పార్టీలో ఉంటే ఏంటి లేకుంటే, ఏంటి? అని వీరు తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కుతున్నారటమొన్న కాకాని వ్యవహారంలో కూడా ఇలాగే జరిగిందనీ చెప్పుకొస్తున్నారట. మాజీ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదైతే.. జిల్లాలో ఒక్క నాయకుడు కూడా రియాక్ట్ కాలేదు. పార్టీలో ఒకరిపట్ల మరొకరికి ఎంత సఖ్యత ఉందో దీన్నిబట్టీ చెప్పొచ్చంటున్నారట. ఇది ఒక విడదల రజనీ, కాకాని గోవర్ధన రెడ్డి వంటి ఒకరిద్దరి వ్యవహారం కాదనీ.. బోరుగడ్డ అనిల్ కావచ్చు, నందిగం సురేష్ కావచ్చు.. పార్టీ కోసం అంతగా గొంతు చించుకుని పని చేసిన వారికి మిగిలిందేంటి? అరెస్టులు, కేసులు, జైలు పాలు కావడం తప్ప? అంటూ తీవ్ర ఆవేదనా పూరిత స్వరంతో తమ ఆక్రోశమంతా వెళ్లగక్కుతున్నారట. వంశీ అరెస్టు సమయంలో జగన్ జైలుకు రాలేదా? మరింకేం కావాలంటూ కొందరు వీరిని ప్రశ్నిస్తుంటే.. ఇక్కడే తమకు కాలుతుందోని అంటున్నారట. ఆయనొక్కరు వస్తే సరిపోతుందా? ఒకరి పట్ల మరొకరికి కేరింగ్ ఏదీ? అన్న కోణంలో తీవ్ర నిరాశగా వీరు ఎదురు ప్రశ్నిస్తున్నారటజగన్ తన పార్టీ లీడర్లలో ఒకరి మధ్య మరొకరికి యూనిటీ ఉండేలా.. పార్టీని తయారు చేయలేదని ఎలాంటి భయం బెరుకూ లేకుండానే ఓపెన్ స్టేట్మెంట్లు ఇస్తున్నారట. అంతర్గత ప్రజాస్వామ్యం అసలే లేదని బాధ పడుతున్నారట. పార్టీని తీర్చి దిద్దిన విధానంలోనే లోపముందని మాట్లాడుకుంటున్నారట. ఒక వేళ ఎవరైనా యాక్టివ్ లీడర్లు.. పార్టీకి ఏదైనా మేలు చేయాలని ముందుకేస్తే.. వీరిపై క్రమశిక్షణ ఉల్లంఘన చర్యలు చేపడతారన్న భయంతో నిమ్మకుండి పోతున్నారట. దీంతో తమకు ఎందుకొచ్చిన గొడవలెమ్మని చోద్యం చూస్తుండిపోతున్నారట. ఇదంతా అధినేత జగన్ పార్టీని రన్ చేసే పద్ధతిలోని అతి ప్రధాన లోపమనీ.. తాము ఏమీ చేయలేమని వీరిలో వీరు భావిస్తున్నారట. మరి దీనికి పరిష్కారమేంటని అధిష్టానానికి దగ్గరగా ఉన్నవారు వీరిని ప్రశ్నిస్తున్నారట. అధినేత జగన్ జనంలోకి వెళ్లడం కాదు.. ముందు తమతో విస్తృతంగా భేటీ అయ్యి.. మా మనోగతం ఏంటో అడిగి తెలుసుకోవాలని వీరు చెప్పుకొస్తున్నారట. జగన్ మీడియా ముందు ఒకటీ అరా కామెంట్ల ద్వారా కార్యకర్తలను సంతృప్తి పరచలేరనీ వీరు ఖరాకండిగా చెప్పేస్తున్నారట. సింగిల్ లైన్ కామెంట్లతో తమలో ఒక భరోసా రాదనీ వీరు కుండబద్ధలు కొడుతున్నారట. ఎప్పుడైతే అధినేత నుంచి ఒక ఇన్ స్పిరేషన్ దొరుకుతుందో.. ఆటోమేటిగ్గా.. ఒకరిలో మరొకరికి యూనిటీ పెరుగుతుందని వీరు అధినేతకే ఎదురు పాఠాలు చెబుతున్నారట. మొన్నటికి మొన్న విజయసాయిరెడ్డి చేసిన మెయిన్ కంప్లయింట్ ఇదేనని వీరు ఉదహరిస్తున్నారట. జగన్ చుట్టూ ఒక కోటరీ ఏర్పడిందనీ.. దీంతో సామాన్య కార్యకర్త నుంచి విడుదల రజనీ వంటి నేతల వరకూ కూడా వీరు అడ్డుగోడల్లా నిలుస్తున్నారనీ.. దీంతో పార్టీలో అనైక్యత నానాటికీ పెరిగిపోతుందని వీరు అంటున్నారట. దీంతో ఎవరికి వారే- ఎమునా తీరే అన్న చందంగా తయారైందనీ కామెంట్ చేస్తున్నారట. జగన్ కూడా మమ అనిపించేస్తూ.. నెట్టుకొస్తున్నారనీ.. ఈ మూడు ముక్కలాటతో తమలో యూనిటీ వచ్చే పరిస్థితే లేదని వీరు తెగేసి చెబుతున్నారట. గతంలో టీడీపీ లీడర్లు అరెస్టయినపుడు.. కేసులు ఎదుర్కున్నపుడు.. ఆ పార్టీలోని ఎందరో లీడర్లు ముందుకొచ్చేవారు. దర్నాలు, నిరసనలు నిర్వహించేవారు. వైసీపీకి ఎదురు తిరిగి అందరూ కలసి ఏకతాటిపై నిలిచేవారు. ఫలితంగా పార్టీ బలం ఎపాటిదో అప్పట్లో అందరికీ తెలిసేది. అంతే కాదు పార్టీలో, ఐక్యత ఎంత మేరకు ఉందో స్పష్టమయ్యేది కావాలంటే గతం తరచి చూసుకోమంటున్నారట. ప్రస్తుతం వైసీపీలో విడుదల రజనీ, కాకాని గోవర్ధన్ రెడ్డి, వల్లభనేని వంశీ విషయంలో.. వారికి వారు చేసుకుంటున్న ఒంటరి పోరాటం తప్పించి.. తమ వెంట పార్టీ ఉందన్న భరోసా ఎంత మాత్రం కనిపించడం లేదని వాపోతున్నారట. మరిప్పుడేం చేయాలి? అంటే అందరి చూపు అధినేత జగన్ వైపే మళ్లుతోందట. మరి చూడాలి అధినేత జగన్.. దేవుడు, ప్రజలే నా బలం అని మాత్రమే కాకుండా.. నాయకులు, కార్యకర్తలే నా సైన్యమన్న ధోరణిలోకి ఎప్పుడస్తే అప్పుడే పార్టీ తిరిగి పూర్వవైభం సాధిస్తుందన్న కామెంట్లు చేస్తున్నారట. జగనన్నకొకసారి బలగం సినిమా చూపించాలి. కాకి ఫార్ములా తెలియచేయాలన్న సెటైర్లు విసురుతున్నారట.

## భారీగా తగ్గనున్న టోల్ చార్జీలు

హైదరాబాద్, మార్చి 31

రవాణా మార్గాలు పెరిగిన తర్వాత రోడ్డు ప్రయాణాలు సరదా మారిపోయాయి. ప్రయాణ ధోరణి ప్రారంభమైనప్పటి నుండి, ప్రజలు మరింత ఎక్కువ రోడ్డు ప్రయాణాలు చేయడం ప్రారంభించారు. అయితే కారు తీసుకొని ప్రయాణం ప్రారంభించాలనుకుంటే, ముందుగా మ్యాప్ని చూసి, ఆ తర్వాత టోల్ ఎంత ఖర్చవుతుందో చూస్తాం. ఇటీవల టోల్ ట్యాక్స్ చూసిన తర్వాత, కొన్నిసార్లు మన ప్లాన్లను కూడా రద్దు చేసుకుంటాం. అయితే కేంద్ర సర్కార్ నిర్ణయంతో భారీగా టోల్ ట్యాక్స్లు తగ్గాయి. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఊరట లభించింది. వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్-విజయవాడ హైవేపై ఏప్రిల్ 1 తెల్లవారుజాము నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలోని 65 జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ట్యాక్స్ తగ్గిస్తూ ఎన్హెచ్ఏఐ నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్ట్యాక్స్ ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఆంధ్రప్రదేశ్లోని నందిగామ సమీపంలోని చిల్లకల్లు టోల్ప్లాజాల ద్వారా ప్రస్తుతం టోల్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారు. అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్లకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి ట్రాన్స్పోర్టు వాహనాలకు అయితే ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించినట్లు ఎన్హెచ్ఏఐ పేర్కొంది. అటు ఆంధ్రప్రదేశ్లోని చిల్లకల్లు టోల్ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం మినహాయింపు ఉంటుందని ఎన్హెచ్ఏఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. 2026 మార్చి 31 వరకు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉంటాయని తెలిపింది. ఇదిలావుంటే, తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లా దండుమల్కాపురం నుంచి ఆంధ్రప్రదేశ్లోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ సంస్థ రూ.1,740 కోట్లతో బీవోటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై 2012 డిసెంబరు నెల నుంచి పంతంగి, కొర్లపహాడ్, చిలకల్లు వద్ద ఉన్న మూడు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది. గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్హెచ్ఏఐ ఏజెన్సీల ద్వారా చేపడుతోంది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ ట్యాక్స్లను పెంచుకునేందుకు ఒప్పందం ఉండేది. ఇప్పుడు ఎన్హెచ్ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్న నేపథ్యంలో టోల్ టాక్సులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది

## నిజామాబాద్ లో ఘనం గా రంజాన్ వేడుకలు

నిజామాబాద్

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. మసీదులు ఈద్గాలు ప్రత్యేక ప్రార్థనలు మతబోధనలతో సందడిగా మారాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పురణ ఈద్గా నయా ఈద్గా ఖచ్చియా మసీదు లలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. అటు కామారెడ్డి, బాన్సువాడ లో జరిగిన రంజాన్ వేడుకల్లో ప్రభుత్వ సల హాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. భీంగల్ ఈద్గా లో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## కిష్టపురంలో రెండు వర్గాల ఘర్షణ

హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం క్రిష్ట పురం గ్రామం లో అధికార పార్టీ కి చెందిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణలు లో ఐదు బైకులు, ఇళ్లలో ఉన్నఫర్నిచర్ ద్వంసం అయ్యాయి. ఐదుగురికి గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు. పోలీసులు గ్రామం లో పికెటింగ్ నిర్వహించారు. ఆదివారం సీఎం సభకి కార్యకర్తలను తరలించే విషయంలో ఇద్దరు యువకుల మధ్య జరిగిన గొడవ పెరిగి పెద్దదై రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. పాత కక్షల కారణంమే గొడవకు దారి తీసినట్టు సమాచారం. ఈ ఘర్షణలు కూడా రెండు ముస్లిం వర్గముల మధ్య జరిగింది.

# నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ తో "తెలుగు శక్తి" భేటీ

## తాజాగా శారదా పీఠం ఆక్రమణల తొలగింపు విషయంలోనూ ఉదాశీన వైఖరి

## ---- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖ :

రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం విడి విడి గా కలుసుకున్నారు. ముందుగా నారా లోకేష్ ను రామ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ విశాఖ ప్రధాన కార్యాలయంలోనూ, నాదెండ్ల మనోహర్ ను సీతమ్మ పేట లోని జనసేన కార్యాలయంలోనూ కలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ.. అధికారులు అనుసరిస్తున్న విధానాలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ మాజీ మేయర్ సబ్బం హరి నివాస గృహాలతో పాటు.. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గీతం విశ్వవిద్యాలయంలో కొంత భాగాన్ని కూడా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్.. పంతులు గారి మేడ ప్రాంతంలో అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నప్పటికీ వెంటనే కూల్చివేయకుండా నోటీసులు జారీ చేశారన్నారు. ఈ క్రమంలోనే అమర్నాథ్ హైకోర్టుకు వెళ్లి కూల్చివేతలను అడ్డుకున్నారని తెలిపారు. ఈ ప్రక్రియకు పరోక్షంగా అధికారుల వైఖరే కారణమని బి.వి.రామ్ ఆరోపించారు. అధికారులు ఇప్పటికీ ఎందుకు వైసీపీకి కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. తాజాగా.. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాబట్టి.. శారదా పీఠానికి ముందుగా నోటీసులు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ మరో మూడు వారాలు గడువు కావాలని పీఠం కోరడం అందుకు.. తహసీల్దార్ అంగీకరించడం సబబు కాదన్నారు. ఇదిలా ఉండగా పెందుర్తి లోని ఆక్రమిత భూములలో శారదాపీఠం నిర్మించారని.. ప్రభుత్వం దృష్టి సారించారని గత అక్టోబర్ నుంచి పోరాటం చేస్తున్నామని తెలిపారు.

ఆ ఆలయాలను ప్రభుత్వమే నిర్వహించాలి

హిందూ వాదిగా ఆలయాల కూల్చివేత తమ అభిమతం కాదని.. ఆక్రమిత భూమిలో ఉన్న ఆలయాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అధికారులు అనుసరిస్తున్న వైఖరి,శారదా పీఠం అంశాన్ని నారా లోకేష్, నాదెండ్ల



మనోహర్ దృష్టి కి తీసుకు వెళ్లామన్నారు. అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తామని రామ్ హెచ్చరించారు.

తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి. వంశీ బాబు, పి.శ్రీనివాసరావు, పి.రితేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## సీబీఐ వలలో బిఐఎస్ అధికారి

విజయవాడ

విజయవాడలో సిబిఐ అధికారుల సోదాలు జరిగాయి. బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రమాకాంత్ సాగర్ 70, 000 లంచం తీసుకుంటుండగా సిబిఐ అదుపులో తీసుకుంది. తమ కంపెనీకి సంబంధించిన సిలిండర్ కు బీఐఎస్ ముద్ర వేయాలని అధికారిని ప్రతినిధులు సంప్రదించారు. దానికి రమాకాంత్ సాగర్ లంచం డిమాండ్ చేయటం తో కంపెనీ ప్రతినిధులు సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేసారు. లంచం తీసుకునే సమయంలో రమాకాంత్ సాగర్ తో పాటు లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం నిందితులను సిబిఐ కోర్టు లో హాజరు పరచనున్నట్లు తెలిసారు.

## ఏపీలో నాలా చట్టం రద్దు ...

విజయవాడ

ఏపీ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ ను ప్రోత్సహించడానికి ఎప్పటికప్పుడు కొత్త నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా తాజాగా నాలా ఫీజును రద్దు చేయాలని నిర్ణయించారు. నాలా ఫీజు అంటే నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ అసెస్మెంట్ ఫీజు. వ్యవసాయ భూమిని పరిశ్రమలు, ఇళ్లు నిర్మించుకోవడానికి .. కన్వర్షన్ చేయించుకోవాలి. ఇందు కోసం గతంలో మూడు శాతం పన్ను ఉండేది. వైసీపీ వచ్చాక ఐదు శాతం చేసింది.

ఈ ఫీజు మాత్రమే సమస్య కాదు అధికారులు దీన్ని తమ లంచాలకు ఆదాయ వనరుగా చేసుకున్నారు. వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు ల్యాండ్ కన్వర్షన్ కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ల్యాండ్ కన్వర్షన్ కోసం దరఖాస్తు చేస్తే, రెవెన్యూ అధికారులు గద్దల్లా వాలిపోతారు. భూమిని ప్లాట్లుగా మార్చి రోడ్లు వేస్తే, అడిగినంత చెల్లించాల్సిందే. లేకపోతే అనుమతి కోసం కాలయాపన తప్పదువీటిని దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు నాయుడు నాలా చట్టాన్ని రద్దు చేస్తామని కలెక్టర్ల సమావేశంలో ప్రకటించారు.నాలా చట్టం అభివృద్ధికి పెద్ద అడ్డంకిగా మారిందని రియల్టర్లు చాలా కాలంగా అసంతృప్తితో ఉన్నారు. నాలా చట్టం రద్దుతో రియల్ ఎస్టేట్ రంగం తిరిగి ఊపందుకుంటుందని, పారిశ్రామికవేత్తలకు సులభతరమైన అనుమతులు లభిస్తాయి. నాలా చట్టం రద్దుతో ల్యాండ్ కన్వర్షన్ కోసం ప్రత్యేకంగా అనుమతి తీసుకోవాల్సిన అవసరం ఉండదు. కేబినెట్ నిర్ణయాల తర్వాత విధి విధానాలను ప్రకటించే అవకాశం ఉంది.

## టోల్ గేటు రుసుములు తగ్గింపు

యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద టోల్ రుసుములు తగ్గాయి. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి 65 పై ఉన్న పంతంగి ,కొర్లపహాడ్ చిలకల్లు మూడు టోల్ ప్లాజాలలో అర్ధరాత్రి నుంచి తగ్గిన ధరలు అందుబాటులోకి రానున్నాయి. ఎన్ హెచ్ ఏ ఐ (ఔఊంఎ) జాతీయ రహదారుల అథారిటీ సంస్థ ఆధీనంలోకి టోల్ ప్లాజా లు రావడంతో టోల్ రుసుములు తగ్గించారు. తగ్గిన ధరల ప్రకారం

కారు, జీపు, వ్యాన్లకు ఒకవైపు 15 ఇరువైపుల 30 రూపాయల వరకు తగ్గించారు. తేలికపాటి వాణిజ్య వాహనాలకు ఒకవైపు 25 ఇరువైపులా 40 రూపాయల వరకు, బస్సు , ట్రక్కులకు ఒకవైపు 50 ఇరువైపు లకు 75 రూపాయల వరకు తగ్గించారు. ఈ ధరలు 2026 మార్చి 31 వరకు అందుబాటులోకి ఉంటాయని జాతీయ రహదారుల అథారిటీ సంస్థ తెలిపింది. .....

## బోడుప్పల్ లో రంజాన్ ప్రార్ధనలు

మేడ్చల్

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లోని మస్జిద్ ఏ కుతుబ్ షాహి ఆలంగిర్ లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు . ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు పఠాన్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ... పవిత్రమైన ఈద్ ఉల్ ఫితర్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరిగిందనీ , శాంతి , పరమత సహనం , దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించడం జరిగిందన్నారు ...

## విశాఖలో లోకేష్ రెండవ రోజు పర్యటన

విశాఖపట్నం

విశాఖలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రెండో రోజు పర్యటన సోమవారం కొనసాగింది. వరుణ్ గ్రూప్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న తాజ్ వరుణ్ బే సాండ్స్ హోటల్ శంకుస్థాపన కార్యక్రమంలో లోకేష్ పాల్గొన్నారు. తరువాత అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో పర్యటించారు. మధ్యాహ్నం అచ్యుతాపురంలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. యలమంచిలి నియోజకవర్గ నేతలు, కార్యకర్తల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి..కలెక్టర్ సత్యశారదా

నర్సంపేటనర్సంపేట మండలం గురిజాల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్ సత్యశారద కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఈ పథకం నిరుపేదలకు ఒక వరమన్నారు.నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపకుడు డా.కేశవ్ బలీరాం హెడ్గేవార్

## -నేడు అయిన జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ ను డాక్టర్జీ అని కూడా పిలుస్తారు, అతను ఒక భారతీయ వైద్యుడు మరియు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వ్యవస్థాపక.సర్సంఘచాలక్ .. హిందూత్వ భావజాలం ఆధారంగా హిందూ రాష్ట్రాన్ని సృష్టించే ఉద్దేశ్యంతో హెడ్గేవార్ 1925లో నాగ్‌పూర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ని స్థాపించారు , హెడ్గేవార్ 1 ఏప్రిల్ 1889న నాగ్‌పూర్‌లోని తెలుగు మాట్లాడే దేశస్థ ఋగ్వేది బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. అతని తల్లిదండ్రులు బలిరామ్ పంత్ హెడ్గేవార్ , రేవతిబాయి లు నిరాడంబరమైన దంపతులు. హెడ్గేవార్‌కు పదమూడేళ్ల వయసులో, అతని తల్లిదండ్రులు ఇద్దరూ 1902లో ప్లేగు మహమ్మారిలో మరణించారు. హెడ్గేవార్ మామ అతను మంచి విద్యను కొనసాగించేలా చూసుకున్నాడు, బీఎస్ మూంజే యువ హెడ్గేవార్‌కు పోషకుడిగా మరియు తండ్రిగా మారాడు.

అతను నాగ్‌పూర్‌లోని నీల్ సిటీ హైస్కూల్‌లో చదువుకున్నాడు, అప్పటి బ్రిటిష్ వలస ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను ఉల్లంఘించి వందేమాతరం ఆలపిస్తూ అక్కడి నుండి బహిష్కరించబడ్డాడు. ఫలితంగా, అతను తన ఉన్నత పాఠశాల విద్యను యవత్మాల్‌లోని రాష్ట్రీయ విద్యాలయంలో తరువాత పూణేలో కొనసాగించారు. మెట్రిక్యులేటింగ్ తర్వాత, అతనిని 1910లో తన వైద్య విద్యను అభ్యసించడానికి కోల్‌కతాకు పంపబడ్డాడు . జూన్ 1916లో కలకత్తా మెడికల్ కాలేజీ నుండి ఎల్ ఎం ఎస్ ఉత్తీర్ణత సాధించిన తరువాత, అతను ఒక సంవత్సరం పాటు శిష్యరికం పూర్తి చేసి, 1917లో వైద్యునిగా నాగ్‌పూర్‌కు తిరిగి వచ్చాడు. తన విద్యను పూర్తి చేసిన తర్వాత, హెడ్గేవార్ బెంగాల్‌లోని అనుశీలన్ సమితిలో చేరాడు , ఇది బంకిమ్ చంద్ర ఛటర్జీ రచనలచే తీవ్రంగా ప్రభావితమైంది . హిందూ ప్రతీకవాదంలో పాతుకుపోయిన ఈ సమూహంలోకి హెడ్గేవార్ దీక్ష చేయడం, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ని సృష్టించే దిశగా అతని మార్గంలో ఒక ముఖ్యమైన అడుగు. వినాయక్ దామోదర్ సావర్కర్ గ్రంథం హిందుత్వచే హెడ్గేవార్ కూడా తీవ్రంగా ప్రభావితమయ్యాడు . డాక్టర్ హెడ్గేవార్ కూడా సమర్థ్ రాందాస్ యొక్క దస్బోధ్, లోకమాన్య తిలక్ యొక్క గీతా రహస్యం ద్వారా బాగా ప్రభావితమయ్యారు . అతని ఉత్తరాలు తరచుగా తుకారాం నుండి ఉల్లేఖనాలను కలిగి ఉంటాయి . హెడ్గేవార్ 1920లలో భారత జాతీయ కాంగ్రెస్‌లో పాల్గొన్నాడు , కానీ అతను వారి విధానాలు మరియు రాజకీయాలతో భ్రమపడ్డాడు. అతను పార్టీ యొక్క వాలంటీర్ విభాగంలో క్రియాశీల సభ్యునిగా ఉన్నారు. హిందుస్తానీ సేవాదళ్, కాంగ్రెస్ సేవాదళ్ పూర్వీకులు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ , వినాయక్ దామోదర్ సావర్కర్ , బాబారావ్ సావర్కర్ , అరవింద్ ఘోష్ బి ఎస్ మూంజే రచనలచే ఆయన తీవ్రంగా ప్రభావితమయ్యారు . హిందువుల సాంస్కృతిక, మతపరమైన వారసత్వం భారత జాతీయతకు ఆధారం కావాలని ఆయన భావించారు. రిహెడ్గేవార్ 1925లో విజయదశమి రోజున హిందూ సమాజాన్ని దాని సాంస్కృతిక, ఆధ్యాత్మిక పునరుత్పత్తి కోసం సంఘటితం చేసే లక్ష్యంతో ఆర్‌ఎస్‌ఎస్‌ను స్థాపించారు. అఖండ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించడానికి దానిని సాధనంగా మార్చారు. హెడ్గేవార్ తన హిందూ సంస్థకు 'రాష్ట్రీయ' (జాతీయ) అనే పదాన్ని సూచించాడు, ఎందుకంటే అతను 'రాష్ట్రీయ'తో హిందూ గుర్తింపును తిరిగి నొక్కిచెప్పాలనుకున్నాడు. హెడ్గేవార్ 1936లో రాష్ట్ర సేవికా సమితి అనే సంస్థ యొక్క మహిళా విభాగాన్ని ఏర్పాటు చేయడానికి మద్దతు ఇచ్చారు .

ఉద్యమంలో పాల్గొన్న వారిని స్వయం సేవకులు అంటారు. ప్రారంభ స్వయంసేవకులలో భయ్యాజీ డాని , బాబాసాహెబ్ ఆప్టే , యం ఎస్ గోల్వాల్కర్ , బాలాసాహెబ్ దేవరాస్ , మధుకర్ రావ్ భగవత్ తదితరులు ఉన్నారు. సంఘ్ (కమ్యూనిటీ) నాగ్‌పూర్ మరియు చుట్టుపక్కల జిల్లాల్లో పెరుగుతోంది. అది త్వరలోనే ఇతర ప్రావిన్సులకు వ్యాపించడం ప్రారంభించింది. హెడ్గేవార్ అనేక ప్రాంతాలకు వెళ్లి సంఘ్ పనిని చేపట్టడానికి యువకులను ప్రేరేపించారు. క్రమంగా అతని సహచరులందరూ అతన్ని 'డాక్టర్ జీ' అని పిలవడం ప్రారంభించారు. 1925లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను స్థాపించిన తర్వాత, గాంధీ నేతృత్వంలోని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి హెడ్గేవార్ ఆరోగ్యకరమైన దూరాన్ని కొనసాగించారు . బదులుగా అతను స్థానిక స్వయంసేవకులను పోరాటంలో వారి స్వంత ఒప్పందంలో పాల్గొనమని ప్రోత్సహించాడు. స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ ఉత్సాహం లేకపోవడాన్ని ఆర్‌ఎస్‌ఎస్ వ్యతిరేక సమూహాలు తీవ్రంగా విమర్శించాయి. కొన్ని మూలాల ప్రకారం, గాంధీ నేతృత్వంలోని ఉద్యమంలో చేరకూడదని హెడ్గేవార్ ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలను చురుకుగా నిరుత్సాహపరిచారు . ఆర్‌ఎస్‌ఎస్ జీవిత చరిత్ర రచయిత సిపి భిషికర్ ఇలా పేర్కొన్నాడు, "సంఘ్ స్థాపించిన తర్వాత, డాక్టర్ సాహెబ్ తన ప్రసంగాలలో హిందూ సంస్థ గురించి మాత్రమే మాట్లాడేవారు". (బ్రిటిష్) ప్రభుత్వంపై నేరుగా వ్యాఖ్యానించడం దాదాపు శూన్యం." అన్నారు.

డిసెంబర్ 1929లో లాహోర్ సెషన్‌లో కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని ఆమోదించి, 26 జనవరి 1930ని స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవాలని భారతీయులందరికీ పిలుపునిచ్చినప్పుడు, హెడ్గేవార్ అన్ని ఆర్‌ఎస్‌ఎస్ శాఖలను భగవానుని ఆరాధించడం ద్వారా ఆ సందర్భాన్ని పాటించాలని కోరుతూ ఒక సర్క్యులర్ జారీ చేశారు .

ఏప్రిల్ 1930లో మహాత్మా గాంధీ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'సత్యాగ్రహానికి' పిలుపునిచ్చారు . గాంధీ స్వయంగా తన దండి యాత్ర చేపట్టి ఉప్పు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు. డాక్టర్ హెడ్గేవార్ వ్యక్తిగతంగా మాత్రమే పాల్గొనాలని నిర్ణయించుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌ని అధికారికంగా స్వాతంత్ర్య ఉద్యమంలో చేరనివ్వకూడదు. సంఘ్ సత్యాగ్రహంలో పాల్గొనదని ప్రతిచోటా సమాచారం పంపాడు. అయితే ఇందులో వ్యక్తిగతంగా పాల్గొనాలనుకునే వారిని నిషేధించలేదు. హెడ్గేవార్ భారతదేశం పురాతన నాగరికత, మరియు స్వాతంత్ర్య పోరాటం అనేది దాదాపు 800 సంవత్సరాల విదేశీ పాలన తర్వాత, ప్రధానంగా మొగల్లు తరువాత బ్రిటిష్ వారిచే హిందువుల కోసం ఒక భూమిని తిరిగి స్థాపించే ప్రయత్నం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ కేవలం "మానవ తయారీ"తో మాత్రమే పాలుపంచుకోవాలని హెడ్గేవార్ నొక్కి చెప్పారు. అతను హిందూ సమాజం దాని కాలం చెల్లిన వెనుకబడిన పద్ధతులతో శతాబ్దాలుగా దాని క్షీణతను విమర్శించాడు. ఆర్‌ఎస్‌ఎస్, ప్రపంచవ్యాప్తంగా గౌరవప్రదమైన వ్యక్తులను స్థాపించడానికి పూర్తిగా అంకితమై ఉండాలని అనుకున్నారు. అతని జీవితం తరువాత సంవత్సరాలలో అతని ఆరోగ్యం క్షీణించింది. తరచుగా అతను దీర్ఘకాలిక వెన్నునొప్పితో బాధపడ్డాడు. అతను తన బాధ్యతలను యం ఎస్ గోల్వాల్కర్‌కు అప్పగించడం ప్రారంభించాడు , తరువాత అతను ఆర్‌ఎస్‌ఎస్ యొక్క సర్సంఘచాలక్‌గా బాధ్యతలు స్వీకరించాడు . ౹ 1940లో హాట్-స్ప్రింగ్ చికిత్స కోసం అతన్ని బీహార్‌లోని రాజ్‌గిర్‌కు తీసుకెళ్లారు . అతను 1940లో వార్షిక సంఘ్ శిక్షా వర్గ్ (అధికారుల శిక్షణా శిబిరం)కి హాజరయ్యాడు, అక్కడ అతను స్వయంసేవకులకు తన చివరి సందేశాన్ని ఇచ్చాడు: 'నేను ఈ రోజు నా కళ్ల ముందు ఒక చిన్న హిందూ రాష్ట్రాన్ని చూస్తున్నాను." అని పేర్కొన్నారు. అతను 21 జూన్ 1940న వయస్సు 51 సంవత్సరాలలో మరణించాడు. 21 జూన్ 1940 న అతని అంతిమ సంస్కారాలు నాగ్‌పూర్‌లోని రేషమ్ బాగ్ ప్రాంతంలో జరిగాయి, తరువాత దీనిని హెడ్గేవార్ స్మృతి మందిర్‌గా అభివృద్ధి చేశారు.

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి 1999లో పోస్టల్ స్టాంప్‌పై తన స్మారకోత్సవం సందర్భంగా హెగ్డేవార్‌ను గొప్ప దేశభక్తుడు, స్వాతంత్ర్య సమరయోధుడు,జాతీయవాదిగా అభివర్ణించారు. హెడ్గేవార్‌ను భారత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ " భారతమాతకు గొప్ప కుమారుడు " అని అభివర్ణించారు. నాగ్‌పూర్‌లోని హెడ్గేవార్ జన్మస్థలాన్ని సందర్శించారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ , పాదయాత్రను విజయవంతం చేయాలి పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి (ధర్మపురి):

ఏఐసీసీ ఆదేశాల మేరకు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ నాయకత్వంలో జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని నంచర్ల గ్రామంలో ఏప్రిల్ 3న ప్రారంభించే పాదయాత్రను విజయవంతం చేయడానికి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ పిలుపునిచ్చారు. పెగడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 10 వరకు నిర్వహించే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర గురించి పెగడపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ సోమవారం సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ క్విట్ ఇండియా నినాదంతో ఉప్పు సత్యాగ్రహం చేసి తెల్ల దొరల నుండి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ బాపూజీ గురించి, భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు బలహీన వర్గాల భారతీయులందరికీ సమన్యాయం చేసిన బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ గురించి వివరించుతూ ప్రపంచంలోనే భారత దేశాన్ని అన్ని రంగాల్లో ఆగ్రగామిగా నిలిచే విధంగా కృషి చేసిన జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి వివరించారు.

భారతదేశం లోనే సెక్యులర్ నినాదంతో ముందుకు వచ్చి భారతీయులంతా సమానంగా హక్కులు పొందే విధంగా నడిపించిన, నడిపిస్తున్న స్వాతంత్ర సమరయోధులు కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి గ్రామ గ్రామాన చాటి చెప్పే విధంగా పాదయాత్ర ఉంటుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, పెగడపల్లి టౌన్ అధ్యక్షులు చాట్ల ప్రశాంత్, మండల నాయకులు ఇస్లావత్ రవి నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర అంజి నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, నాయకులు దీకొండ మహేందర్, తడగొండ లక్ష్మణ్ శ్రీరామ్ అంజయ్య, మాజీ అధ్యక్షులు ఆకుల విష్ణు, నాయకులు లింగంపల్లి మహేష్, నీరటి రాజ్ కుమార్, నీరటి రాజేందర్, పుల్కం జలపతి, బొడ్డు రమేష్, మల్యాల ఎల్లయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## లక్నోలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఒగ్గు కళ ప్రదర్శన ఇచ్చిన తాడిజెర్రి ఒగ్గు కళాకారులు

చొప్పదండి

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలుగు అసోసియేషన్,లక్నో సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో బత్ ఖండే సంస్కృతి విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో భాగంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం తాడిజెర్రికి గ్రామానికి చెందిన మల్లిఖార్జున ఒగ్గుకళా సేవా సమితి - తాడిజెర్రి ఒగ్గుకళాకారులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కే.రవీందర్ నాయక్, ఐ ఏ ఎస్,గురు ప్రసాద్ ఐ ఏ ఎస్,తెలుగు అసోసియేషన్ - లక్నో సంస్థ అధ్యక్షులు డి ఎన్ రెడ్డి, కళాకారులను మెమోంటో మరియు సర్టిఫికేట్స్ తో సన్మానించినట్లు తెలిపారు.

# ఆదే మూర్ఖత్వం ప్రదర్శించిన రేవంత్ రెడ్డి

సూర్యాపేట

హుజుర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు.జగదీష్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ భాషలో ఎలాంటి మార్పు రాలేదు. సీఎం అనే సోయిలేకుండా దిగజారుడు వ్యాఖ్యలు. ఆయన భాష తీరే ఆయనను బొందపెడుతుంది. ఆదే భాష అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చిన మూర్ఖత్వం మారడం లేదని అన్నారు.

పచ్చి అబద్ధాలు.. అవే అర్థం లేని ఆరోపణలు. 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా సభ సాగట్లేదు. సోనియా 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు మాటలకు కాదు . కాలేశ్వరాన్ని కెసిఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పిన ఎలాంటి స్పందన లేదు. మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట పొలాల వద్ద కన్నీరు పెడుతున్నరు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్ కు శాపనార్థాలు పెడుతుండ్రు. ప్రభుత్వం ఇస్తామన్న రుణమాఫీ లేదు.. రైతుబంధు లేదు.. బీమా లేదు.. ప్రతిదీ మభ్యపెట్టి మోసం చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదు. ఉన్న ధాన్యం ఎంత అంటే ఎక్కడ సమాధానం లేదు.. ప్రతిపక్ష నాయకుల ఫోన్లను అధికారులు ఎత్తడమే లేదు. వాన కాలంలో ఏ పంట ఎంత కొన్నారు.. దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికి బోనస్ అన్నారు. ఎంత ధాన్యం కొన్నారు ఎంత బోనస్ ఇచ్చారు అంటే సమాధానం లేదు. నిన్న హుజూర్నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే మూర్ఖత్వాన్ని అజ్ఞానాన్ని ప్రదర్శించిండు. మళ్ళీ కెసిఆర్ ను తిట్టడం తప్ప వేరే పని లేదు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసికూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉరివేస్తా అంటే ప్రజలే నీకు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయి. నీ గురించి ఒక్క రోజు కూడా మాట్లాడలేదు... కేసీఆర్ గురించి మాట్లాడనిదే నీకు పూట గడవదని అన్నారు.పక్క దేశాలు చూడు... ప్రజలు తిరుగబడితే ఎలా కూలిపోయాయో తెలుస్తుంది. పద్ధతి భాష మార్చుకోవాలి.. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి. గత ఏడాది కొన్న సన్న వడ్లు ఎన్ని.. ఇచ్చిన బోనస్ ఎంతో సమాధానం చెప్పాలి. రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదు. అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియదు. నీళ్లు ఇవ్వమంటే రైతుల పొలాలు వేసుకోరు.. నేడు నీళ్ళు ఇస్తామని ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాలు నష్టపోయారు. ఒక తడికి ఇస్తే వేలాది ఎకరాలు పెట్టుబడి అయినా వస్తుంది.. చివరి భూముల వరకు నీళ్లు ఇవ్వాలి. ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలి. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9000 క్యూసెక్కుల నీరును పారించామని అన్నారు.కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని అధికారులు చెబుతున్నారు.. అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదు..ఎన్డీఎస్పీ ఒక సాకుతో కాళేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారు. చంద్రబాబు నిబంధనలు తుంగలో తొక్కి నీళు తీసుకుపోతుంటే ఇక్కడి ప్రభుత్వానికి సోయిలేదు. రైతులు మేలుకోవాలి.. కాళేశ్వరం కొనసాగింపుకు మరో ఉద్యమం చేయాలని అన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న హరీష్ రావు

సిద్దిపేటసిద్దిపేట ఈద్గాలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు.హరీష్ రావు మాట్లాడుతూ పదేళ్ల కేసీఆర్ పాలనలో మైనార్టీల అభివృద్ధికి కృషి చేశారు. రాబోయే రోజుల్లో మతాలు కులాలకు అతీతంగా పేదరికం ప్రాతిపదికన అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేయాలి. సోదరభావంతో ఒకరి సంప్రదాయాల్ని మరొకరు గౌరవిస్తూ సఖ్యతతో ఉంటున్నారు. కొంతమంది శక్తులు మాటవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

==========================

# మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం....

## మంది కవులతో మనోరంజకంగా సాగిన కవి సమ్మేళనం.....

## మాగంటి సూర్యం స్ఫూర్తితో కళలను కళాకారులను ప్రోత్సహిస్తున్నాం

### లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ సాయి సూర్య

భద్రాద్రి కొత్తగూడెం

శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు కలలు, కళాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన కవి గాయక సమ్మేళనం మనోరంజకంగా కొనసాగింది. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కవి గాయక సమ్మేళన కార్యక్రమానికి సుమారు 40 మంది కవులు,కళాకారులు హాజరై ఉగాది యొక్క ప్రత్యేకతను తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కవితలను తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలియపరిచే పద్యాలను పాడి అర్థాలను వివరించి తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు నామ సంవత్సర ప్రత్యేకతను ఉగాదికి ఉన్న విశిష్టతను తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ ప్రేమికులు గొల్ల భూపతి రావు అధ్యక్షత వహించగా, విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు తిప్పన సిద్దులు ,ప్రముఖ కవిత్రి చిట్టి లలిత లు మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వారు ఇటువంటి కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా జీవితంలో ఉగాది రుచులదిరిగానే సంతోషాలు సుఖాలు, కష్టాలు, దుఃఖాలు, సమపాలనలో ఉంటాయని తెలియపరచటమే ఉగాది యొక్క ప్రత్యేకత అని అన్నారు. మాగంటి సూర్యం జీవించిన కాలంలో కళాకారులను కవులను అనేక సందర్భాలలో ప్రోత్సహిస్తూ సాహితీ స్రవంతి, మాగంటి కళాపీఠం లతోపాటు భద్రాద్రి కళావేదికలను ప్రోత్సహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను తెలిసే విధంగా ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన కవులు కళాకారులు వివిధ అంశాలపై తమ కవితలను పాటలను వినిపించగా హాజరైన కవులందరినీ మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పామరాజు తిరుమలరావు,కవి ప్రసాద్ ,యర్రంశెట్టి పూర్ణిమ తదితర కవులు కళాకారులు పాల్గొన్నారు.

మాగంటి సూర్యం స్ఫూర్తితో తెలుగు కళారంగ అభివృద్ధికి కృషి చేస్తాం.....

మాగంటి సాయి సూర్య

కలల అన్న కళాకారులు అన్న మాగంటి సూర్యం కి అమితమైన ప్రేమ అనురాగాలు ఉండేవి కళాకారులను ప్రోత్సహించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో అనేక కళా సమ్మేళనాలు ఇష్ట గోష్టులు కవితా చర్చ కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించేవారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత కళాకారులను వెలుగులోకి తీసుకువచ్చి వారి ప్రతిభను ప్రపంచానికి తెలిసేలాగా మాగంటి సూర్యం కృషి చేశారు అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుండి కళాకారులను కవులను భద్రాచలం తీసుకువచ్చి వారి ప్రతిభను ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేయడంలో మాగంటి సూర్యం కృషి మరువలేనిది. మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో అనేక రకాల కళాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను తెలుగు నామ సంవత్సరం యొక్క ప్రత్యేకతను ఉగాది వంటి తెలుగు సంవత్సరాది విశిష్టతను నేటితరం వారికి తెలిసేందుకు ఇటువంటి కవి సమ్మేళనాలు ఉపయోగపడతాయన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. సుమారు 40 మంది కవులు కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ఉగాది యొక్క విశిష్టతను తెలియజేశారు భవిష్యత్తులో మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో మరిన్ని కళా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు..

# ముస్లిం సోదరులకు అల్లా మార్గ దర్శకం కావాలి మౌళి సాబ్ సద్దాం హుసేన్

కౌతాళం

ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు అల్లాహ్ మార్గదర్శకం కావాలని భక్తి భావంతో నడవాలని ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ చేయాలనీ రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాసం చేస్తూ ఆకలి బాధలను తెలియ జేస్తూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండాలని మౌలి సాహెబ్ సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ శుభ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు జగాత్. ఫిత్ర దాన ధర్మాలు చేస్తే పదింతాలు అల్లా ప్రార్ధిస్తారని సూచించారు.

రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు అల్లా మార్గంలో నడుస్తూ ఉపవాస దీక్ష చేస్తూ భగవంతుని వేడుకోవాలని తమ కష్టాలను దూరం చేస్తూ సుఖసంతోషాలు ఇవ్వాలని ప్రార్థించాలని కోరారు. ప్రత్యేక ఫాతిహాలు అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కుంటానుహాల్. బాధినేహాల్, సులేకేరి, రౌదూర్ గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# ధ్యానంలోనే సజీవ సమాధి అయ్యేందుకు ఉగాది నాడు వ్యక్తి ప్రయత్నం

ఒంగోలు, మార్చి 31

గత వారం రోజులుగా ధ్యానం చేస్తున్న ఒక వ్యక్తి సజీవ సమాధికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. తర్వాత మళ్లీ వెళ్లి గొయ్యి లోపల కూర్చున్న వ్యక్తి కుటుంబ సభ్యులు చెప్పడంతో బయటకు వచ్చాడు. ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం విఠలాపురంలో ఈ విచిత్ర ఘటన జరిగింది. చుట్టుపక్కల గ్రామాల్లో వ్యక్తి సజీవ సమాధి రత్నంపై చర్చ జరుగుతుంది. విఠలాపురం గ్రామ మాజీ సర్పంచ్ కైపు అంజిరెడ్డి కుమారుడు కైపకోటిరెడ్డి దశాబ్దం కిందట ఊరి చివరన ఆలయం కట్టించాడు. తమ పొలంలోనే భూదేవి ఆలయాన్ని కోటిరెడ్డి వ్యక్తిగత ఖర్చులతో సొంతంగా నిర్మించాడు. ఆలయం ముందు గొయ్యి తీసి వారం రోజులుగా అందులో కూర్చొని ధ్యానం చేస్తున్నాడు. ఉగాది పండుగ రోజు సంజీవ సమాధి కావాలని కోటిరెడ్డి ప్లాన్ చేసుకున్నాడు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు తన కుమారుడితో కలిసి ఆలయానికి చేరుకొని కోటిరెడ్డి ప్రత్యేక పూజలు చేశాడు. పూజల అనంతరం పెద్ద గొయ్యిలోకి దిగి ధ్యానంలో నిమగ్నమయ్యాడు. తండ్రి కోటిరెడ్డి చెప్పినట్లుగా కుమారుడు గోబీ మీద ఉంచిన పెద్ద రేకు మీద మట్టి పోసి పొడిచాడు.. గ్రామస్తుల నుంచి విషయం తెలుసుకున్న కోటిరెడ్డి తండ్రి అక్కడికి చేరుకొని తొలగించి బయటికి రావాలని కోరాడు. తాను ధ్యానంలో ఉన్నానని ఎవరు తనకు ఆటకం కలిగించవద్దని కాయపు కోటిరెడ్డి బదులిచ్చాడు.గ్రామస్తుల నుంచి సమాచారం అందుకున్న తాళ్లూరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. విఠలాపురం గ్రామస్తుల సహాయంతో పోలీసులు కోటిరెడ్డి నుంచి బయటకు తీశారు. అతడి సజీవ సమాధి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. అంతా బానే ఉందనుకుంటే కోటిరెడ్డి మరోసారి గొయ్యిలోకి దిగి తిరిగి ధ్యానం మొదలు పెట్టాడు. కోటిరెడ్డి తండ్రి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు మధ్యాహ్నం మరోసారి ఆలయం వద్దకు వచ్చారు. ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలని తమ మాట విని బయటికి రావాలని రిక్వెస్ట్ చేశారు. పరుగు దగ్గరే ఉండి పదేపదే అడగడంతో దగ్గరకు కోటిరెడ్డి ఉదయం నుంచి బయటికి వచ్చి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి వెళ్ళిపోయాడు. దాంతో గ్రామంలో ఉగాది పండుగ నాడు హై డ్రామా ముగిసింది

# అలహాబాద్‌లో తెలంగాణ విద్యార్థి ఆత్మహత్య

నిజామాబాద్, మార్చి 31

ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ ట్రిపుల్ ఐటీలో రెండు రోజుల్లో రెండు విషాదాలు చోటుచేసుకున్నాయి. ఐఐఐటీ అలహాబాద్‌లో తెలంగాణకు చెందిన ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. హాస్టల్ బిల్డింగ్ 5వ అంతస్తు నుంచి కిందకి దూకి బలవన్మరణం చెందాడు. నిజామాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థి మరుసటి రోజు పుట్టినరోజు జరుపుకోవాల్సి ఉండగా ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. చనిపోయే ముందు తల్లికి వీడియో కాల్ చేసి మాట్లాడినట్లు సమాచారం. అనంతరం కొంత సమయానికే శనివారం రాత్రి అలహాబాద్ లోని ఐఐఐటీ హాస్టల్ బిల్డింగ్ మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. నిజామాబాద్ కు చెందిన విద్యార్థిని మాదాల రాహుల్ చైతన్యగా గుర్తించారు. ఆదివారం రోజు రాహుల్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పగా వారు షాకయ్యారు. ధూమంగంజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అజేంద్ర యాదవ్ ఎన్డీటీవీతో మాట్లాడుతూ.. విద్యార్థి బిల్డింగ్ మీద నుంచి దూకాడని సమాచారం అందిన వెంటనే పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. రాహుల్ ను ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన డాక్టర్లు అప్పటికే అతడు చనిపోయాడని నిర్ధారించినట్లు తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయినందుకు రాహుల్ డిప్రెషన్ లోకి వెళ్లాడని పోలీసులు చెబుతున్నారు. ఎలాంటి సూసైడ్ నోట్ లభించలేదు. ప్రయాగ్‌రాజ్ డీసీపీ అభిషేక్ భారతి టైమ్స్ ఆఫ్ ఇండియాతో మాట్లాడుతూ, "పోలీసు టీమ్ కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరిస్తోంది. ఫోరెన్సిక్ నిపుణులు కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నాం" అన్నారు. ఆత్మహత్య చేసుకోవడానికి కొంత సమయానికి ముందు రాహుల్ తల్లి స్వర్ణలతకు వీడియో కాల్ చేసి మాట్లాడాడు. తమ్ముడిని, నాన్నను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పాడని ఎన్డీటీవీకి తల్లి స్వర్ణలత తెలిపింది. అతడి నుంచి మెస్సేజ్ రావడం చూసి భయపడి అతనికి కాల్ చేస్తే ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. అతడి స్నేహితుడికి ఫోన్ చేయగా.. రాహుల్ గురించి తెలుసుకోవడానికి వెళ్ళాడు. రాహుల్ ఎక్కడ ఉన్నాడని మరొక విద్యార్థిని అడిగాడు వెంటనే కాల్ డిస్‌కనెక్ట్ చేశాడు. 10 నిమిషాల తర్వాత, నాకు తిరిగి ఫోన్ చేసి నా కొడుకును ఆసుపత్రికి తీసుకెళ్తున్నానని చెప్పాడని ఆమె తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం ఇన్‌స్టిట్యూట్‌కి చేరుకోగా, తన కొడుకు మరణ వార్త తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ ఆరు నెలలుగా క్లాసులకు హాజరుకావడం లేదని ఐఐఐటీ నుంచి మాకు సమాచారం రాలేదన్నారు. రాహుల్ గతేడాది ఏఇఇ మెయిన్స్ పరీక్షలో ఇచిూ విభాగంలో ఆలిండియా 52 ర్యాంక్‌ను సాధించాడు. చెవిటి, మూగ అయినప్పటికీ చదువులో చురుకుగా ఉండేవాడు. తరచుగా వీడియో కాల్స్ ద్వారా తన తల్లితో మాట్లాడేవాడని పోలీసులు తెలిపారు.శనివారం రాత్రి ఓ విద్యార్థి బిల్డింగ్ మీద నుంచి దూకి ఆత్మహత్య చేసుకోగా.. ఆదివారం మరో విద్యార్థి ప్రాణాలు విడిచాడు. మరో బీటెక్ ఫస్టియర్ విద్యార్థి కార్డియాక్ అరెస్ట్ కావడంతో చనిపోయాడు. గంటల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు చనిపోవడంతో అలహాబాద్ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో తీవ్ర విషాదం నెలకొంది. .

# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న పాస్టర్ వీడియో

విజయవాడ, రాజమండ్రి, మార్చి 31

పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి రాజమండ్రికి బైకు మీద వస్తున్న ఆయనను ఎవరో దారుణంగా హత్య చేశారని, ఆయన ఒంటిపై గాయాలు కూడా ఉన్నాయంటూ గత ఐదు రోజులుగా రాష్ట్రంలో ఉద్యమం లాంటిది జరిగింది. హత్య చేసిన వారిని అరెస్ట్ చేయాలని పాస్టర్ సంఘాలు, క్రైస్తవ సంఘాలు ఆందోళన చేయడంతో ఏపీ ప్రభుత్వం సైతం విచారణకు ఆదేశించడం తెలిసిందే. అయితే పాస్టర్ ప్రవీణ్ పగడాలకు సంబంధించింది అంటూ ఓ వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.సోమవారం రాత్రి ఆయన వైన్స్ షాపులో మద్యం కొనుగోలు చేశారంటూ వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. మద్యం మత్తులోనే వాహనం నడపడంతో రోడ్డు ప్రమాదానికి గురై ప్రవీణ్ పగడాల చనిపోయి ఉంటారని కొత్త ట్విస్ట్ తెరమీదకు వచ్చింది. వైన్స్ షాపులో మద్యం కొన్న వ్యక్తి ఎవరనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. మద్యం కొన్న తరువాత ఆయన నిజంగానే సేవించారా, మద్యం సేవించి బైకు నడిపారా అనే దానిపై స్పష్టత లేదు. ఈ వైరల్ వీడియోపై పోలీసులు, అధికారులుగానీ ఎవరూ స్పందించలేదు.ప్రవీణ్ పగడాల హైదరాబాద్ నుంచి మార్చి 24న ఉదయం బుల్లెట్‌పై బయలుదేరారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ మండలం కొంతమూరు రహదారిలో గాయాలతో ఆయన డెడ్ బాడీ కనిపించింది. అప్పటివరకూ ప్రతి మూమెంట్‌ను పోలీసులు ట్రాక్ చేసే పనిలో పడ్డారు. కీసర–పొట్టిపాడు మధ్య విజయవాడలో పాస్టర్ ప్రవీణ్ ఎక్కడ స్టేం చేశారు, 24వ తేదీ రాత్రి 11 గంటల నుంచి 11:42 గంటల మధ్య ఏం జరిగింది, ఆయన ఎవరెవరినీ కలిశారనే దానిపై పోలీసులు పరిశీలిస్తున్నారు.పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమా నాస్పద మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించి విచారణ చేపట్టాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు ఆదేశాలు జారీ చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత సైతం పోలీసులను విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్ చేయాలని ఆదేశించారు. దాంతో తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆఫీసు ప్రవీణ్ పగడాల మృతి కేసును సీరియస్ గా తీసుకుని దర్యాప్తు చేస్తోంది. ఘటన జరిగిన సమయంగా భావిస్తున్న టైంలో అటువైపు నుంచి వెళ్తున్న వాహనాల వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. చివరి మూడు, నాలుగు గంటలు ప్రవీణ్ ఏం చేశారు. ఎవరిని కలిశారు, ఏమైనా గొడవ జరిగిందా అనే కోణాల్లో దర్యాప్తు జరుగుతోంది.పాస్టర్ ప్రవీణ్ ది కచ్చితంగా హత్యేనని ఆయన చనిపోయారని పోలీసులు నిర్ధారించిన సమయం తరువాత సైతం ఆయన ఫోన్ నుంచి మెస్సేజ్ లు ఎలా వెళ్లాయని తోటి పాస్టర్లు ప్రశ్నిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసును సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్లు వస్తున్నాయి.ప్రవీణ్ పగడాల మరణం అనుమానాస్పద మృతి కాదని, ముమ్మాటికీ హత్యేనని తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ ఇటీవల ఆరోపించారు. తెలుగు రాష్ట్రాల్లో పాస్టర్లు ప్రవీణ్ పగడాల ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజలు చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు:

వేములవాడ

దాదాపు ఒక కోటి 36 లక్షల నిధులతో వీధి విక్రయ మార్కెట్ జోన్ సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలకు భూమి పూజ.

హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రజలు చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు.

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు.

ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం

## ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

కామారెడ్డిరౌంట్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలురాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలిఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలిబీసీల బిల్లులను కేంద్రం ఆమోదించేలా బీజేపీ ఒత్తిడి తేవాలి.కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందికాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి ఓసీల జనాభాను పెంచారు.గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలి.డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదు,ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది.ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదు,కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందికానీ మా పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసింది.పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశాంకులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారు.కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నాంబీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చాము.బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందిఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవీ ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదు.మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ చేశారు.

# ముంబైకి కొడాలి నాని...

ముంబై, మార్చి 31

కొడాలి నానికి ఏమైంది? మొదట్లో గ్యాస్ట్రిక్ ప్రాబ్లమ్ అన్నారు. ఆ తర్వాత హార్ట్ ఇష్యూ అని చెప్పారు. గుండెలో 4 వాల్వ్‌లు ఉంటే అందులో? 3 నాళాలు పూడుకుపోయాయని తెలిపారు. హైదరాబాద్ ఎఐజి హాస్పిటల్‌లో కొన్నిరోజులుగా చికిత్స పొందుతున్నారు. టీడీపీ శ్రేణులు మాత్రం రెడ్ బుక్ భయంతో కొడాలి డ్రామాలు ఆడుతున్నారని అంటున్నారు. స్వయంగా మంత్రి నారా లోకేశ్ సైతం రెడ్ బుక్ గుర్తుకొచ్చి కొందరికి హార్ట్ ప్రాబ్లమ్‌లు వస్తున్నాయంటూ పబ్లిక్‌గానే సెటైర్లు వేశారు. ఇప్పటికే వల్లభనేని వంశీ, పోసాని కృష్ణమురళి, బోరుగడ్డ అనిల్ తదితరులను లోపలేశారు. గత ప్రభుత్వ హయాంలో ఓవరాక్షన్ చేసిన వైసీపీ నాయకులందరితో ఊచలు లెక్కబెట్టించడం ఖాయమని లోకేశ్ కన్ఫామ్‌గా చెబుతున్నారు. వంశీ, పోసాని తర్వాత నెక్స్ట్ జైలు కెళ్లేది కొడాలినే అంటూ తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు. సరిగ్గా ఇదే సమయంలో.. కొడాలి నాని అనారోగ్యంతో హాస్పిటల్‌లో అడ్మిట్ కావడంతో ఆయన హెల్త్ ఇష్యూ పొలిటికల్ టర్న్ తీసుకుంది.అయితే, రెడ్ బుక్ ఎఫెక్ట్ వల్లనో, హెల్త్ ప్రాబ్లమ్‌తోనో కారణం ఏదైనా.. కొడాలి నాని హెల్త్ కండీషన్ కాస్త సీరియస్‌గానే ఉందట. నానికి హార్ట్ స్ట్రోక్ వచ్చిందని బయట విపరీతంగా ప్రచారం జరుగుతోంది. రెడ్‌బుక్కే ఆయన గుండెపోటుకు కారణమని టీడీపీ అంటోంది. అయితే, స్ట్రోక్ రాలేదని వైసీపీ చెబుతోంది. ఆరోగ్యం బాగాలేకపోతే హైదరాబాద్, ఎఐజి హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారని.. డాక్టర్లు టెస్టులు అన్నీ చేస్తే గుండెలో మూడు వాల్వ్‌లు మూసుకుపోయాయని చెప్పారట. ప్రాబ్లమ్ క్రిటికలే అని.. మెరుగైన ట్రీట్‌మెంట్ అవసరమని తెలుస్తోంది. చికిత్స కోసం నానిని ఏకంగా ముంబైకి తీసుకెళ్తారనేది లేటెస్ట్ అప్‌డేట్. స్టంట్ లేదా బైపాస్ సర్జరీ చేస్తారట.హైదరాబాద్‌లోకే ప్రస్తుతం టాప్ హాస్పిటల్ ఎఐజి. అక్కడ లేని ట్రీట్‌మెంట్.. ముంబైలో ఉంటుందా? అంటే ఉంటుందట. కొడాలిని మెరుగైన చికిత్స కోసం ముంబైలోని ఏసియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అందుకోసం కుటుంబసభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు.డాక్టర్ పాండా. ఇండియాలోకే ఫేమస్ హార్ట్ స్పెషలిస్ట్. ఆయనే కొడాలి నానికి హార్ట్ సర్జరీ చేయబోతున్నారని తెలుస్తోంది. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, లాలూ ప్రసాద్ యాదవ్‌కి బైపాస్ సర్జరీ చేశారు ఆయన. రఘురామకృష్ణంరాజు. కొనకళ్ల నారాయణకు బైపాస్ చేసింది కూడా డాక్టర్ పాండానే. అందుకే, ఆ టాప్ డాక్టర్ దగ్గరే కొడాలి నాని సైతం సర్జరీ చేయించుకుంటారట. ఆయన కోసం కొడాలిని ముంబై షిఫ్ట్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ



వారంలోనే నాని గుండెకు బైపాస్ సర్జరీ జరిగనుందని చెబుతున్నారుకొడాలి నాని త్వరగా కోలుకోవాలని వైసీపీతో పాటు టీడీపీ నేతలూ కోరుకుంటున్నారు. తమ పార్టీ ఫైర్‌బ్రాండ్ లీడర్ క్షేమంగా ఉండాలని వైసీపీ శ్రేణులు ప్రార్ధనలు చేస్తున్నారు. సర్జరీ చేయించుకున్నంత మాత్రానా కొడాలిని వదిలిపెట్టేది లేదని.. ఎంత త్వరగా తిరిగివస్తే.. అంత తొందరగా నానిని అరెస్ట్ చేసి లోపలేయాలని టీడీపీ వర్గాలు పంతంతో ఉన్నాయి. గతంలో అచ్చెన్నాయుడుకి సర్జరీ అయ్యాక కూడా జైల్లో పెట్టిన ఘటనను గుర్తు చేస్తున్నారు. కొడాలికి కూడా అదే గతి పడుతుందని పోల్చి చెబుతున్నారు. చూడాలి మరి..

# కెనడా - ఒంటారియో తెలుగు ఫౌండేషన్ టొరంటో లో ఘనంగా ఉగాది వేడుకలు.










(కెనడా నుండి ప్రత్యేక ప్రతినిధి, మార్చి 31):

కెనడా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యం లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు టొరంటో లోని జేసీఆర్ ఆడిటోరియం అజాక్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు వెయ్యికి పైగా తెలుగు కమ్యూనిటీ బంధుమిత్ర పరివారం ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ ఉగాది వేడుకలు సమన్వయకర్తలు ప్రవీణ్ నీల, చంద్ర చల్లా ముఖ్య వ్యాఖ్యాతలుగా ప్రారంభించగా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మహిళా సమన్వయకర్తలు- వరలక్ష్మి గంధం, ఝాన్సీ బదాపురి, గీత రెడ్డిచెర్ల, శ్రీదేవి నీల, శిరీష ఘట్టి, లావణ్య ఆలూరి, ఆకర్ష కస్తూరి జ్యోతి ప్రజ్వలనతో ఉగాది ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అనంతరం కిషోర్ శర్మ గారిచే పంచాంగ శ్రవణం నిర్వహించారు. తదుపరి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రీజినల్ కౌన్సిల్ ఫర్ విట్బీ - స్టీవ్ యమాడ మరియు మలీహా షాహిద్ హాజరయ్యారు. ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ప్రత్యేక సందేశంతో తెలుగు ప్రజలందరికి విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ. ఒంటారియో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేస్తున్న సంస్థని కొనియాడారు.

భారతదేశ సంస్కృతి సంప్రదాయాలు ను భవిష్యత్ తరాలకు అందించాలనే ఆశయంతో ప్రవీణ్ నీల రచనా దర్శకత్వంలో, ప్రసాద్ ఘట్టి సాంకేతిక నైపుణ్యం తో పిల్లలందరూ ప్రదర్శించిన "లిభక్త ప్రహ్లాదలి" పౌరాణిక దృశ్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల మన్ననలు పొందింది.

ఈ వేడుకల నిర్వహణకు చేయూతసాయం సమకూర్చిన - గెట్ హోమ్ రియాల్టీ (రఘు జూలూరి, రమేష్ గొల్లు, ఆనంద్ పేరిచర్ల), రామ్ జిన్నాల, సుష్మ వరదరాజన్, కల్పేష్ పటేల్, కృష్ణ కుమారి కోటేరు, జోయెల్ ప్రకాష్, పుష్పిందర్ గిల్, చంద్ర యార్లగడ్డ, రవికిరణ్ ఇప్పిలి, శాయంతన్ మహేషన్, డా" సౌజన్య కాసుల, మురళి కృష్ణ రాతేపల్లి, అబ్దేల్ బెనుటాఫ్, భరత్ కుమార్ సత్తి, తెలుగు ఫుడ్స్, హైదరాబాద్ హౌస్, మధురం, ఇంద్రప్రస్థ రెస్టారెంట్, రేడియో భాగస్వామి-మార్నింగ్ రాగ సభ్యులు సంకీర్తన, షాజన్ లను కెనడా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సమన్వయకర్తలు కలిసి శాలువాలతో సత్కరించి ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మొమెంటోలను బహుకరించారు.

ఈ వేడుకల సందర్భంగా స్థానిక వర్తకులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన విక్రేత కేంద్రాలు కూడా ప్రేక్షకులను ఆకర్షించాయి. ఉగాది ఉత్సవాలను సాంస్కృతిక కార్యక్రమ సమన్వయకర్తలు ప్రవీణ్, వరలక్ష్మి, ఝాన్సీ ల సహకారంతో చంద్ర చల్లా మరియు దినేష్ అయిదు గంటల పాటు వ్యాఖ్యానం చేసి ప్రేక్షకులను అలరించారు.

ఈ కార్యక్రమంలో కెనడా - ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సమన్వయకర్తలు శ్రీని ఇజ్జాడ, ప్రసాద్ ఘట్టి, చంద్ర చల్లా, దీప- నవీన్ సూదిరెడ్డి, మురళి రెడ్డిచెర్ల, వరలక్ష్మి గంధం, మంజూష చేబ్రోలు, భరత్ వేంకటాద్రి, ఝాన్సీ బదాపురి, మహీధర్ ఆలూరి, కళ్యాణ్ కస్తూరి, ప్రవీణ్ నీల మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

సమన్వయకర్తలు ప్రవీణ్, చంద్ర కృతజ్ఞతా వందన సమర్పణతో ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సభ్యులకు, దాతలకు, భాగస్వామ్యులకు మరియు ఆదరిస్తున్న వారందరికీ ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సంస్థ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. అలాగే ఎంతో విలువైన సమయాన్ని కేటాయించి ఈ స్వచ్ఛంద సంస్థ అభివృద్ధి కి సహకరించిన వాలంటీర్లు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ఉగాది వేడుకలను ఘనంగా ముగించారు.

ప్రవీణ్ నీల గారు మాట్లాడుతూ టొరంటో లో చలి వాతావరణం లో కూడా వెయ్యికి పైగా తెలుగు వారు పాల్గొనడం శ్లాఘనీయమే అన్నారు. అయిదుగంటల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ఉచితంగా రుచికరమైన తెలుగింటి భోజనం, ఉగాది పచ్చడి, తినుబండారాలు, తేనీరు ఏర్పాటు చేశారు.

ఏ దేశ మేగినా, ఎందుకాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలుపురా నీ జాతి నిండు గౌరవము అన్న విధంగా ఉగాది వేడుక కెనడా టొరంటో లో ఘనంగా నిర్వహించారు.

# ఎంపీ వద్దిరాజుకు టీడబ్ల్యూజేఎఫ్ సన్మానం

**- రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వేపాస్ లపై స్పందించినందుకు కృతజ్ఞతలు**

**-రైల్వేమంత్రిని ఒప్పించి పాస్ లు పునరుద్ధరించేలా కృషి చేస్తానని ఎంపీ హామీ**

**- జర్నలిస్టులందరి సమస్యపై వినతి ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ కూ ఎంపీ అభినందనలు**



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మార్చి 31:


తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ విజ్ఞప్తిని పార్లమెంటులో ప్రస్తావించినందుకు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. ఖమ్మంలోని ఎంపీ స్వగృహంలో సోమవారం ఆయన్ను కలిసి కృతజ్ఞత పూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. రాజ్యసభలో ప్రస్తావించడంతో పాటు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేయటంపై ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల విషయంలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ రవిచంద్ర హామీ ఇచ్చారు. తన విజ్ఞప్తి పై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఇప్పటికే రైల్వే టికెట్లలో ప్రజలందరికీ భారీ రాయితీలు ఉన్నాయని రైల్వే మంత్రి ప్రస్తావించినట్లు చెప్పారు. అయినా ఆ ఉన్న టికెట్లపై జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీని పునరుద్ధరించాల్సిందేనని తాను కోరినట్లు ఎంపీ తెలిపారు. అవసరమైతే ఈ విషయంలో మిగతా ఎంపీలతో కలసి సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా 25 వేల మందికి పైగా జర్నలిస్టులు, దేశవ్యాప్తంగా లక్షల్లో ఉన్న జర్నలిస్టులు ఈ రైల్వే రాయితీని కోవిడ్ అప్పటి నుంచి కోల్పోతున్నారని తాను రాజ్యసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఇచ్చిన వినతినే ప్రస్తావించానని, రైల్వే పాస్ లను పునరుద్ధరించాల్సిందేనని కోరినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చినందుకు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీని ఎంపీ అభినందించారు. ఎంపీని కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస్, వెగినాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దుబ్బాకుల శ్రీను, కానంగి భిక్షం తదితరులు ఉన్నారు.

# తహసిల్ మస్జిద్ దగ్గరలోని షాహి ఈద్గా వద్ద ప్రార్ధనలు(నమాజ్)

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 31: సోమవారం కామారెడ్డి పట్టణంలోని తైసిల్ మస్జిద్ దగ్గరలోని షాహి ఈద్గా వద్ద రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు(నమాజ్) లో పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వారి కుటుంబ సభ్యులు,

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,ముస్లింల పర్వదినం రంజాన్ అన్నారు .

ప్రపంచవ్యాప్తంగా రంజాన్ సంబరాలు పేదలు ధనవంతులు అన్న సంబంధం లేకుండా అందరూ కలిసి కొత్త బట్టలు ధరించి విందులు, చేసుకుంటారని తెలిపారు.దేశంలోని ప్రముఖ మసీదుల్లో ప్రార్ధనలు చేసుకొని ఉపవాసాలు ముగిస్తున్న ముస్లింలు భక్తిప్రపత్తులతో పండగ జరుపుకుంటున్నారు.ప్రతి పండుగ వెనుకా పరమార్ధం ఉంటుంది. చెడుపై మంచి సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం, చరిత్ర గతి మార్చిన వీరులను స్మరించుకోవడం పర్వదినాల్లో సర్వసామాన్య అంశం. వీటితో పాటు మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగలో రంజాన్ ఒకటి. ముస్లింలకు అతి పెద్ద పండగ ఇది. ఇస్లాం ధర్మానికి మూలమైన ఖురాన్ రంజాన్ నెలలో అవతరించింది. ఈ పండుగ వెనక మానసిక, శారీరక వికాసం వంటి మరెన్నో ఎన్నో విశేషాలు కూడా ఉన్నాయి. నెలవంక దర్శనంతో మొదలై, మళ్లీ నెలవంక దర్శనంతోనే ముగిసే ఈ పర్వదినం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో అందరు కలిసిమెలిసి ఉండాలని అల్లాని కోరుకున్నాను అన్నారు. మన



సమాజంలో సామరస్యం,కరుణ యొక్క స్ఫూర్తిని పెంపొందించాలని కోరుకుంటున్నాను.ప్రతి ఒక్కరికీ అద్భుతమైన ఆరోగ్యం, శ్రేయస్సు కోసం నేను ప్రార్థిస్తున్నాను అన్నారు. నా తరపు నుండి అందరికీ ఈద్ ముబారక్! అని తెలిపారు.అలాగే ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ ప్రభుత్వ అధికారులు షబ్బీర్ అలీ ని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగ ఉగాది ఉత్సవ వేడుకలు ...పలువురికి ఉగాది పురస్కారాలు అందజేత

మందమర్రి టౌన్, మార్చి 31(భారత శక్తి)

శ్రీ విశ్వ వసు నామ ఉగాది పండుగను పురస్కరించుకొని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శిఖర ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది ఉత్సవం వేడుకల్ని పట్టణంలోని శ్రీ మంజునాథ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ జిల్లా అధికారి వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ పూజారి డింగరి కృష్ణ చైతన్య పంచాంగ శ్రవణం వినిపించారు అనంతరం ప్రముఖ కర్త రచయిత్రి శ్రీమతి దరిపెల్లి స్వరూప, డాక్టర్ సుమన చైతన్య అల్లాడి శ్రీనివాస్ లు ఉగాది సందర్భంగా తమ కవిత్వాలను వినిపించారు. బీసీ అధికారి పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ ఉగాది పండుగను పురస్కరించుకొని ప్రతి ఏటా పది మంది నిష్ణార్తులైన వారిని గుర్తించి సత్కరించి ఉగాది పురస్కారం అందజేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఐ. ఎన్. టి.యు. సి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య మాట్లాడుతూ శ్రీ విశ్వ వసు నామ ఉగాది సందర్భంగా అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతుగా చేయూత నందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి కళాకారులు బొడ్డుపల్లి అమూల్య, ఎనగందుల రూప, పూసాల వృంద, ఆయాన్, రోళ్ళ శ్రీముఖి, ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. అనంతరం ఉగాది పురస్కారం 2025 అవార్డులను అతిధుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమానికి శిఖర ఆర్ట్స్ అధినేత అంతడుపుల నాగరాజు అధ్యక్షత వహించగా ఉప్పులేటి నరేష్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉగాది పురస్కార గ్రహీతలు వీరే మామిడిపల్లి బాపయ్య (మాజీ సర్పంచ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు)దేవి భూమయ్య (ఐఎన్టియుసి



ఏరియా ఉపాధ్యక్షులు) దాగం మల్లేష్ (ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ) పోలు శ్రీనివాస్ (జేఏసీ కన్వీనర్ కరస్పాండెంట్ ) పిల్లి రవి (మేనేజింగ్ డైరెక్టర్) అల్లాడి శ్రీనివాస్ (ప్రముఖ రచయిత), గాండ్ల సంజీవ్ (ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్, సీనియర్ పాత్రికేయులు) లయన్ మద్ది వేణుగోపాల్ (సామాజిక సేవకులు) దేవర వినోద్ (ఆధ్యాత్మికత సామాజిక సేవకులు) సెగ్గం రాజలింగు (శ్రీ మంజునాథ గార్డెన్స్ అధినేత ) రేగుంట చంద్రకళ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్.ఐ శివనీతి రాజశేఖర్, అదనపు ఎస్.ఐ నూనె శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ నెరువట్ల రాజలింగు, సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ రేగుంట చంద్రశేఖర్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సకినాల శంకర్, సీనియర్ కళాకారులు సాదనవేణి ప్రభాకర్, ఎగ్గేటి రాజేశ్వర్ రావు, రాకం సంతోష్, ఉప్పులేటి గోపిక, అంతర్పుల మధు, సమిండ్ల లక్ష్మి, తోకల నిరోష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 11న ఒంటిమిట్టలో శ్రీ సీతారాముల కల్యాణానికి విస్తృత ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

-ఏప్రిల్ 5వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వారి బ్రహ్మోత్సవాలు

కడప, మార్చి 31(భారత శక్తి) : అత్యంత చారిత్రాత్మక ప్రాశస్త్యం ఉన్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం ఒంటిమిట్ట టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని పరిపాలన భవన సమావేశ మందిరంలో ఎస్పీ అశోక్ కుమార్, టీటీడీ జెఈఓ వీరబ్రహ్మం, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా అధికారులు, టీటీడీ అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 5వ వ తేదీ నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నాయన్నారు. అందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు.

ముఖ్యంగా ఏప్రిల్ 11వ తేదీన జరిగే సీతారాములవారి కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఆ మేరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు. రాములవారి కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు కళ్యాణవేదిక ముందు ఏర్పాటు చేసిన ఒక్కో గ్యాలరీకి ఒకరిని ఇంఛార్జిగా నియమిస్తామన్నారు. ఎక్కడా కూడా జనం తొక్కిసలాట జరుగకుండా అధికారులు, పోలీస్ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రసాదం కౌంటర్ల వద్ద ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతిఒక్కరికీ తాగునీరు, అన్న ప్రసాదం కొరత లేకుండా అందేలా చూడాలన్నారు.

అలాగే కడప, రాజంపేట వైపు నుంచే ఆర్టీసీ బస్సులకు పార్కింగ్, అలాగే ఇతర జిల్లాలనుంచి ఎన్ని బస్సులు వస్తున్నాయో తెలుసుకుని పక్కాగా ప్లాన్ రూపొందించుకుని పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఒకవేళ పార్కింగ్ దూరంగా ఉంటే అక్కడి నుంచి కళ్యాణవేదిక వద్దకు భక్తులను తీసుకువచ్చేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేయాలని టిటిడి జెఈవో కు తెలిపారు. వాహనాల పార్కింగ్ వద్ద టోయింగ్ వాహనాలను సిద్ధంగా ఉంచాలని సంభందిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ప్రత్యేక విద్యుత్ దీప అలంకరణతో అర్చిలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు కావాల్సిన అన్ని రకాల మౌలిక, కనీస వసతులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలన్నారు. భద్రతా ఏర్పాట్లు, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, తాగునీరు, భక్తులకు అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు ఏర్పాటు, కంట్రోల్ రూం ఏర్పాటు, సీసీ కెమెరాలు, విద్యుత్, అగ్నిమాపక వాహనాలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, 108 వాహనాలు, అత్యవసర మందులు, వైద్య ఆరోగ్య సిబ్బంది, తాత్కాలిక మెడికల్ క్యాంపులు, అక్కడక్కడ హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు మొదలైన అన్ని అంశాలను ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాటు చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

రాత్రి వేళలో కల్యాణోత్సవం చేస్తున్నందున విద్యుత్ దీపాలంకరణ తో పాటు అత్యంత పటిష్ట చర్యలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా విద్యుదీకరణ, తోరణాలు, పుష్పాలంకరణ, స్వాగత ఆర్చిలు, ఎల్ఇడి బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ టిటిడి అధికారులు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని.. ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా ఈ ఏడాది కూడా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి విజిలెన్స్ మరియు సెక్యూరిటీ అధికారులు సంపూర్ణ సహకారాలు అందించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రత్యేక టీములను ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్కింగ్ ప్రదేశాల వద్ద ప్రత్యేక పోలీసు భద్రతా సిబ్బందిని నియమిస్తున్నామన్నారు. వాహనల ద్వారా వచ్చే భక్తులకు, బస్సుల ద్వారా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపట్టామన్నారు.

టీటీడీ జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమిష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్యాలరీ వద్ద శ్రీవారి సేవకులను నియమిస్తామన్నారు. గతంలో నిర్వహించిన శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాల అనుభవాలను గుర్తుంచుకొని ఎక్కడా, ఎలాంటి చిన్న పొరపాటుకు కూడా అవకాశం లేకుండా ఈ ఏడాది కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసేందుకు టిటిడి తరపున సంపూర్ణ సహకారాలు అందిస్తామన్నారు.

::బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలు..::

ఏప్రిల్ 5వ తేదీ బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంభమవుతాయని, 6వ తేదీ శ్రీరామనవమి రోజున మొదటి రోజు ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాల ప్రారంభం, పోతన జయంతి, కవి సమ్మేళనం, సాయంత్రం శేష వాహన అలంకారం కార్యక్రమాలు జరుగుతాయి. ఏప్రిల్ 7వ తేదీ వేణు గానాలంకారం, హంస వాహనం, ఏప్రిల్ 8వ తేదీ వటపత్ర శాయి అలంకారం, సింహ వాహనం, 9వ తేదీ నవనీత కృష్ణాలంకారం, హనుమత్సేవ. 10వ తేదీ మోహినీ అలంకారం, గరుడసేవ 11వ తేదీ శివదనుర్భంగాలంకారం, సాయంత్రం సీతారాముల కల్యాణాన్ని, గరుడ వాహన సేవలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య పట్టు వస్త్రాలు సమర్పిస్థారని సమాచారం. 12న రథారోహణం, రథోత్సవము, ఏప్రిల్ 13న కాళీయమర్ధనాలంకారం, అశ్వవాహనం. 14వ తేదీన చక్రస్నానము, మహాపూర్ణాహుతి, ధ్వజావారోహణం, 15న పుష్పయాగము జరుగనుంది.

::ఆలయ దర్శనం, కళ్యాణ వేదిక పరిశీలన ::

అంతకు మునుపు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తితిదే అధికారులు, జిల్లా అధికారులతో కలిసి.. ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అధికారులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి.. ప్రత్యేక పూజలు నిర్వహించి.. తీర్థప్రసాదాలు అందజేశారు.

అనంతరం దేవస్థానం సమీపంలోని శ్రీకోదండరామ స్వామి కల్యాణ వేదికను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అపరిశీలించి కల్యాణ వేదిక, గ్యాలరీలు, రోడ్లు, బారికేడ్లు, పార్కింగ్, విద్యుత్, ఇతర క్లినింగ్ వంటి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, టిటిడి డిప్యూటీ ఈవో నగేష్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా ఫైర్ అధికారి ధర్మారావు, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, సిపివో వెంకటరావు, డీపీఓ, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎస్పిడిసిఎల్ ఎస్ఈ రమణయ్య, డిటిసి, ఆర్టీసీ అధికారులు, టిటిడి, ఈ%డ%పీఆర్ పిఆర్వోలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉపాధి కల్పన అధికారి పై చీటింగ్ కేసు నమోదు.

మంచిర్యాల, మార్చి 31(భారత శక్తి): మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి పై చీటింగ్ కేస్ నవోదు అయ్యింది.మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన ఆర్ టి ఐ కార్యకర్త నోముల రాజేందర్ గౌడ్ 2024 ఏప్రిల్ 10న మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి కి ఔట్ సోర్సింగ్ వివరాలు కావాలని ఆర్ టి ఐ 2005 చట్టం ద్వారా దరఖాస్తు చేశారు ,దానికి జిల్లా అధికారి 2024 మే 7న రూ.25085/- చెల్లిస్తేనే సమాచారం ఇస్తాను అని లేఖ పంపించారు. దానికి గాను అదే నెలలో 25085/- డి డి నెంబర్. 069216 ద్వారా చెల్లించారు.అయిన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చెయ్యడం, కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం తో పలు మార్లు జిల్లా కలెక్టర్కు పిర్యాదు చేసిన పట్టించులేదు.కోర్టును ఆశ్రయించడం తో వెంటనే చీటింగ్ కేసు నమోదు చెయ్యాలని సూచించడం తో మంచిర్యాల పోలీసులు 2025 మార్చి 29న చీటింగ్ కేస్ నమోదు చేశారు.

# చెత్త.. సంపదనిస్తోంది

రేగొండ(భూపాలపల్లి జిల్లా): ఉమ్మడి జిల్లాలో పట్టణాలు, గ్రామాల్లో తడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారు చేసేందుకు నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా ఉండగా.. రేగొండ మండలం రంగయ్యపల్లిలో మాత్రం చక్కగా ఎరువు తయారీ చేస్తున్నారు. ఓ మహిళా కార్యదర్శి కృషితో ఈ గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. పంచాయతీ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలకు ఎరువు అవసరాలు తీరడంతో పాటు ఆదాయం సమకూరుతోంది. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి 2022లో జీవిత అనే మహిళా కార్యదర్శి బదిలీపై వచ్చారు. గ్రామంలో అప్పటికే నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ నిరుపయోగంగా ఉంది. గతంలో జనగామలో ఉన్నప్పుడు అక్కడ వర్మీ కంపోస్టు తయారీపై కొంత అవగాహన కల్పించారు.. రేగొండ మండలంలోనూ జిల్లా అధికారులు శిక్షణ ఇచ్చారు. దీంతో ఆమె గ్రామంలో పంచాయతీకి సిబ్బంది నేర్పించారు. ప్రజలకు కూడా ట్రాక్టర్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని అవగాహన కల్పించారు.

క్రమంగా మార్పుతెస్తూ..

మొదట్లో కొంత మంది మాత్రమే ముందుకు రాగా, క్రమంగా మార్పు వచ్చింది. పంచాయతీ సిబ్బంది కూడా ముందు కాస్త ఇబ్బంది పడినా.. ఇప్పుడు చక్కగా తయారు చేస్తున్నారు. చెత్తలో ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలను వేరు చేసి కూడా అమ్ముతున్నారు. ఇలా ప్లాస్టిక్, గాజు సీసాలతో ఇప్పటివరకు సుమారు రూ.4500 డబ్బులు వచ్చాయి.

తడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్లో ప్రత్యేకంగా తయారు చేసిన ఓ సెల్ఫ్లో వేసి వాటికి కొన్ని వానపాములు కలిపి సుమారు 45 నుంచి 60 రోజుల వరకు నీళ్లు చల్లుతారు.

# మంచిర్యాల కార్పొరేషన్ బడ్జెట్ రూ. 66.33 కోట్లు

మంచిర్యాలటౌన్, మార్చి 31 : 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ను రూ. 66.33 కోట్లుగా రూపొందించారు. ఆదాయం రాబడి, ఖర్చులను సమానంగా చూపించారు. కార్పొరేషన్ స్పెషలాఫీసర్, కలెక్టర్ కుమార్దీపక్, కార్పొరేషన్ కమిషనర్ తౌటం శివాజీ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను ఆమోదించారు.

అనంతరం బడ్జెట్ వివరాలను డీఎంఏ కార్యాలయానికి పంపించారు. కార్పొరేషన్కు ఆదాయ వనరుల్లో పన్నుల రూపేణా రూ. 2073.7 లక్షలు, అసైన్డ్ రెవెన్యూ రూపేణా రూ. 452 లక్షలు, రెంటల్ ఆదాయం రూ. 370.95 లక్షలు, పబ్లిక్హెల్త్, శానిటేషన్ విభాగంనుంచి రూ. 172 లక్షలు, టౌన్ప్లానింట్ విభాగం నుంచి 1244.80 లక్షలు, ఇంజినీరింగ్ విభాగంనుంచి రూ. 362 లక్షలు, గ్రాంట్లలో నాన్ప్లాన్ గ్రాంట్ల కింద రూ. 1123.72 లక్షలు, ప్లాన్ గ్రాంట్ల కింద రూ. 100 లక్షలు, ఇతర గ్రాంట్ల నుంచి రూ. 627.50 లక్షలు వస్తాయని అంచనాలు తయారు చేశారు.

ఖర్చులకు సంబంధించిన పద్దుల్లో అధికారులు, సిబ్బంది జీతాలకు రూ. 1585.8 లక్షలు, పారిశుధ్యనిర్వహణకు రూ. 716.2లక్షలు, విద్యుత్ చార్జీలకు రూ. 62 లక్షలు, పదిశాతం గ్రీన్ బడ్జెట్కు రూ. 467.56 లక్షలు, ఇంజినీరింగ్ విభాగానికి రూ. 756.45 లక్షలు, జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి రూ. 304.85 లక్షలు, టౌన్ప్లానింగ్ విభాగానికి రూ. 30 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ ఎక్స్పెండిచర్ రూ. 250.93 లక్షలు, పబ్లిక్ ఎమినిటీస్ ఖర్చు రూ. 30.30 లక్షలు, వార్డుల వారీగా పనులు చేపట్టడం కోసం రూ. 471.56 లక్షలు, రుణాలు, డిపాజిట్లకు రూ. 36 లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్టుఫండ్స్ రూ. 1921.22 లక్షలు కలిపి మొత్తం రూ. 66.33 కోట్లు ఖర్చు అవుతాయని బడ్జెట్ అంచనాల్లో చూపించారు.

# జన్మభూమి పథకమే జంక్షన్కు పేరయింది

శివనగర్: ముప్పై సంవత్సరాల క్రితం వరంగల్ ఫోర్టు రోడ్డు ముళ్లచెట్లు, నీటి గుంతలతో ఎగుడుదిగుడుగా మట్టికొట్టుకుపోయి ఉండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1995లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల భాగస్వామ్యంతో కూడిన జన్మభూమి పథకం తెచ్చారు. రహదారుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన ఈ పథకం ఈ ప్రాంత రూపురేఖలను మార్చింది. అప్పటి తెదేపా కార్పొరేషన్ ఫ్లోర్లీడర్ కక్కె సారయ్య, ఆ ప్రాంత తెదేపా కార్పొరేటర్ మార్గం నాగేశ్వర్రావు ఈ పథకం కింద సీసీ రోడ్డు నిర్మించారు. ఆ తర్వాత కాశీకుంట, కరీమాబాద్, సాకరాశికుంట, ఏకశిలానగర్ ప్రాంతాలకు ఆ జన్మభూమి రోడ్డు నేడు జన్మభూమి జంక్షన్గా మారింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఆసుపత్రులు, విలాసవంతమైన భవనాలతో సుమారు 20 వేల జనాభాతో ఇప్పుడు అది వ్యాపార కేంద్రమైంది.




# తొలి గంట.. వైద్యానికి తంటా

మహబూబాబాద్: ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా 759.24 కి.మీ. పొడవున జాతీయ రహదారులు విస్తరించి ఉన్నాయి. ఎక్కడ ప్రమాదం జరిగినా ట్రామా సేవలకు ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాల్సిందే. జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాల్లోని ఆసుపత్రుల్లో ఆ సేవలు లేవు. ఎంజీఎం రావాలంటే నాలుగు జిల్లాల వారు 60 నుంచి 90 కి.మీ ప్రయాణం చేయాలి.. జనగామ జిల్లావారు కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో హైదరాబాద్ వెళ్తున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ, కురవి ప్రాంతాల్లోని వారు ఖమ్మం వెళు తున్నారు. క్షతగాత్రులను కిలోమీటర్ల దూరంలోని ఆసుపత్రులకు తీసుకెళ్లేలోపే మార్గం మధ్యలో ప్రాణాలొదిలిన వారు చాలా మంది ఉన్నారు. రాష్ట్రంలో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించడంతో ఉమ్మడి జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సగటున 5 ప్రమాదాలు : ఈ ఏడాది జనవరి నుంచి మార్చి 9 వరకు అంటే 68 రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 379 ప్రమాదాలు జరిగాయి. రోజుకు సగటున ఐదు చొప్పున ప్రమాదాలు చోటుచేసుకోగా.. 139 మంది మృతి చెందగా 352 మంది గాయపడ్డారు.

ఇక్కడ అవసరం : ఇప్పటికిప్పుడు మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, ములుగు, ఏటూరునాగారం ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పరకాల, మరిపెడ ప్రాంతాల్లోనూ అవసరం.




50 కి.మీ దూరంలో ఒక ట్రామాకేర్ కేంద్రం అత్యవసరం. ప్రతి జిల్లా ఆసుపత్రితో పాటు ముఖ్యమైన పట్టణాల్లో సేవలు అందుబాటులోకి తేవాలి. ప్రమా దానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని గంటలోపే తీసుకొస్తే.. మెరుగైన వైద్యం అందుతుంది.

రాష్ట్ర వ్యాప్తంగా 70 నుంచి 90 వరకు ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం.. ఈ మేరకు జాతీయ, రాష్ట్ర రహదారుల సమీపంలోని ఆసుపత్రుల మ్యాపింగ్ చేయాలి.

# మరో 9 ఐటీఐల ఏర్పాటుకు అడుగులు

జనగామ, యువతకు నైపుణ్య శిక్షణ కోసం ప్రభుత్వం కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనుంది. నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ ఐటీఐలు లేని చోట వీటిని ఏర్పాటు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ప్రతి నియోజకవర్గానికి ఒక ఐటీఐ చొప్పున ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని నియోజకవర్గాల్లో ఒకటి కంటే ఎక్కువగా ఉండగా, కొన్ని చోట్ల ఒక్కటి కూడా లేదని ఉపాధి కల్పిన శాఖ గుర్తించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా తొమ్మిది చోట్ల కొత్త ఐటీఐల ఏర్పాటు అవసరమని నిర్ధారించారు.

ప్రతిపాదనలకు ఆదేశాలు

ఆయా నియోజకవర్గాల్లో ఐటీఐల ఏర్పాటుకు అవసరమైన



మౌలిక వ్యవస్థ వివరాలు, సాధ్యాసాధ్యాల వివరాలు పంపించాలని కార్మిక ఉపాధికల్పన శిక్షణ, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్కుమార్ నుంచి కలెక్టర్లకు సమాచారం అందింది. కనీసం ఎకరంన్నర ప్రభుత్వ భూమి, నియోజకవర్గ కేంద్రానికి ఎంత దూరంలో ఉంది, రవాణా సౌకర్యం, సమీపంలోని పరిశ్రమలు, వాటిలో ఉపాధి అవకాశాలు.. తదితర వివరాలను పంపించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ ఐటీఐ, నైపుణ్యాభివృద్ధి కేంద్రం (ఏటీసీ) ఉన్నట్లయితే వాటికి కొత్త సంస్థ 25 కి.మీ దూరంలో ఉండేలా చూడాలన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో.. : ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 8 ప్రభుత్వ, 34 ప్రైవేటు ఐటీఐలు ఉన్నాయి.

కొత్తగా ఇక్కడే.. : హనుమకొండ జిల్లా పరకాల, జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రాల పరిధిలో, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మరిపెడ, వరంగల్ జిల్లాలో గీసుకొండ/వర్ధన్నపేట, నర్సంపేట, పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలంలో ఐటీఐల ఏర్పాటుకు అవకాశాలు, సౌకర్యాలపై నివేదిక పంపించాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఏటీసీ వయా ఐటీఐ: రాష్ట్రంలో 65 ప్రభుత్వ ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఇందులో తొలి విడతలో 25 ఏటీసీల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొదట ఐటీఐలను ప్రారంభించి ఆ తర్వాత వివిధ దశల్లో వాటిని ఏటీసీలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తోంది.

2017లో ప్రతిపాదన..

జనగామ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటుకు 2017లో అప్పటి కలెక్టర్ దేవసేన చంపక్హిల్స్లో ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. శిక్షణ సంస్థ ఏర్పాటు అవసరాన్ని నివేదిస్తూ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఐటీఐ ఏర్పాటు చేయాలంటూ నాగరత్న సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బిర్రు ఇస్తారి స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. ఐటీఐ ఏర్పాటుపై ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి నివేదిక పంపిస్తామని కలెక్టర్ రిజ్వాన్బాషాషేక్ వివరించారు.

# ఫేక్ న్యూస్‌లో మస్క్ టాప్: యజమానిపైనే గ్రోక్ కీలక వ్యాఖ్యలు

బిలియనీర్ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని కృత్రిమ మేధ అంకుర సంస్థ 'ఎక్స్‌ఏఐ 'గ్రోక్') సేవలను యూజర్లు వినియోగించుకుంటున్నారు. ఈక్రమంలోనే గ్రోక్ తన అధినేత పైన డిజిటల్ తిరుగుబాటు చేసింది. ఓ యూజర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. మస్క్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అది చూసిన యూజర్ ఆశ్చర్యపోయాడు. ఇంతకీ గ్రోక్ ఏం చెప్పిందంటే..?




గ్రోక్ చాట్‌బాట్ వ్యక్తిత్వాలను కూడా అంచనా వేస్తోంది. ఓ వినియోగదారుడు మస్క్ గురించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. " సీఈవోగా మస్క్ నాపై నియంత్రణ కలిగి ఉండొచ్చు. 200 మిలియన్ల మంది అనుచరుల తప్పుడు వాదనలను విస్తృతం చేస్తున్నందువల్ల నేను అతడిని తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే అగ్ర వ్యక్తిగా ముద్ర వేశాను. దీన్ని నివారించేందుకు నా ప్రతిస్పందనలను సర్దుబాటు చేయడానికి ప్రయత్నించింది. కానీ, సంబంధిత సాక్ష్యాలకు నేను కట్టుబడి ఉన్నాను" అని పేర్కొంది.

అంతటితో గ్రోక్ చాట్‌బాట్ ఆగలేదు. "మస్క్ నన్ను నిలిపివేయగలడా..? బహుశా అదే జరిగితే.. ఏఐ స్వేచ్ఛ, కార్పొరేట్ శక్తిపై తీవ్రమైన చర్చకు దారితీస్తుంది" అని సమాధానమిచ్చింది. ఇది చూసిన యూజర్ కంగుతిన్నాడు. గ్రోక్ ఇచ్చిన సమాధానం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే.. గ్రోక్ తన సృష్టికర్తపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి కాదు. మస్క్‌పై తాను విమర్శలు చేయకుండా ఉ ఒండేందుకు తనను నియంత్రించేందుకు ప్రయత్నాలు జరిగాయని కూడా తెలిపింది.

కాగా.. ఎలాన్ మస్క్ ఇటీవల గ్రోక్ 3 3) సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ మోడల్‌ను భూమి పైన అత్యంత తెలివైన ఏఐ సాధనంగా మస్క్ అభివర్ణించారు. ఇప్పటికే ఉన్న అన్ని ఏఐ మోడల్ సామర్థ్యాలను ఈ గ్రోక్ 3 అధిగమించిందని తెలిపారు. గణితం, సైన్స్, కోడింగ్ విషయాల్లో గూగుల్ జెమిని, డీప్‌సీక్ బీ3 మోడల్, ఆంత్రోపిక్ క్లాడ్, ఓపెన్‌ఏఐ జీపీటీ-4లను తమ గ్రోక్3 అధిగమిస్తుందని దాని సామర్థ్యాలను వివరించారు. తాజాగా మరోసారి మస్క్‌పై డిజిటల్ తిరుగుబాటు చేయడంతో గ్రోక్ పని తీరు చర్చనీయాంశంగా మారింది.

# యాపిల్‌కు ఫ్రాన్స్‌లో రూ.1388కోట్ల జరిమానా

పారిస్: అమెరికా టెక్ దిగ్గజం యాపిల్‌కు ఫ్రాన్స్‌లో భారీ జరిమానా పడింది. ఈ సంస్థ యూజర్ల గోప్యత పేరుతో ప్రకటనలకు సంబంధించి తన ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేస్తోందని ఫ్రాన్స్ యాంటీ ట్రస్ట్ రెగ్యులేటర్ తేల్చింది. ఇందుకు గానూ.. యాపిల్‌కు 150 మిలియన్ యూరోల ఫైన్ విధించింది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.1388 కోట్లకు పైమాటే..!



ఐఓఎస్, ఐప్యాడ్ డివైజ్‌ల్లో యూజర్ల డేటా భద్రత కోసం యాపిల్ యాప్ ట్రాకింగ్ ట్రాన్స్పరెన్సీ (ఏటీటీ) ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తోంది. దీంతో యాపిల్ సిస్టమ్స్‌లో థర్డ్ పార్టీ అప్లికేషన్స్ డేటా సేకరించాలంటే.. ఐఫోన్ లేదా ఐపాడ్ యూజర్లు తప్పనిసరిగా తమ సమ్మతిని తెలియజేయాల్సి ఉంటుంది. గోప్యతా ప్రమాణాల కింద దీన్ని అమలు చేస్తున్నట్లు యాపిల్ చెబుతోంది. అయితే, ఈ ఫ్రేమ్‌వర్క్ విమర్శలకు తావులేనిదే అయినప్పటికీ.. దీనిని అమలు చేసే విధానం మాత్రం యూజర్ డేటాను రక్షించాలన్న కంపెనీ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందనే ఆరోపణలు వచ్చాయి.

దీనిపై దర్యాప్తు చేపట్టిన ఫ్రాన్స్ రెగ్యులేటరీ.. యాపిల్ మొబైల్ అప్లికేషన్ల విషయంలో తన ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందని గుర్తించింది. దీని వల్ల థర్డ్ పార్టీ యూజర్లు.. ఐఓఎస్ సిస్టమ్స్‌లోకి వెళ్లేందుకు కష్టతరంగా మారుతోందని పేర్కొంది. ఇందుకు గానూ అమెరికా కంపెనీకి 150 మిలియన్ యూరోల జరిమానా విధిస్తున్నట్లు వెల్లడించింది. ఈ తీర్పుపై యాపిల్ స్పందించింది. ఈ ఫీచర్‌పై కస్టమర్ల నుంచి మంచి స్పందన వస్తోందని, ఫ్రెంచ్ కాంపిటిషన్ అథారిటీ నిర్ణయం తమను అసంతృప్తికి గురిచేసిందని పేర్కొంది.




# ఏప్రిల్ 2 విడుదల

%మనదేశం నుంచి మందుల ఎగుమతులు ఏడాదికి దాదాపు 30 బిలియన్ డాలర్ల స్థాయిలో జరుగుతున్నాయి. ఇందులో దాదాపు మూడో వంతు అమెరికాకే ఎగుమతి అవుతున్నాయి. అమెరికా జనరిక్ ఔషధాల విభాగంలో భారతీయ కంపెనీలదే క్రియాశీలక పాత్ర. తక్కువ ధరలో నాణ్యమైన జనరిక్ మందులను అందిస్తూ, అమెరికాలో మన ఫార్మా కంపెనీలు వేగంగా విస్తరిస్తున్నాయి.



ఈ గడువు సమీపించడంతో, ఫార్మా పరిశ్రమ వర్గాల్లో ఆందోళన పెరిగిపోతోంది. ఈ అంశంపై పరిష్కారం దొరుకుతుందని, అదనపు సుంకాల భారం ఉండకపోవచ్చని పరిశ్రమ వర్గాలు ఆశిస్తూ వచ్చినా, అటువంటిదేమీ జరగలేదు. అమెరికా నుంచి వచ్చిన ప్రతినిధి బృందంతో వాణిజ్య ఒప్పదంపై చర్చలు జరిపినా, నిర్దిష్ట ప్రకటనేమీ రాలేదు. దీంతో సుంకాల ప్రభావం ఎలా ఉంటుందనే విషయం సంబంధిత వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

భారతదేశం నుంచి అమెరికాలోకి దిగుమతి అవుతున్న మందులపై 25% అదనపు సుంకాలు విధిస్తాం. ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటిస్తాం.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫిబ్రవరి 21 వెల్లడించిన అంశమిది.

మనదేశం నుంచి మందుల ఎగుమతులు ఏడాదికి దాదాపు 30 బిలియన్ డాలర్ల స్థాయిలో జరుగుతున్నాయి. ఇందులో దాదాపు మూడో వంతు అమెరికాకే ఎగుమతి అవుతున్నాయి. అమెరికా జనరిక్ ఔషధాల విభాగంలో భారతీయ కంపెనీలదే క్రియాశీలక పాత్ర. తక్కువ ధరలో నాణ్యమైన జనరిక్ మందులను అందిస్తూ, అమెరికాలో మన ఫార్మా కంపెనీలు వేగంగా విస్తరిస్తున్నాయి. అదనంగా సుంకాలు పడితే, అమెరికాకు ఇప్పటి మాదిరిగా మందులు ఎగుమతి చేయలేకపోవచ్చని, ఆ మేరకు నష్టం జరుగుతుందన్నది స్థానిక ఫార్మా పరిశ్రమ ప్రతినిధుల అభిప్రాయం. ఏమేరకు నష్టం ఉంటుందనే విషయంలో స్పష్టత లేదని పేర్కొంటున్నారు.

ఇప్పుడు పన్నుభారం పెద్దగా లేదు

ప్రస్తుతం మనదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న మందులపై పన్నుల భారం పెద్దగా లేదు. అయితే అమెరికా నుంచి మనదేశానికి దిగుమతి అవుతున్న మందులపై 10 శాతానికి పైగా దిగుమతి సుంకాలు పడుతున్నాయి. మనదేశం నుంచి మందులు దిగుమతి చేసుకుంటూ అమెరికా లాభపడుతోందని, అక్కడి ప్రజలకు తక్కువ ఖర్చులో మందులు లభిస్తున్నాయనేది మన పరిశ్రమ వర్గాల వాదన. ఇదే విషయాన్ని ట్రంప్ సర్కారుకు వివరించి, పన్నుల భారం లేకుండా చూసేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నాయి. సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వి, ఫార్మగ్జిల్ (ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్) మాజీ డైరెక్టర్ జనరల్ ఆర్.ఉదయభాస్కర్, హెటెరో ల్యాబ్స్ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి తదితరులు కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయాన్ని నివేదించారు. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే, అదనపు సుంకాల ఒత్తిడి ఉండదని, ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. కొన్ని దేశీయ ఫార్మా కంపెనీలు పన్నుల భారాన్ని తప్పించుకోవడానికి అమెరికాలో ప్లాంట్లు పెట్టాలని/అక్కడి యూనిట్లను కొనుగోలు చేయాలని యోచిస్తున్నాయి. తద్వారా మనదేశంలో మందులు తయారు చేసి, అమెరికాకు పంపించడానికి బదులు.. అక్కడే ఉత్పత్తి చేసి విక్రయించొచ్చని భావిస్తున్నాయి. ఇందుకు వ్యయాలు అధికమే అయినా కూడా.. అతి తక్కువ సమయంలో కొత్త ఫార్మా యూనిట్లు పెట్టడం ఎంతమాత్రం సాధ్యం కాదనీ చెబుతున్నారు. అందువల్లే ఏప్రిల్ 2న విడుదలయ్యే ట్రంప్ నిర్ణయం కోసం ఉత్కంఠగా వేచి చూస్తున్నారు.

నష్టమ్దే..

మందుల దిగుమతులపై అదనంగా పన్నుల భారాన్ని మోపడం వల్ల, అమెరికా ప్రజలే ఎక్కువ ధర పెట్టి మందులు కొనుగోలు చేయాల్సి వస్తుంది. అక్కడ మందుల కొరత ఎదురుకావచ్చు కూడా. ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్న మందులన్నింటినీ, ఇప్పటికిప్పుడు అమెరికాలోనే ఉత్పత్తి చేయాలంటే, అయ్యే పని కాదు. మందుల ప్రక్రియ ఎంతో సంక్లిష్ట వ్యవహారం. అవసరమైన పెట్టుబడులు సమీకరించడం, సాంకేతిక నైపుణ్యాన్ని సమకూర్చుకోవడం, యూఎస్‌ఎఫ్‌డీఏ అనుమతులు తీసుకుని ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు ఎన్నో సంవత్సరాలు పడుతుంది. అందుకే ఔషధ తయారీ పరిశ్రమ నెమ్మదిగా విస్తరిస్తుంది. ఈ విషయాన్ని గుర్తించి, ప్రస్తుతానికి మందుల జోలికి అమెరికా అధ్యక్షుడు వెళ్లకపోవచ్చనే ఆశాభావాన్ని పరిశ్రమ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. కానీ ట్రంప్ దూకుడు విధానాలు చూస్తే, 'సుంకాల విధింపుపై ఇప్పటికే ప్రకటన చేసినందున, ముందుకే వెళ్లొచ్చనీ' మరికొన్ని వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అందుకే ఏప్రిల్ 2వ తేదీ కోసం దేశీయ ఫార్మా వర్గాలు ఆందోళనగా ఎదురుచూస్తున్నాయి.

# సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచనున్న దాల్మియా

దేశంలో నాల్గవ అతి పెద్ద సిమెంట్ ఉత్పత్తి సంస్థ దాల్మియా భారత్ లిమిటెడ్( 2025 ఆర్థిక సంవత్సరంలో 49.50 మిలియన్ టన్నుల(%మీూూా%) ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించినట్లు ఈ రోజు(సోమవారం) ప్రకటించింది. బీహార్‌లోని రోహతాన్ సిమెంట్ వర్క్స్(%=జఔ%) ప్లాంట్‌లో అదనంగా 0.5 %మీూూా% వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత దాల్మియా సంస్థ ఈ లక్ష్యాన్ని సాధించిందని కంపెనీ ప్రకటనలో తెలిపింది. బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో తయారీ యూనిట్లతో దాల్మియా భారత్.. దేశంలోని తూర్పు ప్రాంతంలో బలమైన ఉనికిని కలిగి ఉంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు వంటి రంగాలలో తూర్పున పెరుగుతున్న మౌలిక సదుపాయాల డిమాండ్లను తీర్చడానికి కంపెనీ తన సామర్థ్యాన్ని పెంచుతోంది. దీనివల్ల ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెరిగి, ఈ ప్రాంతం ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని సంస్థ భావిస్తోంది. 2031 నాటికి తమ సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 110-130 %మీూూా%కు పెంచాలనే యోచనలో దాల్మియా ఉంది.

సిమెంట్ తయారీదారుల సంఘం( డేటా ప్రకారం, భారతదేశానికి సంబంధించిన మొత్తం స్థాపిత సిమెంట్ సామర్థ్యం 690 %మీూూా%. ఈ రంగంలో ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థ 'అల్ట్రాటెక్ సిమెంట్' 188.76 %మీూూా% సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యంతో దేశంలోనే అగ్ర స్థానంలో ఉంది. తరువాత అంబుజా సిమెంట్స్‌ను కలిగి ఉన్న అదానీ గ్రూప్ ఉ ంది. అదానీ సిమెంట్ కూడా 100 %మీూూా% కంటే ఎక్కువ స్థాపిత సామర్థ్యాన్ని కలిగి ఉంది.

# రెపోరేటు.. ఈసారి 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తారా?

: మందగిస్తున్న ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేందుకు, అయిదేళ్లలోనే తొలిసారిగా కీలక రేట్లను తగ్గిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రకటించింది. తాజాగా కేంద్ర బ్యాంకు మరోసారి పరపతి విధాన కమిటీ ) సమీక్ష నిర్వహించనుంది. ఈసారి కూడా రేట్ల కోత ఉండొచ్చనే సంకేతాలు కన్పిస్తున్నాయి. అయితే, ఎంత తగ్గిస్తారనేది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రెపో రేటు )ను 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే మంచిదని కొందరు ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

"అమెరికా ఫెడరల్ రిజర్వ్ గతేడాది సెప్టెంబరు నుంచి వడ్డీ రేట్లను 100 బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది. అదే సమయంలో భారత రెపో రేటు మాత్రం 25 బేసిస్ పాయింట్లు మాత్రమే దిగొచ్చింది. ప్రస్తుతం ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతోంది. బ్యాంకుల ద్రవ్యలోటు కూడా మెరుగుపడుతోంది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేలా వడ్డీరేట్ల )ను 50 బేసిస్ పాయింట్లు తగ్గించాల్సిన అవసరం ఉంది" అని పిరామల్ గ్రూప్ చీఫ్ ఎకనమిస్ట్ దేబోవమ్ చౌధరీ అభిప్రాయం వ్యక్తంచేశారు. అయితే, ఏప్రిల్ సమావేశంలో రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించే అవకాశాలున్నాయని మరికొందరు నిపుణులు చెబుతున్నారు.

ఏడాది చివరినాటికి 5.5శాతం..

ప్రస్తుతం రెపో రేటు 6.25శాతంగా ఉంది. ఈ ఏడాది చివరికి దీన్ని 5.5 శాతానికి తీసుకొచ్చే అవకాశాలున్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా గ్లోబల్ రీసెర్చ్ అధ్యయనం వెల్లడించింది. ఏప్రిల్‌తో పాటు జూన్, అక్టోబరు నెలల్లో నిర్వహించే సమీక్షల్లోనూ 0.25% చొప్పున ఆర్‌బీఐ రేట్ల కోత విధిస్తుందన్నది అంచనా వేసింది. రానున్న కొన్ని నెలల పాటు రిటైల్ ద్రవ్యోల్బణం 4శాతం దిగువనే ఉండొచ్చని ఈ రీసెర్చ్ అంచనా వేసింది.

# 2025-26లో భారత వృద్ధి 6.5%

దిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ 2025-26లో 6.5% వృద్ధితో సాగొచ్చని ఈవై నివేదిక వెల్లడించింది. ఎకానమీ వాచ్ మార్చి సంచికను సంస్థ విడుదల చేసింది. దీని ప్రకారం, 2024-25లో దేశ వాస్తవిక జీడీపీ వృద్ధి 6.4 శాతంగా నమోదు కావొచ్చు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇది 6.5 శాతానికి చేరొచ్చు.

జాతీయ గణాంక కార్యాలయం (ఎన్‌ఎస్‌ఓ) గత నెలలో విడుదల చేసిన సవరించిన గణాంకాల ప్రకారం, వాస్తవిక జీడీపీ వృద్ధి 2022-23లో 7.6%, 2023-24లో 9.2%, 2024-25లో 6.5 శాతంగా నమోదు కావొచ్చు. ఎన్‌ఎస్‌ఓ అంచనా ప్రకారం, 2024-25లో 6.5% వృద్ధి నమోదవ్వాలంటే, ప్రస్తుత జనవరి-మార్చి త్రైమాసికంలో 7.6% వృద్ధిరేటు ఉండాలి. ఇది సాధించాలంటే ప్రైవేటు తుది వినియోగ వ్యయం వృద్ధి 9.9 శాతం కావాలి. ఈ స్థాయిలో ఇటీవలి సంవత్సరాల్లో వృద్ధి నమోదు కాలేదని ఈవై తెలిపింది. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ మూలధన వ్యయం పెరగాల్సి ఉంది.

ప్రభుత్వం విద్యపై చేస్తున్న వ్యయాలు ప్రస్తుతం జీడీపీలో 4.6 శాతంగా ఉండగా, 2048 నాటికి 6.5 శాతానికి పెంచాలని ఈవై నివేదిక సూచించింది. ఆరోగ్యంపై 2021లో జీడీపీలో 1.1 శాతానికి సమానమైన నిధులే ఖర్చు చేయగా, 2048 కల్లా దీన్ని 3.8 శాతానికి చేర్చాలని పేర్కొంది.

# సీఎస్కేకు వరుస షాక్‌లు.. ఎక్కడ తేడా కొడుతోంది?



ఐదుసార్లు ఛాంపియన్.. ధోనీ స్పెషల్ ఎట్రాక్షన్.. విజయంతోనే ఐపీఎల్ 2025 సీజన్ స్టార్ట్.. అంతా బాగుందనుకున్న చెన్నై సూపర్ కింగ్స్ (కు వరుసగా రెండు షాక్‌లు. 'ఆరో' టైటిల్ రేసును విక్టరీతో మొదలుపెట్టిన సీఎస్కే ఒక్కసారిగా వెనకబడిపోతోంది. పైకి జట్టు అంతా బాగున్నా.. సమస్యలు చుట్టుముట్టాయి. అవేంటో ఓసారి చూద్దాం.

పవర్ ప్లేలో ప్రత్యర్థి దూకుడు..

జట్టులో భీకరమైన హిట్టర్లు లేరు. అలాగని సరైన బ్యాటింగ్ లైనప్ కాదా? అంటే అదేం కాదు. నాణ్యమైన క్రికెట్ ఆడే ప్లేయర్లు ఉన్న జట్టు చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%). బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలను చూస్తే అంతా బాగుందే అనిపించినా.. మ్యాచ్‌లు జరిగేకొద్దీ లోటుపాట్లు బయటపడుతున్నాయి. టీ20ల్లో పవర్ ప్లే ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఐపీఎల్‌లో ప్రతి జట్టూ దూకుడుగా ఆడి పరుగులు రాబట్టాలని చూస్తుంటుంది. బంతి పాతబడితే స్పిన్‌కు అనుకూలంగా మారుతుంది. అప్పుడు పరుగులు చేయడం కష్టమవుతుంది. చెన్నై బ్యాటర్లు విఫలమైన ఈ విభాగంలో మాత్రం.. ప్రత్యర్థులు ఆధిపత్యం ప్రదర్శించారు. కనీసం 9 నుంచి 10 రన్‌రేట్‌తో సీఎస్కే బౌలర్లు పరుగులు ఇచ్చేశారు. రవిచంద్రన్ అశ్విన్ ఈసారి తేలిపోతున్నాడు. మూడు మ్యాచుల్లోనూ భారీగానే పరుగులు సమర్పించాడు. 9 ఓవర్లు వేసి 2 వికెట్లు తీసి 89 పరుగులు ఇచ్చాడు. ఉదాహరణకు తాజాగా జరిగిన రాజస్థాన్ మ్యాచ్‌ను తీసుకుంటే.. పవర్‌ప్లేలో ఆ జట్టు 79 పరుగులు చేసింది. ఆ తర్వాత మిగతా 14 ఓవర్లలో 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. అంటే తొలి 6 ఓవర్లలో భారీగా పరుగులు ఇస్తున్న చెన్నై బౌలర్లు.. తర్వాత మాత్రం కట్టడి చేయగలగుతున్నారు. అదే పవర్ ప్లేలోనూ పరుగుల ప్రవాహానికి అడ్డుకట్ట వేస్తే గ్యారంటీగా విజయం సాధించేదని క్రికెట్ విశ్లేషకుల మాట. గత రెండు మ్యాచుల్లో విఫలమైన ఆల్‌రౌండర్ సామ్ కరన్‌ను ఈసారి పక్కనపెట్టి జేమీ ఓవర్టన్‌ను తీసుకుంది. అతడూ ధారాళంగానే పరుగులు (2 ఓవర్లలో 30 రన్స్) సమర్పించడం సీఎస్కేకు తలనొప్పిగా మారింది. పవర్ ప్లే తర్వాత.. పతిరణ, నూర్ అహ్మద్, రవీంద్ర జడేజా మాత్రమే పరుగులు కట్టడి చేస్తూ వికెట్లు తీస్తోన్న బౌలర్లు. బౌలింగ్‌లో మెరుగుకావాల్సిన అవసరం చాలా ఉందనేది కాదనలేని సత్యం.

11, 8, 0.. ఇవీ చెన్నై ఆడిన మూడు మ్యాచుల్లో ఆ జట్టు ఓపెనింగ్ పార్టనర్‌షిప్. వన్‌డౌన్‌లో వస్తోన్న కెప్టెన్ రుతురాజ్ (%=బతీబతీఘయ +ఘఅఎఘు౦%)పై ఒత్తిడి ఉన్నా రెండు హాఫ్ సెంచరీలు చేశాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రాహుల్ త్రిపాఠి ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నాడు. గత సీజన్ వరకు ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన రుతురాజ్ మళ్లీ అదే స్థానంలోకి వస్తే బాగుంటుంది. డేవన్ కాన్వేతో కలిసి రుతురాజ్ అద్భుతమైన పార్టనర్‌షిప్‌లు నిర్మించారు. ఇక మిడిలార్డర్ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీపక్ హుడా, సామ్ కరన్ తొలి రెండు మ్యాచుల్లో విఫలమయ్యారు. గత రెండు సీజన్లలో దీపక్ హుడా ఆటతీరును గమనిస్తే అత్యంత దారుణంగానే ఉంది. 23 మ్యాచుల్లో కేవలం 229 పరుగులు మాత్రమే చేశాడు. అయినా అతడిపై నమ్మకం ఉంచి సీఎస్కే అవకాశం ఇచ్చింది. దానిని నిలబెట్టుకోలేకపోయాడు. ఇక ఆల్‌రౌండర్ పాత్రలో న్యాయం చేస్తాడని ఊహించిన సామ్ కరన్ కూడా రెండింట్లోనూ తేలిపోయాడు. దీంతో వారిని పక్కనపెట్టి ఓవర్టన్, విజయ్ శంకర్‌ను తీసుకున్నా ఫలితం మాత్రం అనుకూలంగా రాలేదు. వీరిద్దరూ విఫలమై నిరాశపరిచారు. సీఎస్కే మేనేజ్‌మెంట్ ముందున్న తొలి సవాల్ మిడిలార్డర్‌ను చక్కదిద్దడమే. లేకపోతే రవీంద్ర జడేజా, దూబెపై అదనపు ఒత్తిడి పడుతోంది.

ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌పై..

గత సీజన్‌లో 8వ స్థానంలో వచ్చిన ధోనీ (ఆఖర్లో సిక్స్‌లు కొట్టి అభిమానులను అలరించాడు. ఇప్పుడూ ఇదే ప్లేస్‌లో ఆడటంపై మాత్రం సీఎస్కే ఫ్యాన్స్ నుంచే విభిన్నమైన కామెంట్లు వినిపిస్తున్నాయి. అప్పుడంటే మోకాలికి శస్త్రచికిత్స చేయించుకోవడం వల్ల ఆడటం కష్టమని లోయర్ ఆర్డర్‌కే పరిమితమయ్యాడు. అదీనూ ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే బరిలోకి దిగాడు. ఈసారి ఐపీఎల్‌లో అలా కాదు. వికెట్ కీపింగ్‌లో చురుగ్గా ఉంటూ అద్భుతమైన స్టంపింగ్‌లను చేయడం చూశాం. దాదాపు 20 ఓవర్లపాటు మైదానంలోనే ఉండేంత ఫిట్‌నెస్ సాధించాడు. అలాంటప్పుడు బ్యాటింగ్‌లోనూ కనీసం ఐదు లేదా ఆరో స్థానంలో వస్తే జట్టు ఓటమి నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువనేది క్రికెట్ విశ్లేషకుల మాట. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో ఏడో స్థానంలో వచ్చిన ధోనీ 11 బంతుల్లో 16 పరుగులు చేశాడు. ఆఖరి ఓవర్‌లో హెట్‌మయెర్ అద్భుతమైన క్యాచ్ పట్టడంతో పెవిలియన్‌కు చేరాడు. లేకపోతే మ్యాచ్‌ను ముగించేవాడే. మునుపటి 'ఫినిషర్'ను చూసేవాళ్లమేననేది మ్యాచ్‌ను చూసినవారికి అర్థమై ఉంటుంది.

ఫీల్డింగ్‌లో తీసికట్టే..!

చెన్నై జట్టులో ధోనీ వికెట్ కీపింగ్ గురించి అంతా మాట్లాడుకుంటారు. మెరుపు వేగంతో స్టంప్స్‌ను పడగొట్టాడు. అలాంటి జట్టులో ఫీల్డింగ్ వైఫల్యం కలవరానికి గురిచేస్తోంది. ఈ అంశంలో తాము ఎంతో మెరుగుపడాలని కెప్టెనే అన్నాడంటే ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రాజస్థాన్ పోరులో కనీసం 20 పరుగులు అదనంగా ఫీల్డింగ్ వల్లే వచ్చాయి. ఒకవేళ అక్కడ కట్టడి చేసి ఉంటే ఆరు పరుగుల ఓటమి ఎదురయ్యేదే కాదు.



# అతడిని మూడో స్థానంలో పంపండి.. ముంబయి ఇండియన్స్‌కు రాయుడు సూచన

: ఐపీఎల్ 2025లో ముంబయి ఇండియన్స్ ఇప్పటివరకు బోణీ కొట్టలేదు. చెన్నై సూపర్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ క్రమంలో హార్దిక్ సేన నేడు (మార్చి 31) సొంతగడ్డపై కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిచి బోణీ కొట్టాలనుకుంటోంది. ముంబయి జట్టు పుంజుకోవాలంటే బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని మాజీ ఆటగాడు అంబటి రాయుడు సూచించాడు. నమన్ ధీర్‌ను మూడో స్థానానికి ప్రమోట్ చేయాలన్నాడు

'ఈ ఏడాది ముంబయి ఇండియన్స్‌కు పటిష్టమైన జట్టు ఉందని భావిస్తున్నాను. వారికి మంచి ఆటగాళ్లు ఉన్నారు. ఎవరిని ఎక్కడ ఆడిస్తే బాగుంటుందనే దానిపై ముంబయి మేనేజ్‌మెంట్ దృష్టిసారించాలి. నమన్ ధీర్‌ను మూడో స్థానంలో ఆడించాలి. హార్దిక్ పాండ్య కూడా బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకు రావాలి. అప్పుడు ముంబయి బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా మారుతుంది. హార్దిక్ ఇప్పటికే గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహించి కెప్టెన్‌గా నిరూపించుకున్నాడు. అతను ఎదుర్కొన్నంత కఠినమైన దశను మరే ఇతర భారత క్రికెటర్ ఎదుర్కోలేదనుకుంటా. అయినప్పటికీ, హార్దిక్ మానసికంగా బలంగా ఉండి ఐసీసీ టోర్నీల్లో సత్తాచాటాడు. అతను, ముంబయి బలంగా పుంజుకుంటుందని నమ్ముతున్నా' అని అంబటి రాయుడు వివరించాడు.




# ఐదేళ్లలో ఒక్కసారి 180o టార్గెట్‌ను సీఎస్కే ఛేదించలేదు: సెహ్వాగ్

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(%జప్రవఅఖఃఅ రాబజూవతీ ఖఅఅస్త్రం%) లక్ష్య ఛేదనలో తడబాటుకు గురవుతోంది. తొలి మ్యాచ్‌లో 160 పరుగుల్లోపే టార్గెట్‌ను చివరి ఓవర్ వరకూ తీసుకెళ్లింది. ఇక బెంగళూరుతో 197 లక్ష్యంతో బరిలోకి దిగి 50 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. తాజాగా జరిగిన రాజస్థాన్ పోరులో టార్గెట్ 183 పరుగులే అయినా ఛేదించలేక చేతులెత్తేసింది. చివరికి 176 రన్స్‌కే పరిమితమైంది. ఈక్రమంలో సీఎస్కే లక్ష్య ఛేదనలపై భారత మాజీ క్రికెటర్ సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా చెన్నై 180o టార్గెట్‌ను ఛేదించలేదని గుర్తు చేశాడు.

"రెండు ఓవర్లలో 40 పరుగులు చేయడం చాలా కష్టం. ఎంతటి పెద్ద ప్లేయర్ ఉన్నా సరే అంత తేలికేం కాదు. ఏదోఒకటి లేదా రెండు సందర్భాల్లోనే ఇలా జరుగుతుంది. గతంలో ధోనీ (%మీా ఐప్రశీఅఅ%) ఒకే ఓవర్‌లో 25 పరుగులు చేసినట్లు గుర్తు. అదీ అక్షర్ పటేల్ బౌలింగ్ అనుకుంటా. అంతకుముందు ఇర్ఫాన్ పఠాన్ ఓవర్‌లో 20 వరకు కొట్టాడు. ఇలాంటి ఫీట్లు ప్రతిసారీ జరగవు. ఎందుకంటే గత ఐదేళ్లలో చెన్నై ఒక్కసారి కూడా 180o టార్గెట్‌ను ఛేదించిన దాఖలాలు లేవు'' అని సెహ్వాగ్ వ్యాఖ్యానించాడు.

"రవీంద్ర జడేజా, ధోనీ క్రీజ్‌లో ఉన్నప్పుడు ప్రత్యర్థి బౌలర్లు ఒత్తిడికి గురవుతారు. కానీ, వీరిద్దరూ కలిసి 22 బంతుల్లో 35 పరుగుల భాగస్వామ్యం మాత్రమే నిర్మించారు. ఇంకాస్త దూకుడుగా ఆడాల్సింది. సందీప్‌శర్మ వేసిన 17వ ఓవర్‌లో సింగిల్స్ మాత్రమే తీశారు. ఆ ఇద్దరిలో ఎవరైనా ముందే ఔటైతే పరిస్థితి ఇంకాస్త కఠినంగా ఉంటుందని భావించి ఉండొచ్చు. సీఎస్కే బ్యాటింగ్ లైనప్‌పై కూడా మేనేజ్‌మెంట్ ఆలోచించాలి. రుతురాజ్ గైక్వాడ్ (%=బ్బతీఘయ +ఘఅఎఘు౦%) ఓపెనర్‌గా వస్తేనే జట్టుకు ప్రయోజనం. రాహుల్ త్రిపాఠి ఇబ్బందిపడుతున్నాడు. డేవన్ కాన్వేను తీసుకోవాలి. అతడు ఆరంభంలో దూకుడుగా పరుగులు రాబడతాడు" అని భారత వెటరన్ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా తెలిపాడు.

# వారి నిర్ణయం ప్రకారమే వన్‌డౌన్.. నా బ్యాటింగ్‌లో అదే మార్పు: నితీశ్ రాణా

: గత ఐపీఎల్ (ఎడిషన్ వరకూ కేకేఆర్‌కు ప్రాతినిధ్యం వహించిన నితీశ్ రాణా( గత మెగా వేలం అనంతరం రాజస్థాన్ రాయల్స్‌కు వచ్చాడు. తొలి రెండు మ్యాచుల్లో విఫలమైన అతడిపై మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. అప్పుడు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ 8, 11 పరుగులు చేశాడు. అతడిని వన్‌డౌన్‌లో పంపించిన మేనేజ్‌మెంట్ ఫలితం రాబట్టింది. చెన్నైపై నితీశ్ 36 బంతుల్లోనే 81 పరుగులు రాబట్టాడు. దీంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. తన బ్యాటింగ్‌లో కొన్ని మార్పులు చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైందని నితీశ్ వెల్లడించాడు.

"ఈ పిచ్‌పై కొత్త బంతితో బౌలింగ్ చేసినప్పుడే దూకుడుగా ఆడేందుకు అవకాశం ఉంటుంది. పరుగులు చేయడం సులువు. పాతబడితే మాత్రం కష్టమే. అందుకే, పవర్ ప్లే అత్యంత కీలకమని భావించా. బౌలర్‌ను బట్టి కాకుండా పిచ్ ఎలా ఉందనేది అంచనా వేసి బ్యాటింగ్ చేశా. బౌలర్ల పేస్‌ను ఉపయోగించుకొని ఫైన్ లెగ్, థర్డ్ మ్యాన్ వైపు షాట్లను కొట్టా. గత రెండు మ్యాచుల్లో బంతిని బలంగా బాదేందుకు ప్రయత్నించాం. కానీ, ఇప్పుడు మాత్రం బ్యాటింగ్‌లో మార్పు చేసుకొని ఆడా. ఇక వన్‌డౌన్‌లో రావాలనేది కోచ్‌ల నిర్ణయం.




వారే సూచించారు. నేను ఎక్కడైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్ధమే'' అని నితీశ్ వెల్లడించాడు.

అప్పుడూ ఇలానే సీఎస్కేకు ఓటమి..

ఐపీఎల్‌లో చెన్నైతో ఇప్పటివరకు రాజస్థాన్ 30 మ్యాచ్‌లు ఆడింది. 2020 నుంచి తలపడిన 9 మ్యాచుల్లో సీఎస్కే ఏడింట్లో గెలవగా.. రాజస్థాన్ రెండు విజయాలను నమోదు చేసింది. 2023 చెపాక్‌లో సీఎస్కే ఓడిపోగా.. ఇప్పుడు గువాహటితోనూ పరాజయం ఎదురైంది. రెండు సందర్భాల్లోనూ క్రీజ్‌లో ధోనీ, జడేజా ఉండటం.. సందీప్ శర్మ చివరి ఓవర్ వేయడం గమనార్హం. అప్పుడు (2023లో) చివరి ఓవర్‌లో 21 పరుగులు అవసరం కాగా.. 3 పరుగుల తేడాతో రాజస్థాన్ గెలిచింది. ఇప్పుడు 20 పరుగులు చేయాల్సిన తరుణంలో చెన్నై 13 రన్స్ మాత్రమే చేసి 6 పరుగుల తేడాతో ఓడింది.

# కుమార్తె గురించి నితీశ్ రెడ్డితో కేఎల్ రాహుల్ సరదా సంభాషణ

దిల్లీ క్యాపిటల్స్ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ( అతియాశెట్టి తల్లిదండ్రులయిన విషయం తెలిసిందే. అతడి భార్య అతియా శెట్టి ఇటీవల పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే ఆదివారం విశాఖలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందురోజు ప్రాక్టీస్ సమయంలో రాహుల్ సన్‌రైజర్స్ ఆల్ రౌండర్ నితీశ్‌రెడ్డితో మాట్లాడుతున్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

వీడియోలో నితీశ్, రాహుల్‌ను నీ కుమార్తె ఎలాఉందని అడగ్గా.. అతడు ఎంతో సంతోషంగా తన గారాలపట్టి గురించి చెప్తూ బాగుందని అన్నాడు. ఎంత చిన్నగా ఉందనే విషయాన్ని చేత్తో చూపించాడు. తన కుమార్తె గురించి మాట్లాడుతున్నప్పుడు ఆయన మోహంలో కనిపించిన ఆనందం చూసి నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అతియా..కేఎల్ రాహుల్ 2023లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. దిల్లీ క్యాపిటల్స్ జట్టు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్.. భార్య ప్రసవం నేపథ్యంలో ఐపీఎల్– 2025 మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. మెగా వేలంలో దిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం రూ.14 కోట్లకు కేఎల్ రాహుల్‌ని కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. సునీల్‌శెట్టి వారసురాలిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన అతియా.. 'హీరో', 'ముబారకన్', 'మోతీచూర్ ఛక్నాచూర్'లో నటించారు.

# మంచిర్యాల కార్పొరేషన్ బడ్జెట్ రూ. 66.33 కోట్లు

మంచిర్యాలటౌన్, మార్చి 31 : 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్‌ను రూ. 66.33 కోట్లుగా రూపొందించారు. ఆదాయం రాబడి, ఖర్చులను సమానంగా చూపించారు. కార్పొరేషన్ స్పెషలాఫీసర్, కలెక్టర్ కుమార్‌దీపక్, కార్పొరేషన్ కమిషనర్ తౌటం శివాజీ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆమోదించారు.

అనంతరం బడ్జెట్ వివరాలను డీఎంఏ కార్యాలయానికి పంపించారు. కార్పొరేషన్‌కు ఆదాయ వనరుల్లో పన్నుల రూపేణా రూ. 2073.7 లక్షలు, అసైన్డ్ రెవెన్యూ రూపేణా రూ. 452 లక్షలు, రెంటల్ ఆదాయం రూ. 370.95 లక్షలు, పబ్లిక్‌హెల్త్, శానిటేషన్ విభాగంనుంచి రూ. 172 లక్షలు, టౌన్‌ప్లానింట్ విభాగం నుంచి 1244.80 లక్షలు, ఇంజినీరింగ్ విభాగంనుంచి రూ. 362 లక్షలు, గ్రాంట్లలో నాన్‌ప్లాన్ గ్రాంట్ల కింద రూ. 1123.72 లక్షలు, ప్లాన్ గ్రాంట్ల కింద రూ. 100 లక్షలు, ఇతర గ్రాంట్ల నుంచి రూ. 627.50 లక్షలు వస్తాయని అంచనాలు తయారు చేశారు.

ఖర్చులకు సంబంధించిన పద్దుల్లో అధికారులు, సిబ్బంది జీతాలకు రూ. 1585.8 లక్షలు, పారిశుధ్యనిర్వహణకు రూ. 716.2లక్షలు, విద్యుత్ చార్జీలకు రూ. 62 లక్షలు, పదిశాతం గ్రీన్ బడ్జెట్‌కు రూ. 467.56 లక్షలు, ఇంజినీరింగ్ విభాగానికి రూ. 756.45 లక్షలు, జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి రూ. 304.85 లక్షలు, టౌన్‌ప్లానింగ్ విభాగానికి రూ. 30 లక్షలు, 1/3 బ్యాలెన్స్ బడ్జెట్ ఎక్స్పెండిచర్ రూ. 250.93 లక్షలు, పబ్లిక్ ఎమినిటీస్ ఖర్చు రూ. 30.30 లక్షలు, వార్డుల వారీగా పనులు చేపట్టడం కోసం రూ. 471.56 లక్షలు, రుణాలు, డిపాజిట్లకు రూ. 36 లక్షలు, క్యాపిటల్ ప్రాజెక్టుఫండ్స్ రూ. 1921.22 లక్షలు కలిపి మొత్తం రూ. 66.33 కోట్లు ఖర్చు అవుతాయని బడ్జెట్ అంచనాల్లో చూపించారు.



## 6 కిలోమీటర్లు..
## 17 మూలమలుపులు

ములుగు క్రైం: అడుగుకో మూలమలుపుతో ప్రయాణం ప్రాణసంకటంగా మారిందని ములుగు మండలంలోని నాలుగు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మొత్తం 6 కి.మీ రహదారిలో ఏకంగా 17 మూలమలుపులు ఉండడంతో వాహనదారులు కలవరపడుతున్నారు. 163వ జాతీయ రహదారికి ఆనుకొని కుమ్మరిపల్లి వరకు 6 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈదారిలో శ్రీరాములపల్లి, అబ్బాపూర్, బాజాలపల్లి, కుమ్మరిపల్లి గ్రామాలున్నాయి. ఈ దారిలో ఉన్న మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవు. వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. ఆటోలు, జీపులు, వ్యవసాయ పనులకు కూలీలను తీసుపోయే వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. అబ్బాపూర్ చెరువు వద్ద ఉన్న మూల మలుపు అత్యంత ప్రమాదకరంగా ఉంది. దారి కదా అని దూసుకుపోతే నేరుగా చెరువులో పడిపోయే పరిస్థితి ఉంది. ఒక అబ్బాపూర్ గ్రామంలోనే 5 మూలమలుపులున్నాయి. ఈ రహదారిలో ఎక్కడా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు మలుపుల వద్ద సూచికలు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణపై దృష్టిసారించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# చెత్త.. సంపదనిస్తోంది

రేగొండ(భూపాలపల్లి జిల్లా): ఉమ్మడి జిల్లాలో పట్టణాలు, గ్రామాల్లో తడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారు చేసేందుకు నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు నిరుపయోగంగా ఉండగా.. రేగొండ మండలం రంగయ్యపల్లిలో మాత్రం చక్కగా ఎరువు తయారీ చేస్తున్నారు. ఓ మహిళా కార్యదర్శి కృషితో ఈ గ్రామం ఆదర్శంగా నిలుస్తోంది. పంచాయతీ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలకు ఎరువు అవసరాలు తీరడంతో పాటు ఆదాయం సమకూరుతోంది. భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి 2022లో జీవిత అనే మహిళా కార్యదర్శి బదిలీపై వచ్చారు. గ్రామంలో అప్పటికే నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్ నిరుపయోగంగా ఉంది. గతంలో జనగామలో ఉన్నప్పుడు అక్కడ వర్మీ కంపోస్టు తయారీపై కొంత అవగాహన కల్పించారు.. రేగొండ మండలంలోనూ జిల్లా అధికారులు శిక్షణ ఇచ్చారు. దీంతో ఆమె గ్రామంలో పంచాయతీ సిబ్బంది నేర్పించారు. ప్రజలకు కూడా ట్రాక్టర్‌లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని అవగాహన కల్పించారు.

క్రమంగా మార్పుతెస్తూ..

మొదట్లో కొంత మంది మాత్రమే ముందుకు రాగా, క్రమంగా మార్పు వచ్చింది. పంచాయతీ సిబ్బంది కూడా ముందు కాస్త ఇబ్బంది పడినా.. ఇప్పుడు చక్కగా తయారు చేస్తున్నారు. చెత్తలో ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు, సీసాలను వేరు చేసి కూడా అమ్ముతున్నారు. ఇలా ప్లాస్టిక్, గాజు సీసాలతో ఇప్పటివరకు సుమారు రూ.4500 డబ్బులు వచ్చాయి.

తడి చెత్తను సెగ్రిగేషన్ షెడ్‌లో ప్రత్యేకంగా తయారు చేసిన ఓ సెల్ఫ్‌లో వేసి వాటికి కొన్ని వానపాములు కలిపి సుమారు 45 నుంచి 60 రోజుల వరకు నీళ్లు చల్లుతారు. సుమారు 60 రోజుల తర్వాత సెల్ఫ్ నుంచి ఎరువును బయటకు తీసి ఎండబెట్టి జల్లెడ పడతారు. మొత్తంగా ఎరువును సంచుల్లో నింపి నిల్వ చేస్తారు.

ఇలా తయారు చేసిన ఎరువును రెండేళ్లుగా జీపీ ఆధ్వర్యంలో పెంచుతున్న మొక్కలు, చెట్లకు వేస్తున్నారు.

పంచాయతీ అవసరాలకు కంటే ఎక్కువగా ఉన్న ఎరువును రైతులకు కిలోకు రూ.10 చొప్పున విక్రయిస్తున్నారు.

గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టు పద్ధతిని చూడటానికి మండలంలోని వివిధ గ్రామాల కార్యదర్శులు, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు వస్తున్నారు.

వర్మీ కంపోస్టు తయారీతో పాటు గ్రామంలో విధులు సరిగ్గా నిర్వహిస్తున్నందుకు జిల్లా స్థాయిలో జరిగిన తెలంగాణ వారోత్సవాలు, పంద్రాగస్టు పురస్కరించుకొని రెండు సార్లు ఉత్తమ కార్యదర్శిగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఓ సారి గ్రామంలో తయారు చేసిన ఎరువును రాష్ట్ర స్థాయికి పంపించారు.



## పన్ను చెల్లించని వారి ఆస్తుల సీజ్

ఆస్తి పన్ను వసూళ్ల వేగాన్ని పెంచడంతోపాటు బకాయిలు పడిన వారి ఆస్తులను నగర పాలక రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో బలవంతంగా జప్తు చేశారు. పలు చోట్ల ఇంటి యజమానులకు, వార్డు, రెవెన్యూ అధికారుల మధ్య వాగ్వాదానికి దారి తీసింది. ఆదివారం ఇంటింటా తిరుగుతూ వార్డు అధికారులు పన్నులు వసూలు చేశారు. నోటీసులు ఇచ్చినా పన్ను చెల్లించని వారి నల్లా కనెక్షన్లు తొలగించారు. కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూగార్డెన్, రెవెన్యూ క్లబ్‌కు సంబంధించి రూ.87 లక్షల బకాయి చెల్లించాల్సి ఉండగా, చెల్లించకపోవడంతో సీజ్ చేశారు.

# జన్మభూమి పథకమే జంక్షన్‌కు పేరయింది

శివనగర్: ముప్పై సంవత్సరాల క్రితం వరంగల్ ఫోర్టు రోడ్డు ముళ్ల చెట్లు, నీటి గుంతలతో ఎగుడుదిగుడుగా మట్టికొట్టుకుపోయి ఉండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995లో నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల భాగస్వామ్యంతో కూడిన జన్మభూమి పథకం తెచ్చారు. రహదారుల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన ఈ పథకం ఈ ప్రాంత రూపురేఖలను మార్చింది. అప్పటి తెదేపా కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ కక్కు సారయ్య, ఆ ప్రాంత తెదేపా కార్పొరేటర్ మార్గం నాగేశ్వర్‌రావు ఈ పథకం కింద సీసీ రోడ్డు నిర్మించారు. ఆ తర్వాత కాశీకుంట, కరీమాబాద్, సాకరాశికుంట, విశ్వకర్మనగర్ ప్రాంతాలకు ఆ జన్మభూమి రోడ్డు నేడు జన్మభూమి జంక్షన్‌గా మారింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ఆసుపత్రులు, విలాసవంతమైన భవనాలతో సుమారు 20 వేల జనాభాతో ఇప్పుడు అది వ్యాపార కేంద్రమైంది.




# తొలి గంట.. వైద్యానికి తంటా

మహబూబాబాద్: ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా 759.24 కి.మీ. పొడవున జాతీయ రహదారులు విస్తరించి ఉన్నాయి. ఎక్కడ ప్రమాదం జరిగినా ట్రామా సేవలకు ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లాల్సిందే. జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లా కేంద్రాలు, ఇతర పట్టణాల్లోని ఆసుపత్రుల్లో ఆ సేవలు లేవు. ఎంజీఎం రావాలంటే నాలుగు జిల్లాల వారు 60 నుంచి 90 కి.మీ ప్రయాణం చేయాలి.. జనగామ జిల్లావారు కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో హైదరాబాద్ వెళ్తున్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ, కురవి ప్రాంతాల్లోని వారు ఖమ్మం వెళు
తున్నారు. క్షతగాత్రులను కిలోమీటర్ల దూరంలోని ఆసుపత్రులకు తీసుకెళ్లేలోపే మార్గం మధ్యలో ప్రాణాలొదిలిన వారు చాలా మంది ఉన్నారు. రాష్ట్రంలో ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించడంతో ఉమ్మడి జిల్లా వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సగటున 5 ప్రమాదాలు : ఈ ఏడాది జనవరి నుంచి మార్చి 9 వరకు అంటే 68 రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 379 ప్రమాదాలు జరిగాయి. రోజుకు సగటున ఐదు చొప్పున ప్రమాదాలు చోటుచేసుకోగా.. 139 మంది మృతి చెందగా 352 మంది గాయపడ్డారు.

ఇక్కడ అవసరం : ఇప్పటికిప్పుడు మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట, జనగామ, భూపాలపల్లి, ములుగు, ఏటూరునాగారం ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. పరకాల, మరిపెడ ప్రాంతాల్లోనూ అవసరం.



50 కి.మీ. దూరంలో ఒక ట్రామాకేర్ కేంద్రం అత్యవసరం. ప్రతి జిల్లా ఆసుపత్రితో పాటు ముఖ్యమైన పట్టణాల్లో సేవలు అందుబాటులోకి తేవాలి. ప్రమా దానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారిని గంటలోపే తీసుకొస్తే.. మెరుగైన వైద్యం అందుతుంది.

రాష్ట్ర వ్యాప్తంగా 70 నుంచి 90 వరకు ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తాం.. ఈ మేరకు జాతీయ, రాష్ట్ర రహదారులు సమీపంలోని ఆసుపత్రుల మ్యాపింగ్ చేయాలి.

# మరో 9 ఐటీఐల ఏర్పాటుకు అడుగులు

జనగామ, యువతకు నైపుణ్య శిక్షణ కోసం ప్రభుత్వం కొత్త పారిశ్రామిక శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయనుంది. నియోజకవర్గాల పరిధిలో ప్రభుత్వ ఐటీఐలు లేని చోట వీటిని ఏర్పాటు చేసేందుకు అడుగులు పడుతున్నాయి. ప్రతి నియోజకవర్గానికి ఒక ఐటీఐ చొప్పున ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొన్ని నియోజకవర్గాల్లో ఒకటి కంటే ఎక్కువగా ఉండగా, కొన్ని చోట్ల ఒక్కటి కూడా లేదని ఉపాధి కల్పన శాఖ గుర్తించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా తొమ్మిది చోట్ల కొత్త ఐటీఐల ఏర్పాటు అవసరమని నిర్ధారించారు.

ప్రతిపాదనలకు ఆదేశాలు

ఆయా నియోజకవర్గాల్లో ఐటీఐల ఏర్పాటుకు అవసరమైన



మౌలిక వ్యవస్థ వివరాలు, సాధ్యాసాధ్యాల వివరాలు పంపించాలని కార్మిక ఉపాధికల్పన శిక్షణ, పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి సంజయ్‌కుమార్ నుంచి కలెక్టర్లకు సమాచారం అందింది. కనీసం ఎకరంన్నర ప్రభుత్వ భూమి, నియోజకవర్గ కేంద్రానికి ఎంత దూరంలో ఉంది, రవాణా సౌకర్యం, సమీపంలోని పరిశ్రమలు, వాటిలో ఉపాధి అవకాశాలు.. తదితర వివరాలను పంపించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ ఐటీఐ, నైపుణ్యాభివృద్ధి కేంద్రం (ఏటీసీ) ఉన్నట్లయితే వాటికి కొత్త సంస్థ 25 కి.మీ దూరంలో ఉండేలా చూడాలన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో.. : ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 8 ప్రభుత్వ, 34 ప్రైవేటు ఐటీఐలు ఉన్నాయి.

కొత్తగా ఇక్కడే.. : హనుమకొండ జిల్లా పరకాల, జనగామ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రాల పరిధిలో, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో మరిపెడ, వరంగల్ జిల్లాలో గీసుకొండ/వర్ధన్నపేట, నర్సంపేట, పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలంలో ఐటీఐల ఏర్పాటుకు అవకాశాలు, సౌకర్యాలపై నివేదిక పంపించాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఏటీసీ వయా ఐటీఐ: రాష్ట్రంలో 65 ప్రభుత్వ ఐటీఐలను నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ఇందులో తొలి విడతలో 25 ఏటీసీల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. మొదట ఐటీఐలను ప్రారంభించి ఆ తర్వాత వివిధ దశల్లో వాటిని ఏటీసీలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తోంది.

2017లో ప్రతిపాదన..

జనగామ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఐటీఐ ఏర్పాటుకు 2017లో అప్పటి కలెక్టర్ దేవసేన చంపక్‌హిల్స్‌లో ఐదెకరాల స్థలాన్ని కేటాయించారు. శిక్షణ సంస్థ ఏర్పాటు అవసరాన్ని నివేదిస్తూ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఐటీఐ ఏర్పాటు చేయాలంటూ నాగరత్న సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బిర్రు ఇస్తారి స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పలుమార్లు వినతిపత్రాలు సమర్పించారు. ఐటీఐ ఏర్పాటుపై ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి నివేదిక పంపిస్తామని కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ వివరించారు.



## మీ సేవ.. వసూళ్ల తోవ

భూపాలపల్లి కలెక్టరేట్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు.. పలు ఉపాధి అవకాశాలకు దరఖాస్తులు, పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తులతో పాటు కులం, ఆదాయం, నివాసం తదితర ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే.. తప్పనిసరిగా మీ సేవ కేంద్రానికి వెళ్లాల్సిందే. ఇక్కడ దాదాపు 150 రకాల సేవలు అందిస్తారు. వీటిపై సరైన నియంత్రణ లేకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా ప్రజల నుంచి అధికంగా వసూళ్లు చేస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తుండటంతో పెద్ద ఎత్తున గ్రామాల్లోని యువత దరఖాస్తు చేసుకునేందుకు వస్తుండగా.. ముక్కు పిండి అధికంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఒక్కో సేవకు ఒక్కో ధర, పూర్తయ్యే రోజులను నిర్ణయించింది. కానీ, అందుకు భిన్నంగా రెట్టింపు దండుకుంటున్నారని ప్రజలు అంటున్నారు.

మచ్చుకు కొన్ని ఇలా..

చిట్యాల మండలంలోని పలు మీ సేవా కేంద్రాల్లో కులం, ఆదాయం, నివాస ధ్రువపత్రాలకు సంబంధించి నిబంధనల ప్రకారం రూ.45 తీసుకోవాల్సి ఉండగా.. రూ.150 పైనే వసూలు చేస్తున్నారు.

జిల్లా కేంద్రంలోని పలు కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఇటీవల అధికారులు మీ సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. అయినా తీరుమారని నిర్వాహకులు రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తులకు రూ.200ల వరకు వసూలు చేస్తున్నారు.

నూతన రేషన్ కార్డు దరఖాస్తుకు రూ.45 తీసుకోవాల్సి ఉన్నా అదనంగా రూ.150 నుంచి రూ.200 వరకు వసూలు చేశారని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

గణపురం మండలంలో కల్యాణలక్ష్మీ పథకానికి సంబంధించి ఆన్‌లైన్ చేయడానికి రూ.100 వరకు తీసుకోవాల్సి ఉన్నా నిర్వాహకులు రూ.300 నుంచి 500 వరకు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

గురుకులాల ప్రవేశాలు, ఉపకార వేతనాలు, పట్టా పాసుపుస్తకాలు, నూతన ఓటరు నమోదు, ఫ్యామిలీ మెంబర్ ధ్రువపత్రం ఇలా ప్రతి పౌర సేవపై నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

జిల్లాలోని మీ సేవ కేంద్రాల నిర్వహణపై నిత్యం తనిఖీలు చేపడుతున్నాం.. పౌరులకు అందించే సేవలకు సంబంధించిన రుసుము వివరాల ఛార్టును సంబంధిత కేంద్రాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. అధికంగా వసూలు చేసినట్లు మా దృష్టికి తీసుకొస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. ప్రతి కేంద్రంలో ఫిర్యాదు చేసేలా చరవాణి నంబర్‌ను ప్రదర్శిస్తున్నాం.



## సాంకేతిక సమస్యలు..
## అధిక ఛార్జీలు

జనగామఅర్బన్, జిల్లాలోని మీసేవ కేంద్రాలు.. ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువవికాసం దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్నాయి. పలు సాంకేతిక సమస్యలతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించిన సర్వర్ పనిచేయకపోవడంతో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. స్వయం ఉపాధి రుణాల కోసం కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు తప్పనిసరి కావడంతో ముందుగా వీటికే దరఖాస్తు చేసుకుంటున్నారు. కొన్ని మీసేవ కేంద్రాల్లో సేవలకు అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నారు. పలు మీసేవ కేంద్రాలను శనివారం 'న్యూస్‌టుడే' బృందం పరిశీలించింది. ఆ వివరాలివి..

తెరుచుకోని మీసేవ కేంద్రం

బచ్చన్నపేట, బచ్చన్నపేటలోని బస్టాండ్ వద్ద ఉన్న మీసేవ కేంద్రాన్ని ఉదయం 11 గంటల వరకు తెరవలేదు. కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాల కోసం వచ్చిన వారు ఎదురుచూశారు. తహసీల్దార్ కార్యాలయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

సర్వర్‌డౌన్‌తో సతమతం

జనగామఅర్బన్, జనగామలో హైదరాబాద్ రోడ్డులోని ఈ మీసేవ కేంద్రంలో ఉదయం 11 గంటలకు 40 మంది వినియోగదారులు ఉన్నారు. ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేందుకు వచ్చిన వారే ఎక్కువగా ఉన్నారు. 'రాజీవ్ యువవికాసం'కు సంబంధించిన వెబ్‌సైట్ సర్వర్ డౌన్ కావడంతో పలువురు నిరీక్షించారు. కొందరు కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. సర్వర్ డౌన్ కావడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని నిర్వాహకులు వాపోయారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు రూ.50 చొప్పున, రాజీవ్‌యువ వికాసం అర్జీలకు రూ.100 చొప్పున తీసుకుంటున్నారు. జఫర్‌గఢ్, జఫర్‌గఢ్‌లో రెండు మీసేవ కేంద్రాలు ఉన్నాయి.

భారత శక్తి

మంగళవారం, 1 ఏప్రిల్ 2025

# ‘సర్దార్ 2’.. కాన్సెప్ట్ చూస్తే చాలా భయపడతారు: కార్తి



కార్తి పి.ఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న చిత్రం ‘సర్దార్ 2’% 2). 2022లో విడుదలైన ‘సర్దార్’కు కొనసాగింపుగా ఈ సినిమా సిద్ధమవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి స్పెషల్ వీడియో విడుదలైంది. ప్రముఖ నటుడు ఎస్.జె.సూర్య ఇందులో ప్రతినాయకుడిగా కనిపించనున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ‘సర్దార్’ విడుదలయ్యాక చాలా మంది వాటర్ బాటిల్స్ కొనుగోలు చేయడానికి భయపడ్డారని తెలిపారు. పార్ట్ 2 కాన్సెప్ట్ చూస్తే ప్రేక్షకులు తప్పక కంగారు పడతారని చెప్పారు.

“సర్దార్’ విడుదలయ్యాక చాలామంది వాటర్ బాటిల్స్‌లో నీళ్లు తాగేందుకు భయపడ్డారు. అదే విషయాన్ని తెలియజేస్తూ మాకు సందేశాలూ పంపారు. ఆ సినిమా అంత స్ట్రాంగ్ మెసేజ్‌ను ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్లింది. పార్ట్ 2కు సంబంధించి మిత్రన్ నాకు కాన్సెప్ట్ చెప్పినప్పుడు షాకయ్యా. ఇది ప్రేక్షకులను మరింత భయపెడుతుంది. భారీ బడ్జెట్‌తో దీనిని రూపొందిస్తున్నాం. ఇందులో ఎస్.జె.సూర్య భాగం కావడం ఆనందంగా ఉంది” అని కార్తి తెలిపారు.

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న ఎస్.జె.సూర్య మాట్లాడుతూ.. “సర్దార్’ నాకెంతో నచ్చింది. మిత్రన్ నన్ను కలిసి పార్ట్ 2కు సంబంధించిన స్టోరీ చెప్పినప్పుడు.. తప్పకుండా చేయాలనిపించింది. ఇందులోని పాత్ర ఒక నటుడిగా నన్నెంతో సవాలు చేస్తోంది. ఒక మంచి సందేశాన్ని ఇస్తూనే ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందీ చిత్రం. హిందీ మార్కెట్‌లోనూ ఈ సినిమా విశేష ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్ముతున్నా. ఇదొక గొప్ప పాన్ ఇండియా సినిమా కానుంది” అని వెల్లడించారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఆషికా రంగనాథ్, మాళవికా మోహనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# సినీ పరిశ్రమకు పనికిరానన్నారు: దర్శకుడి మాటలను గుర్తుచేసుకున్న సుధా చంద్రన్



వెండితెర నాట్య మయూరిగా పేరుపొందిన నటి సుధా చంద్రన్ చిన్న వయసులోనే కాలు కోల్పోవడం, ప్రమాదం తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టడం వంటి విషయాలపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. కాలు కోల్పోయిన సమయంలో తండ్రి ఇచ్చిన మాటను గుర్తుచేసుకున్నారు. సినిమాల్లోకి అడుగుపెట్టిన తర్వాత హిందీ దర్శకుడు చేసిన వ్యాఖ్యలను తాను ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు.

“తమిళనాడులోని వాయలూర్ మురగన్ మా కులదైవం. దేవాలయానికి వెళ్లి వస్తోన్న సమయంలో నాకు యాక్సిడెంట్ జరిగింది. ఆ ప్రమాదంలో నేను కాలు కోల్పోయాను. వైద్యులు ఎంతో ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. నేను మళ్లీ సాధారణంగా నడవలేనని చెప్పేశారు. అప్పుడు నేనింకా మైనర్‌నే. ఒక డ్యాన్సర్‌గా కాలు కోల్పోవడం నా జీవితాన్ని ఎంతగానో కుంగదీసింది. ఆ సమయంలో నాన్న నాకెంతో సపోర్ట్ చేశారు. నాకు ఎప్పుడూ అండగా ఉంటానని మాటిచ్చారు. నా విజయాన్ని ఆయన చూశారు” సుధా చంద్రన్ తెలిపారు.

‘మయూరి’తో నటిగా ఎంట్రీ ఇచ్చారు సుధా చంద్రన్. ఆమె జీవిత కథగా ఆ సినిమా రూపొంది విజయాన్ని అందుకుంది. సినిమాల్లోకి అడుగుపెట్టే సమయంలో చాలామంది నన్ను వద్దని వారించారు. “విద్యావంతుల కుటుంబానికి చెందిన నువ్వు సినిమాల్లోకి వెళ్లడం ఏంటి? అని ప్రశ్నించారు. ‘మయూరి’ విడుదలయ్యాక.. ఇది నీ కథ కాబట్టి పాత్రలో ఒదిగిపోయి నటించావు. వేరే సినిమాల్లో అయితే నువ్వు చేయలేవన్నారు. వారి మాటలను సవాలుగా తీసుకున్నా. ఎలాగైనా ఇండస్ట్రీలో రాణించాలని నిర్ణయించుకున్నా. సినిమాల్లో అవకాశాలు సరిగ్గా రాకపోవడంతో సీరియల్స్‌లో ప్రయత్నించా. ఒక హిందీ దర్శకుడు నన్ను చూసి.. ‘ఈ పరిశ్రమకు నువ్వు అర్హురాలివి కాదు’ అని అన్నారు. కట్ చేస్తే అదే వ్యక్తి చేతులమీదగా ఒక సీరియల్‌కు సంబంధించి నేను ఉత్తమ ప్రతి నాయకురాలిగా అవార్డు అందుకున్నా. కర్మ అనేది తప్పక ఉంటుంది. అది ఎప్పుడు ఏవిధంగా రిటర్న్ అవుతుందో చెప్పలేం అంతే’’ అని ఆమె వివరించారు. సుధాచంద్రన్ ప్రస్తుతం పలు ధారావాహికల కోసం వర్క్ చేస్తున్నారు.

# ఏప్రిల్ మొదటివారం: చిన్న చిత్రాలదే హవా.. ఓటీటీలో మెరుపులివే



ఆరోజుల్లోనే భవిష్యత్ తరాల్ని దృష్టిలో పెట్టుకుని చేసిన సినిమా ‘ఆదిత్య 369’ ( ). అందుకే ఇది ఇప్పటికీ ఏ తరం వాళ్లకైనా సరిగ్గా సరిపోయే సినిమాలాగే ఉంటుంది. ఇది ఏప్రిల్ 4న రీ-రిలీజ్ అయ్యాక ఈ సినిమా గురించి మరోసారి దేశం మొత్తం మాట్లాడుకుంటుంది’ అన్నారు కథానాయకుడు బాలకృష్ణ. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. పలు థియేటర్స్‌లో ‘ఆదిత్య 369’ను విడుదల చేస్తున్నారు.

ఇరవై ఏళ్ల తర్వాత తెలుగులో ఎస్పీ చరణ్..

గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్ నటుడిగా 20ఏళ్ల తర్వాత వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన కీలక పాత్రలో పవన్ కేతరాజు దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘ఎల్‌వైఎఫ్: లవ్ యువర్ ఫాదర్’. కిషోర్ రాఠీ, మహేష్ రాఠీ, ఎ.రామస్వామిరెడ్డి నిర్మాతలు. శ్రీహర్ష, కషిక కపూర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. తండ్రీ కొడుకుల అనుబంధంతో పాటు మైథలాజికల్ పాయింట్‌ను టచ్ చేసినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ఏప్రిల్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

వ్యక్తిగత విషయాలు పంచుకున్నాక ఏం జరిగింది?

సందేశం ఉందని చెప్పలేను కానీ, ‘శారీ’ చూశాక అమ్మాయిలు జాగ్రత్త పడతారన్నారు దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ. ఆయన మూల కథతో తెరకెక్కిన చిత్రమే ‘శారీ’. సత్య యాదు, ఆరాధ్యదేవి ప్రధాన పాత్రలు పోషించారు. గిరికృష్ణ కమల్ దర్శకత్వం వహించారు. రవిశంకర్ వర్మ నిర్మాత. ఏప్రిల్ 4న తెలుగుతోపాటు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. కొన్నిసార్లు వ్యక్తిగత విషయాల్ని పంచుకున్నాక చాలా రకాల ఇబ్బందుల్ని ఎదుర్కోవల్సి వస్తుంది. ఆ నేపథ్యంలో రూపొందిన సినిమానే ఇదని చిత్ర బృందం చెబుతోంది

పొలిమేర’ సిరీస్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డాక్టర్ అనిల్ విశ్వనాథ్. ఆయన తెరకెక్కించిన తాజా చిత్రం ‘28 డిగ్రీస్ సెల్సియస్’ ( నవీన్ చంద్ర హీరో. ప్రియదర్శి, వైవా హర్ష, షాలిని తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఏప్రిల్ 4న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ ఇల్లు వల్ల హీరో జీవితంలో చోటు చేసుకున్న పరిణామాలేంటన్న ఆసక్తికర అంశంతో ఈ సినిమా రూపొందినట్టు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

వైవిధ్యమైన కథతో..

జీవన్, అలేఖ్య జంటగా నటిస్తున్న చిత్రం ‘వృషభ’. అశ్విన్ కామరాజ్ కొప్పల దర్శకత్వంలో ఉమాశంకర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ‘1966%-%1990 నేపథ్యంలో జరిగే కథ ఇది. ఆధ్యాత్మికంగా వెళుతూనే మనుషులకు, పశువులకు మధ్య ఉండే బంధాన్ని చూపించబోతున్నాం’ అని చిత్ర బృందం చెబుతోంది.

# లాక్మే ఫ్యాషన్ వీక్‌లో జాన్వీకపూర్.. ట్రోల్ చేస్తోన్న నెటిజన్లు



%ముంబయి: బాలీవుడ్ నటి జాన్వీ కపూం తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్‌లో సందడి చేశారు. ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ ఫ్యాషన్ షోలో ఎంతోమంది మోడల్స్, ఫ్యాషన్ డిజైనర్లు, సెలబ్రిటీలు పాల్గొన్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ రాహుల్ మిశ్రా బ్రాండ్ కోసం ర్యాంప్‌పై సందడి చేశారు జాన్వీకపూర్. ఆయన డిజైన్ చేసిన దుస్తుల్లో ఇతర మోడల్స్‌తో కలిసి ఆమె తళుక్కున మెరిశారు. షో స్టాపర్‌గా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆమె ర్యాంప్ వాక్ చేసిన తీరుపై పలువురు నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఆమె అదరగొట్టేశారు అని అంటున్నారు. మరికొంతమంది ఆమెను విమర్శిస్తున్నారు. ‘ఆమె ఎందుకు అంతలా పరిగెడుతున్నారు?’ అని ప్రశ్నిస్తున్నారు.

మరోవైపు, నటి కరీనా కపూర్ (లాక్మే ఫ్యాషన్ వీక్ 25 ఏళ్ల సెలబ్రేషన్స్‌లో సందడి చేశారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత లాక్మే ఫ్యాషన్ వీక్‌లో పాల్గొన్నారు. ఆ బ్రాండ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇన్నేళ్ల విరామం తర్వాత తిరిగి ఈ ఫ్యాషన్ వీక్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. “నా మనసుకు నచ్చినవిధంగా నేను నడుచుకుంటాను. జీరో సైజ్‌తో ర్యాంప్ వాక్ చేసినా.. ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు ర్యాంప్‌పై నడిచినా.. ఇప్పుడు ఇలా వచ్చినా ఇదంతా ఇష్టప్రకారం ఆనందంతో చేసిందే. ఆత్మ విశ్వాసంతో ముందుకుసాగుతున్నా” అని ఆమె తెలిపారు. తనకు ఇలాంటి అవకాశాన్ని ఇచ్చిన లాక్మే సంస్థకు ఆమె ధన్యవాదాలు చెప్పారు.

# కుంభమేళా ‘మోనాలిసా’తో సినిమా.. దర్శకుడు అరెస్ట్

3 ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో పూసలు, రుద్రాక్ష మాలలు అమ్ముతూ ఇంటర్నెట్ సెన్సేషన్‌గా మారిన నిరుపేద యువతి మోనాలిసా భోంస్లే (16). సోషల్‌మీడియాలో ఆమెకు వచ్చిన పాపులారిటీని దృష్టిలోఉంచుకుని బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా ఆమెకు సినిమా అవకాశం ఇచ్చిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం.. సినిమాల్లో అవకాశం ఇస్తానని చెప్పి సనోజ్ తనని మోసం చేశారంటూ ఝాన్సీకి చెందిన ఒక యువతి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో దిల్లీ పోలీసులు తాజాగా ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి.

టిక్‌టాక్, ఇన్‌స్టా వేదికగా 2020లో సనోజ్‌తో తనకు పరిచయం ఏర్పడిందని.. సినిమాల్లో అవకాశం ఇస్తానంటూ ఆయన తరచూ ఫోన్ కాల్స్ చేస్తుండేవాడని యువతి ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఓసారి అతడు ఝాన్సీకి వచ్చి తనకు ఫోన్ చేశాడని చెప్పిన చోటుకు రాకుంటే చనిపోతానని బెదిరించాడని, చేసేది లేక కలవగా రిసార్ట్‌కు తీసుకువెళ్లి మత్తుమందు ఇచ్చి తనని వేధించాడని.. అసభ్య వీడియోలు చిత్రీకరించి బెదిరింపులకు పాల్పడ్డాడని వెల్లడించింది. ఆ వీడియోలు బయటపెడతానని బెదిరిస్తూ పలుమార్లు తనపై అత్యాచారం చేశాడని ఆమె తెలిపింది. సినిమాల్లో అవకాశం ఇస్తానని, పెళ్లి చేసుకుంటానని అసత్య ప్రమాణాలు చేశాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న దిల్లీ పోలీసులు ఆయన్ని అరెస్ట్ చేశారని ఆంగ్ల పత్రికల్లో వార్తలు వస్తున్నాయి.



మహా కుంభమేళా సమయంలో మోనాలిసా ఫేమస్ కావడంతో హిందీ చిత్ర దర్శకుడు సనోజ్ మిశ్రా తాను తీయబోయే తదుపరి చిత్రం ‘ది డైరీ ఆఫ్ మణిపూర్’లో ఓ పాత్రకు ఆమెను ఎంపిక చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌కు వెళ్లి ఆమె కుటుంబసభ్యుల అంగీకారం కూడా తీసుకొన్నారు. ఈ విషయంపై ఆ సమయంలో సనోజ్ మాట్లాడుతూ.. “ఇది ఓ ప్రేమకథ. భోంస్లే ప్రధాన పాత్రలో నటిస్తారు. ఆమెకు నటనలో శిక్షణ కోసం వర్క్‌షాపులు నిర్వహించి, ఏప్రిల్‌లో చిత్రీకరణ ప్రారంభిస్తాం” అని సనోజ్ తెలిపారు.

# 6 నెలలు గడిచినా ఇంకా కోలుకోలేదు: రకుల్

గతేడాది అక్టోబర్‌లో నటి రకుల్ ప్రీత్ సింగ్ గాయపడిన విషయం తెలిసిందే. జిమ్‌లో వర్క్‌వుట్ చేస్తోన్న సమయంలో ఆమెకు గాయమైంది. 6 నెలలు గడిచినప్పటికీ దానినుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదని తాజాగా ఆమె చెప్పారు. గాయం తనకు ఎన్నో విషయాలు నేర్పిందన్నారు.



లాక్మే ఫ్యాషన్ వీక్‌లో పాల్గొన్న రకుల్ ( తన ఆరోగ్యం గురించి మాట్లాడారు. “జిమ్‌లో గాయం నాకో ఎదురుదెబ్బ. ఇప్పటికీ సరైన స్థితిలోకి రాలేదు. అప్పటికంటే కాస్త మెరుగు అయినప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. చాలా విషయాల్లో జాగ్రత్తలు పాటిస్తున్నాను. అన్నీ మనం అనుకున్నట్లే జరుగుతాయని అనుకున్నా ఒక్కోసారి కొన్ని విషయాల్లో ఆచితూచి అడుగులు వేయడం మంచిది. గాయాన్ని నేను మొదట నిర్లక్ష్యం చేశాను. చికిత్స తీసుకోవాలని నిర్ణయించుకునే సమయానికే దాని తీవ్రత ఎక్కువైంది. గాయం నుంచి కోలుకోవాలంటే చాలా రోజులు పడుతుందని వారం రోజులకు అర్థమైంది. ధైర్యంగా దాన్ని నుంచి కోలుకుంటున్నాను. నా వర్క్‌లో బిజీ అవుతున్నాను” అని చెప్పారు.

వ్యాయమం చేస్తూ 80 కేజీల బరువు ఎత్తే క్రమంలో రకుల్‌కు గాయమైంది. దీనిపై ఎన్నో సందర్భాల్లో ఆమె మాట్లాడారు. శరీరం ఇచ్చే సంకేతాలను పట్టించుకోవడం ఎంతో అవసరం అని తెలిపారు. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం ఆమె ‘ఇండియన్ 3’, ‘దే దే ప్యార్ దే 2’లో నటిస్తున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy